
ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 24.11.2025 | సంపుటి : 12 సంచిక : 124 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

# గ్లోబల్ సమ్మిట్‌కు ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలి



## రాష్ట్రాభివృద్ధిలో కీలక భూమిక పోషించాలి

- రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో సీఎం రేవంత్ పర్యటన
- ఫ్యూచర్ సిటీలో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు ఏర్పాట్ల పరిశీలన
- డిసెంబర్ 8, 9 తేదీల్లో కార్యక్రమం నిర్వహణ

**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచ వ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతారని, వారికి ఎలాంటి ఇబ్బందులు రావొద్దని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో వివిధ దేశాల అంబాసిడర్లు కూడా పాల్గొనే అవకాశం ఉందని, ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధి కారులను సీఎం ఆదేశించారు. భార త్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలం గాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను రేవంత్ రెడ్డి ఇవాళ పరిశీలించారు.గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన సీఎం డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనుంది. కందుకూరు మండ లం బేగర్కంచలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమ స్థలాన్ని సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. అధికారులు చేసిన ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొ నబోతున్న ఈ సమ్మిట్, తెలంగాణ అభివృద్ధికి కీలక వేది కగా మారనున్నదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధిలో జరు గుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన సమీక్షించారు.రోడ్ల నిర్మాణం, బహిరంగ వస తులు, పరిశ్రమల ఏర్పాటు, మౌలిక సదుపాయాల అభి వృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రగతి లాంటి అంశాలపై సంబంధి త శాఖల అధికారుల నుండి నివేదికలను మిగతా 2లో..

## ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని సత్యసాయి నిరూపించారు

- ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత
- ప్రభుత్వాలు కూడా చేయలేని పనులను సత్యసాయి ట్రస్టు నెరవేర్చింది
- శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలల్లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

**పుట్టపర్తి(జనంసాక్షి):** సత్యసాయి మనుషుల్లో దేవుడిగా శాశ్వత స్థానం ఏర్పరచుకున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలకు మిగతా 2లో..



## నేడు నూతన సీజేఐగా ప్రమాణం చేయనున్న జస్టిస్ సూర్యకాంత్





**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భారత సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేయనున్నారు. నవంబరు 24వ తేదీన సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్నారు. 2027 ఫిబ్రవరి 9 వరకు ఆ బాధ్యతల్లో కొనసాగనున్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టబోతున్న తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించబోతున్నారు.జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణా హిస్సార్ జిల్లాలో జన్మించారు. 1981లో డిగ్రీ పూర్తి చేశారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్సిటీ నుంచి న్యాయ శాస్త్ర పట్టా పొందారు. అదే సంవత్సరం హిస్సార్ జిల్లా కోర్టులో న్యాయవాదిగా సాధన ప్రారంభించారు. 1985లో పంజాబ్ హరియాణా మిగతా 2లో..

## ఎట్టిపరిస్థితుల్లో చండీగఢ్‌ని వదులుకునేదిలేదు

### ఏకమైన ఆప్, కాంగ్రెస్, అకాలీదళ్

- అక్కడ రాష్ట్రపతి చట్టాలు చేసేలా రాజ్యాంగ సవరణను తీవ్రంగా వ్యతిరేకించిన పంజాబ్‌లోని పార్టీలు
- పంజాబ్ రాజధాని చండీగఢ్‌ను ఎన్డీయే లాక్కోవడానికి ప్రయత్నిస్తోంది
- ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సంచలన ఆరోపణలు





**న్యూఢిల్లీ(జనంసాక్షి):**పంజాబ్, హరియాణా సంయుక్త రాజధాని చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చేలా రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లును పంజాబ్‌లోని పార్టీలు వ్యతిరేకిస్తు న్నాయి. ఈ బిల్లు ఆమోదం పొందితే చండీగఢ్ ఆర్టికల్ 240 పరిధిలోకి వస్తుంది. ఈ బిల్లును ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్, అకాలీదళ్ తీవ్రంగా వ్యతిరేకించాయి. పంజాబ్ సీఎం, ఆప్ నేత భగవంత్ మాన్ స్పందిస్తూ భాజపా ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. చండీగఢ్ మిగతా 2లో..

## సవరణ బిల్లుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు




### కేంద్ర హోంశాఖ వివరణ

న్యూఢిల్లీ(జనంసాక్షి):కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించిన విషయం తెలిసిందే. మిగతా 2లో..



## సౌదీ ప్రమాద మృతులకు మదీనాలో అంత్యక్రియలు పూర్తి

మదీనాలోని పవిత్ర జన్నతుల్ బాకీ శ్మశానవాటికలో ఖననం

సీఎం రేవంత్‌రెడ్డి అభ్యర్థన మేరకు అక్కడే అంత్యక్రియలకు సౌదీ ప్రభుత్వం అవకాశం కల్పించింది: మంత్రి అజారుద్దీన్

**అబుదాబి(జనంసాక్షి):**సౌదీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హైదరాబాద్ నగరవాసులకు శనివారం అంత్యక్రియలు పూర్తయ్యాయి. మదీనాలో మహమ్మద్ ప్రవక్త సహచరులు, ఆయన కుటుంబసభ్యులను ఖననం చేసిన జన్నతుల్ బాకీ శ్మశానవాటికలో వీరి అంతిమ సంస్కారాలు జరిగాయి. ముస్లింలు ఆ ప్రాంతాన్ని అతి పవిత్రంగా భావిస్తారని, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అభ్యర్థన మేరకు సౌదీ సర్కారు అక్కడే అంత్యక్రియలకు అవకాశం కల్పించిందని మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తెలిపారు. హైదరాబాద్ నగరం నుంచి ఉమ్రా యాత్రకు వెళ్లిన 45 మంది భక్తులు మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ నెల 17న తెల్లవారుజామున మిగతా 2లో..

## భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఆప్షన్ కాదు.. అవసరం

### ఐబీఎస్ఏ నేతల శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



- దక్షిణాఫ్రికా అధ్యక్షుడితో సమావేశమైన భారత ప్రధాని
- జీ-20లో సరికొత్త డిజిటల్ కూటమి
- భారత్, బ్రెజిల్, సౌత్‌ఆఫ్రికాతో కూడిన 'ఇబ్సా' డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్ ఏర్పాటును ప్రతిపాదించిన మోదీ

**జోహన్నెస్‌బర్గ్(జనంసాక్షి):**ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలు ఇకపై ఒక ఎంపిక కాదని అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన భారత్-బ్రెజిల్-దక్షిణాఫ్రికా ఐబీఎస్ఏ నేతల శిఖరాగ్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచం విచ్ఛిన్నమై విభజనలతో కనిపిస్తున్న ఈ సమయంలో ఐక్యత, సహకారం, మానవత్వం అనే సందేశాన్ని ఐబీఎస్ఏ అందించగలదని మోదీ చెప్పారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, బ్రెజిల్ అధ్యక్షుడు లూలా-డ-సిల్వాలకు ఈ సమావేశంలో పలు ప్రతిపాదనలు చేశారు. భారత్-బ్రెజిల్-దక్షిణాఫ్రికా దేశాల మధ్య భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడానికి ఐబీఎస్ఏ స్థాయి సమావేశాన్ని సంస్థాగతీకరించాలని మోదీ ప్రతిపాదించారు. ఉగ్రవాదంపై పోరాటంలో సమన్వయంతో ముందుకు సాగాలని, ఈ అంశంలో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు చోటు లేదని చెప్పారు. మానవ కేంద్రీకృత అభివృద్ధిలో సాంకేతికతకు కీలక మిగతా 2లో..

## ఢిల్లీ పేలుడు ప్రణాళిక.. 2023 నుంచే

- అప్పటి నుంచే సన్నద్ధమైన ఆత్మాహుతి బాంబర్ ఉమర్
- దర్యాప్తు చేసే కొద్దీ విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి..
- ఉగ్ర కుట్ర కోసం రష్యా ఆయుధాలు వాడకం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దిల్లీలో పేలుడు కేసును దర్యాప్తు చేసే కొద్దీ వెన్నులో వణుకు పుట్టించే కుట్రలు బయటపడుతున్నాయి. తాజాగా ఆత్మాహుతి బాంబర్ ఉమర్ తనను తాను కరుడుగట్టిన ఉగ్రవాదులు బుర్హాన్ వానీ, జకీర్ మూసాకు వారసుడిగా భావించేవాడని తేలింది. అతడు 2023 నుంచే ఐఈడీల తయారీపై పరిశోధన చేస్తున్నట్లు గుర్తించాయి. మిగతా 2లో..



## ఎయిర్ ఫోర్స్ అధికారులను చంపింది మాలికే

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** 1990లో జరిగిన ఎయిర్ ఫోర్స్ అధికారుల హత్య కేసులో కీలక ముందడుగు పడింది. ఆ హత్య సమయంలో ఎయిర్ ఫోర్స్ అధికారిని షూట్ చేసింది జేకేఎల్ఎఫ్ లీడర్ యాసిన్ మాలిక్ అని ప్రధాన సాక్షి గుర్తించారు. ఈ కేసు విచారణ టాడా కోర్టులో జరుగగా యాసిన్ మాలిక్ ప్రధాన నిందితుడని కాల్పుల సమయంలో అక్కడే ఉన్న ప్రత్యక్ష సాక్షి తెలిపారు. 1990లో జమ్మూకశ్మీర్ మిగతా 9లో..

## మళ్లీ మొదలైన బాంబుల మోత



### హమాస్‌పై వైమానిక దాడులతో విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

**గాజా(జనంసాక్షి):** మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మళ్లీ పెరిగాయి. గాజాలోని హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులతో విరుచుకు పడింది. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ప్రాణనష్టం చోటు చేసుకుంది.అయితే, ఇజ్రాయెల్ ఇలాగే దాడుల్ని కొనసాగిస్తే పూర్తి స్థాయి యుద్ధం తప్పదని హమాస్ హెచ్చరికలు జారీ చేసింది.గాజాలోని హమాస్ మిలిటెంట్ గ్రూప్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు చేసింది. ఈ దాడుల్లో 24మంది పాలస్తీనీయులు మృతి చెందారు. వారిలో చిన్న పిల్లలు కూడా ఉన్నట్లు సమాచారం. ఐదుగురు హమాస్ సీనియర్ సభ్యులు హతమయ్యారని ఇజ్రాయెల్ ప్రభుత్వం ప్రకటించింది.ఈ సందర్భంగా.. కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉండగా.. తాము వైమానిక దాడులు చేయడానికి ప్రధాన కారణం హమాస్ అని ఇజ్రాయెల్ ఆరోపించింది. గాజా ప్రాంతంలో హమాస్ మిలిటెంట్లు తమ సైనికులపై కాల్పులు జరపడంతో, ఆత్మరక్షణ చర్యగా ఈ దాడులు జరిపినట్లు తెలిపింది.తాజా సమాచారం ప్రకారం, ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అక్టోబర్ 10, 2025న అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం దశల వారీగా కొనసాగుతుండగా.. నవంబర్ 13 నుండి 21 వరకు హమాస్ మిలిటెంట్లు కనీసం ఎనిమిది సార్లు ఉల్లంఘించినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఇజ్రాయెల్ సైన్యం హమాస్ స్థావరాలపై దాడులు చేయడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.

## బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది

ఎక్కడో ఏదో తప్పు జరిగింది: ప్రశాంత్ కిశోర్

## హద్దుమీరుతున్న జపాన్

తైవాన్ వ్యవహారంలో ఆ దేశ ప్రధాని వ్యాఖ్యలను ఖండించిన చైనా

## త్వరలో కెనడా పౌరసత్వ నిబంధనల్లో మార్పులు..!


ఆ దేశ పౌరసత్వం కోసం ఎదురు చూస్తున్న వారికి సానుకూలంగా నిబంధనలు మార్పు!

## నత్తనడకన 'టిమ్స్' నిర్మాణం: హరీశ్

2లో..



## ఎలాగైనా యుద్ధాన్ని ముగించాల్సిందే



### జెలెన్‌స్కీ పోరాడగలడు : ట్రంప్

**వాషింగ్టన్(జనంసాక్షి):**మూడేళ్లకు పైగా కొనసాగుతున్న రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 28 సూత్రాలతో శాంతి ప్రణాళిక రూపొందించిన సంగతి తెలిసిందే. దీనిపై ఉక్రెయిన్‌తో పాటు దాని మిత్ర దేశాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ క్రమంలో శాంతి ప్రణాళికపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రణాళిక చివరి ప్రతిపాదన కాదని పేర్కొన్నారు తాము ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై గురువారం లోపు స్పందించాలని ఉక్రెయిన్‌కు ట్రంప్ అల్టిమేటం జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇందులోని అనేక అంశాలు రష్యాకు అనుకూలంగా ఉండటంపై ఉక్రెయిన్‌తో పాటు దాని మిత్ర దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇందులో మార్పులు అవసరమని సూచించాయి. దీనిపై విలేకరులతో ట్రంప్ మాట్లాడారు. ఇది చివరి ప్రతిపాదనా? అని విలేకరులు అడగ్గా.. ట్రంప్ కాదని బదులిచ్చారు. జెలెన్‌స్కీ దీన్ని తిరస్కరిస్తే? అని ప్రశ్నించగా.. తన చిన్న హృదయంతో అతడు పోరాడగలడని వ్యాఖ్యానించారు. తాను శాంతి మాత్రమే కోరుకుంటున్నాని, ఏదో ఒక విధంగా ఈ యుద్ధాన్ని ముగించాలని ఉద్ఘాటించారు. ఈ ప్రతిపాదనను మెరుగుపరిచేందుకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీతో పాటు ఉక్రెయిన్‌కు చెందిన సీనియర్ భద్రతాధికారులు జెనీవాలో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఇక, శాంతి ప్రణాళికపై జెలెన్‌స్కీ మరోసారి స్పందించారు. యుద్ధం ముగించడానికి అవసరమైన చర్యలపై తమ భాగస్వాములతో చర్చలు జరిపినట్లు తెలిపారు. ఉక్రెయిన్ జాతీయ ప్రయోజనాలను కాపాడటంతో పాటు రష్యా మరోసారి తమపై దాడికి పాల్పడకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేదానిపై మాట్లాడినట్లు వెల్లడించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని కోరుకోలేదని, శాంతి చర్చలతో దాన్ని ముగించాలనే అనుకుంటోందని జెలెన్‌స్కీ కార్యాలయం తెలిపింది.దొనెట్స్క్ వంటి పలు కీలక ప్రాంతాలను ఉక్రెయిన్ వదులుకోవడంతో పాటు ఆ దేశ సాయుధ దళాలను తగ్గించుకోవడం వంటి కీలక అంశాలతో యూఎస్ ఈ ప్రణాళికను రూపొందించింది. ఈ ప్రతిపాదనపై రష్యా సానుకూలంగా స్పందించింది. చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. మిగతా 9లో..

## నేడు నూతన సీజేఐగా ప్రమాణం చేయనున్న జస్టిస్ సూర్యకాంత్

హైకోర్టుకు మారారు. 2001లో సీనియర్ న్యాయవాది హోదా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్ హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యేంత వరకూ హరియాణా అడ్వకేట్ జనరల్‌గా పని చేశారు. 2018 అక్టోబరు 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2019 మే 24వ తేదీన సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రెండు దశాబ్దాలుగా వివిధ ధర్మాసనాల్లో పని చేసిన జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దుపై తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో ఆయన ఉన్నారు. దీంతోపాటు వాక్‌స్వాతంత్ర్యం, అవినీతి, బిహార్ ఓటర్ల జాబితా, పర్యావరణం, లింగసమానత్వం వంటి అంశాల్లో ఆయన కీలక తీర్పులను వెలువరించారు.

## బిహార్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగింది

పాట్నా(జనంసాక్షి):బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. అయితే, దీనిని నిరూపించేందుకు తన వద్ద ఆధారాలు లేవన్నారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ పార్టీ ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది. ఇది తనకు బాధాకరమని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో తమ బృందం సేకరించిన అభిప్రాయాలకు.. వచ్చిన ఫలితాలకు పొంతనలేదన్నారు. ఎక్కడో ఏదో తప్పు జరిగిందని తాను నమ్ముతున్నానన్నారు. ప్రజలకు తెలియని పార్టీలకు కూడా లక్షల ఓట్లు రావడంపై అనుమానం వ్యక్తం చేశారు. 'ఈవీఎంలు తారుమారయ్యాయని చెప్పాలని కొందరు నన్ను అడుగుతున్నారు. ఓడిన తర్వాత చేసే ఆరోపణలు ఇవి. దీనికి సంబంధించి నా దగ్గర ఆధారాలు లేవు. కానీ, చాలా విషయాలు సరిపోలడం లేదు. ప్రాథమికంగా ఏదో జరిగినట్లు నాకు అన్పిస్తోంది. అదేంటో తెలియదు' అని ప్రశాంత్ కిశోర్ అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన అనంతరం రాష్ట్రంలోని మహిళలకు అధికార ఎన్డీయే కూటమి రూ.10వేలు అందజేయడంపై ఆయన విమర్శలు చేశారు. ఓటమి నేపథ్యంలో తన రాజకీయ జీవితం ముగిసిందంటూ వస్తున్న వార్తలను తోసిపుచ్చారు. .

## జపాన్ హద్దులు దాటింది..

బీజింగ్(జనంసాక్షి):తైవాన్ వ్యవహారంలో సైనికపరంగా జోక్యం చేసుకునే అవకాశం లేకపోలేదంటూ జపాన్ నూతన ప్రధాని సనై తకాయిచి చేసిన వ్యాఖ్యలను చైనా తీవ్రంగా ఖండించింది. వాటిని దిగ్భ్రాంతికరమైనవిగా పేర్కొంది. ఈ వ్యాఖ్యల ద్వారా టోక్యో తన హద్దులను దాటిందని చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ మండిపడ్డారు. తైవాన్ తమ దేశంలో అంతర్భాగమని బీజింగ్ ఎప్పటినుంచో వాదిస్తున్న విషయం తెలిసిందే. తైవాన్ విషయంలో చైనా నౌకాదళ ముట్టడి, ఇతరత్రా దుందుడుకు చర్యలు.. జపాన్ సైనికపరమైన జోక్యానికి కారణం కావచ్చని ఇటీవల తకాయిచి వ్యాఖ్యానించారు. దీన్ని ఖండిస్తూ.. వాంగ్ యీ పేరిట చైనా విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. "తైవాన్ విషయంలో సైనిక జోక్యానికి యత్నిస్తామని జపాన్ నేతలు బహిరంగంగా తప్పుడు సంకేతాలు పంపడం, సంబంధం లేని విషయాలపై మాట్లాడటం దిగ్భ్రాంతికరం. ఈ వ్యవహారంలో రెడ్ లైన్ దాటారు. మేం దీటుగా స్పందిస్తాం" అని వాంగ్ యీ పేర్కొన్నారు.జపాన్ సైనికవాదం తిరిగి పుంజుకోకుండా నిరోధిం చాల్సిన బాధ్యత అన్ని దేశాలపై ఉందని వాంగ్ యీ తెలిపారు. జపాన్ ప్రధాని తకాయిచి అంతర్జాతీయ చట్టాలను, దౌత్య నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించారని ఆరోపిస్తూ బీజింగ్ ఇప్పటికే ఐరాస చీఫ్‌కు ఓ లేఖ రాసింది.



# గ్లోబల్ సమ్మిట్‌కు ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలి

స్వీకరించి వివరణాత్మకంగా వివరాలు తెలుసుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న ఈ భారీ కార్యక్రమం రాష్ట్ర పెట్టుబడి అవకాశాలను మరింతగా పెంచుతుందని, ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం సంకల్పంతో పని చేస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మిట్ కోసం తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుందని, పాస్‌లు లేకుండా సమ్మిట్‌కు ఎవరూ ఎంట్రీ కావడానికి వీల్లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమ్మిట్‌కు సంబంధం లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో ఎంట్రీ ఇవ్వకూడదన్నారు. అధికారులకు శాఖల వారీగా ఎంట్రీ ఉంటుందన్నారు. ఏర్పాట్లను ఎప్పటికప్పుడు తానే స్వయంగా పరిశీలిస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌కు పోలీస్‌లు కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని, సమ్మిట్‌కు వచ్చే వారి వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది రావొద్దని స్పష్టం చేశారు. బందోబస్తుకు వచ్చే పోలీస్ సిబ్బం దికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సమ్మిట్‌కు హాజరయ్యే మీడియాకు తగిన ఏర్పాట్లు చేయాలనిఆదేశించారు. కాగా ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాల్లో' భాగంగా వచ్చే నెల (డిసెంబర్) 8, 9 తేదీల్లో హైదరాబాద్ నగరంలో ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించనుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దీనిని నిర్వహించాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు. ఇక్కడ ప్రభుత్వ స్టాళ్లు, పలు ప్రైవేటు కంపెనీల స్టాళ్లు కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. 2035 నాటికి తెలంగాణ రాష్ట్రం ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి అభిప్రాయాలు, సూచనలు, సలహాలను స్వీకరిస్తారు. డిసెంబర్ 8వ తేదీన స్థానిక, జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో సమావేశాలు, చర్చలు ఉంటాయి. 9వ తేదీన తెలంగాణ రైజింగ్ దార్శనిక పత్రాన్ని విడుదల చేయనున్నారు.

## సౌదీ ప్రమాద మృతులకు మదీనాలో అంత్యక్రియలు పూర్తి

డీజిల్ ట్యాంక్ ఢీకొనడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడిన విషయం తెలిసిందే. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా మంటలకు కాలిపోవడంతో డీఎన్‌ఏ పరీక్షల కోసం రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబ సభ్యులు, బంధువులను అక్కడికి తీసుకెళ్లింది. శనివారంతో డీఎన్‌ఏ పరీక్షలు పూర్తయ్యాయని, మృతుల సంబంధీకులకు మరణ ధ్రువీకరణపత్రాలు అందించాక సౌదీ సర్కారు మృతదేహాలను అప్పగించిందని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ సోషల్? మీడియా ద్వారా వెల్లడించారు. : అంత్యక్రియల కార్యక్రమానికి భారత ప్రభుత్వం పంపిన ప్రతినిధి బృందంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఉన్నారు. మృతుల కుటుంబ సభ్యులు, తదితరులు మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన మదీనాలోని ప్రధాన మసీదులో నమాజు చేశారు. అనంతరం మృతదేహాలకు అంతిమ సంస్కారాలు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో భారత రాయబారి డాక్టర్ సుహేల్‌ఖాన్, కౌన్సిల్ జనరల్ ఫహత్ సూరి పాల్గొన్నట్టు సౌదీలోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. సౌదీ బస్సు రోడ్డు ప్రమాదంలో విద్యానగర్ నల్లకుంటకు చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి నసీరుద్దీన్(65) కుటుంబంలోని 18 మంది దుర్మరణం పాలవ్వడం అందరినీ తీవ్రంగా కలచివేసింది. నసీరుద్దీన్ కుటుంబంలోని మూడు తరాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. మొత్తం 45 మందిలో చిన్నారులు, వృద్ధులు, మహిళలు సజీవదహనం అయ్యారు. ప్రమాద సమయంలో యాత్రికులు అందరూ నిద్రలో ఉండటంతో ఎక్కువ మరణాలు సంభవించాయి. సౌదీలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనార్టీ విభాగానికి చెందిన ఓ అధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందం సౌదీకి వెళ్లింది. చనిపోయిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం సౌదీ అరేబియాలోనే అంత్యక్రియలు నిర్వహించారు. బాధిత కుటుంబ సభ్యులను ఒక్కో కుటుంబానికి ఇద్దరు చొప్పున తీసుకెళ్లింది.సౌదీ అరేబియా బస్సు ప్రమాదంపై మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానట్లు ఆయన పోస్ట్ చేశారు. రియాద్‌లోని భారత రాయబార కార్యాలయం, జెద్దాలోని కాన్సులేట్ సాధ్యమైనంత సహాయం అందిస్తున్నాయన్నాయని తెలిపారు.

## ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని సత్యసాయి నిరూపించారు

ఆయన హాజరై మాట్లాడారు. "సత్యసాయి మానవ సేవే మాధవ సేవ అని బోధించడమే కాదు.. అమలు చేశారు. విద్య, వైద్యం, తాగునీటి సమస్యలను పరిష్కరించి చూపించారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని చేరడానికి అవసరమైన ధైర్యాన్ని అందించారు. 140 దేశాల్లో సత్యసాయిబాబాకు భక్తులున్నారు. వారు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నారు. సత్యసాయిబాబా శతజయంతి వేడుకల్లో పాల్గొనడం అరుదైన అవకాశం. ఆయన ప్రేమతో మనుషులను గెలిచారు.. సేవలతో దేవుడిగా అందరి హృదయాల్లో ముద్ర వేసుకున్నారు. ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని సత్యసాయిబాబా నిరూపించారు. ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత. ప్రభుత్వాలు కూడా చేయలేని పనులను సత్యసాయి ట్రస్టు నెరవేర్చింది. కేజీ నుంచి పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్య అందించారు. చివరి దశలో ఉన్న లక్షల మంది పేదలకు సరైన వైద్యం అందించారు. పాలమూరు వంటి వలస జిల్లాకు తాగునీటి సదుపాయం కల్పించారు. అనంతపురం జిల్లాతో పాటు తమిళనాడులోనూ తాగునీటి సమస్యను పరిష్కరించారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**హాజరైన ఉపరాష్ట్రపతి, ఇరు రాష్ట్రాల సీఎంలు**

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ ఆడిటోరియంలో శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఏపీ మంత్రి నారా లోకేశ్, తమిళనాడు మంత్రి శేఖర్‌బాబు



తదితరులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అంతకుముందు స్వర్ణ రథంపై సత్యసాయి చిత్రపటాన్ని ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకువచ్చారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.

### భద్రతా మండలి సంస్కరణలు ఇకపై
# ఆప్షన్ కాదు.. అవసరం

పాత్ర ఉందని ప్రధాని అన్నారు. మూడు దేశాల మధ్య యూపీఐ, కొవిన్ వంటి సాంకేతిక చొరవలను పంచుకోవడానికి వీలుగా ఐబీఎస్ఏ డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రధాని ప్రతిపాదించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ దుర్వినియోగం కాకుండా అరికట్టేందుకు ప్రపంచ దేశాలన్నీ ఒప్పందానికి ముందుకు రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇలాంటి కీలకమైన సాంకేతికతను ఆర్థికంగా కాకుండా మానవ కేంద్రీకృతంగా తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు. జీ20 శిఖరాగ్ర సమావేశంలో మూడో సెషన్?లో మాట్లాడిన మోదీ, ఈ వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ అప్లికేషన్లు జాతీయంగా కంటే అంతర్జాతీయంగా ఉండాలని సూచించారు. "ప్రపంచ శ్రేయస్సు కోసం ఐబీఎస్ఏని ఉపయోగించుకోవాలి. అయితే దీని దుర్వినియోగాన్ని నిరోధించాలని మనమందరం ఒప్పందం చేసుకోవాలి. డీప్‌ఫేక్‌లు, నేరాలుకు ముఖ్యంగా ఉగ్రవాద కార్యకలాపాలపై కఠినమైన పరిమితులు విధించాలి. ఇందుకోసం ప్రభావవంతమైన మానవ పర్యవేక్షణ, పారదర్శకతతో భద్రతా చర్యలు చేపట్టాలి. కొన్ని ప్రధాన సూత్రాల ఆధారంగా ప్రపంచ ఒప్పందం సృష్టించాలి. మానవ సామర్థ్యాలను పెంచాలి. కానీ నిర్ణయం తీసుకునే అంతిమ బాధ్యత ఎల్లప్పుడూ మానవులతోనే ఉంటుంది." అని మోదీ అన్నారు. అంతకుముందు జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసాతో భారత్ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఆహార భద్రత, ఏఐ వంటి రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ఇరు దేశాధినేతలు చర్చించారు. మోదీ-రామఫోసా మధ్య ఫలప్రదమైన సమావేశం జరిగిందని భారత్ విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. నూతన సాంకేతికత, ప్రజల మధ్య సంబంధాలు పెంచేందుకు ఇరు దేశాధినేతల మధ్య చర్చ జరిగినట్లు భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. దక్షిణాఫ్రికాలో భారత్ కంపెనీల కార్యకలాపాలు పెరుగుతుండటాన్ని ఇరువురు నాయకులు స్వాగతించారని చెప్పారు. స్టార్టప్ రంగంలో పెట్టుబడులను సులభతరం చేసేందుకు ఇరు దేశాధినేతలు ఓ అంగీకారానికి వచ్చారని స్పష్టం చేశారు. ఈ ఏడాది జీ20 సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ప్రధాని మోదీ దక్షిణాఫ్రికా అధ్యక్షుడికి అభినందనలు తెలిపినట్లు పేర్కొన్నారు. అటు రామఫోసాతో అద్భుతమైన సమావేశం జరిగిందని ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

జీ-20లో సరికొత్త డిజిటల్ కూటమి

జీ-20 సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ భారత్, బ్రెజిల్, సౌత్ ఆఫ్రికాతో కూడిన ఇబ్సా డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్ ఏర్పాటును ప్రతిపాదించారు. ఆయన నేడు జోహెన్నస్‌బర్గ్‌లో బ్రెజిల్, దక్షిణాఫ్రికా అధినేతలు లూల డిసిల్వా, సిరిల్ రామఫోసాతో భేటీ అయ్యారు. ఈ కొత్త కూటమిలో భాగంగా యూపీఐ, కోవిన్, సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను పంచుకోవడం వంటి అంశాలున్నాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగశాఖ వెల్లడించింది. ఇబ్సా నిధి అంశం కూడా ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. ఇప్పటికే ఈ నిధులతో 40 దేశాల్లో విద్యా, వైద్యం, మహిళాభివృద్ధి, సౌరవిద్యుత్తు వంటి అంశాలపై పనిచేయడాన్ని మోదీ అభినందించారు. అంతేకాదు.. ఇబ్సా కూటమి ఐరాస భద్రతా మండలి వంటి ప్రపంచ స్థాయి సంస్థల్లో మార్పులు రావాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు.

మన స్నేహం కలకాలం ఉండాలి: మోదీని ఉద్దేశించి మేక్రాన్ పోస్టు

భారత్‌తో స్నేహం కలకాలం ఉండాలని ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ అన్నారు. దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్ వేదికగా జరిగిన జీ-20 సదస్సులో మోదీతో సమావేశం అనంతరం ఆయన ఇరుదేశాల మధ్య ఉన్న బంధం గురించి సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. "భారత ప్రధాని, ప్రియ మిత్రుడు నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ప్రపంచ దేశాలు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ.. కలిసి ముందుకు వెళ్లినప్పుడే అవి బలంగా మారుతాయి. అదే విధంగా మన దేశాల మధ్య స్నేహం చిరకాలం ఉండాలి" అని పేర్కొన్నారు. సదస్సులో మోదీ తో ఉన్న ఫొటోను షేర్ చేశారు.అంతకు ముందు జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో మేక్రాన్ మాట్లాడుతూ..అంతర్జాతీయ సంక్షోభాలను పరిష్కరించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జీ20 కూటమి ఉనికి ప్రమాదంలో ఉందన్నారు.

### ఎట్టిపరిస్థితుల్లో చండీగఢ్‌ని
# వదులుకునేదిలేదు

గతంలో, ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా పంజాబ్‌లోని విడదీయరాని భాగమని పేర్కొన్నారు. ఈ నగరాన్ని నిర్మించేందుకు తమ గ్రామాలను నాశనం చేశారన్నారు. పంజాబ్‌కు దానిపై హక్కు ఉందని వెల్లడించారు. ఆ నగరాన్ని తాము ఏమాత్రం వదులుకోమని.. అవసరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఆప్ అగ్రనేత అరవింద్ కేజ్రీవాల్ కూడా పంజాబ్ గుర్తింపుపై కేంద్రం దాడి చేస్తోందని అభివర్ణించారు. నియంతృత్వం ఎదుట పంజాబ్ ఏనాడు తలవంచలేదని చరిత్ర చెబుతోందని పేర్కొన్నారు. మరోవైపు పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా స్పందిస్తూ.. చండీగఢ్ పంజాబ్‌కు చెందినదేనని.. దానిని లాక్కోవడానికి చేసే ప్రయత్నాలకు తీవ్ర ప్రతికూల పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర భాజపా నాయకులు పంజాబ్ పక్షాన ఉంటారో.. కేంద్రం తరపున ఉంటారో తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. ఇక అకాలీదళ్ నేత సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ కూడా దీనిని పంజాబ్ వ్యతిరేక బిల్లుగా అభివర్ణించారు.కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించింది. దీనికిగాను రాజ్యాంగ అధికరణం 131ను సవరిస్తూ బిల్లు తీసుకురానుంది. త్వరలో ప్రారంభమయ్యే శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లు పార్లమెంటు ముందుకు రానుంది. చట్టసభల్లేని కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్-నికోబార్ దీవులు, దాద్రా-నగర్ హవేలీ, దమణ్-దీవ్ ప్రస్తుతం అధికరణం 240 పరిధిలో ఉన్నాయి.

**కేంద్రానికి సీఎం హెచ్చరిక:**కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పంజాబ్ రాజధాని చండీగఢ్‌ను లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సంచలన ఆరోపణలు చేశారు.పంజాబ్, హర్యానా ఉమ్మడి రాజధాని చండీగఢ్‌లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చేలా రాజ్యాంగ అధికరణం 131 సవరణ బిల్లును కేంద్రం తేవడం చర్చకు దారి తీసింది. ఇక, ఈ బిల్లును పంజాబ్‌లోని అన్ని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రంపై ఆప్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పంజాబ్, హర్యానా ఉమ్మడి రాజధాని చండీగఢ్‌పై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ప్రతిపాదించింది. ఇందుకు గానూ రాజ్యాంగంలోని అధికరణం 131ను సవరిస్తూ బిల్లు తీసుకురానుంది. త్వరలో ప్రారంభమయ్యే శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లు పార్లమెంటు ముందుకు రానుంది. ఈ బిల్లు ఆమోదం పొందితే చండీగఢ్ ఆర్టికల్ 240 పరిధిలోకి వస్తుంది. ఈ నేపథ్యంలో కేంద్రం నిర్ణయంపై పంజాబ్‌లోని పార్టీలు మండిపడుతున్నాయి. ఈ బిల్లును ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ అకాలీదళ్ తీవ్రంగా వ్యతిరేకించాయి.


## ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు

ఈ నిర్ణయాన్ని పంజాబ్‌లోని పార్టీలన్నీ తీవ్రంగా వ్యతిరేకిస్తుండడంతో ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. చండీగఢ్ లో చట్టాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతి పరిధిలోకి తీసుకొచ్చేలా రాజ్యాంగ అధికరణ 131 సవరణ బిల్లుపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని హోంమంత్రిత్వ శాఖ వెల్లడించింది. అందరితో చర్చలు జరిపిన తర్వాతే బిల్లుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. "చండీగఢ్‌కు చట్టాలను సులభతరం చేసే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. ఈ ప్రతిపాదనలో చండీగఢ్ పరిపాలన, పంజాబ్, హరియాణాతో దాని సంబంధాల గురించి ఏమీ లేదు. చండీగఢ్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని.. అందరినీ సంప్రదించిన తర్వాతే ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. రాబోయే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే ప్రణాళిక లేదు" అని హోంమంత్రిత్వ శాఖ అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. కాగా కేంద్ర పాలిత ప్రాంతాలకు వర్తించే ఆదేశాలు, చట్టాలను నేరుగా చేసే అధికారాలను రాష్ట్రపతికి కల్పించిన రాజ్యాంగ అధికరణం 240 పరిధిలోకి చండీగఢ్‌ను కూడా తీసుకురావాలని కేంద్రం ఇటీవల ప్రతిపాదించింది. దీనికిగాను రాజ్యాంగ అధికరణం 131ను సవరిస్తూ బిల్లు తీసుకురానుంది. అయితే చండీగఢ్ తమ రాష్ట్రానికే చెందాలని కోరుతున్న పంజాబ్ నేతలు కేంద్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారు. ఈ బిల్లును ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ , అకాలీదళ్ తీవ్రంగా వ్యతిరేకించాయి. దీనిపై పంజాబ్ సీఎం, ఆప్ నేత భగవంత్ మాన్, పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా స్పందిస్తూ.. భాజపా ప్రభుత్వం పంజాబ్ రాజధానిని లాక్కోవడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

## ఢిల్లీ పేలుడు ప్రణాళిక.. 2023 నుంచే

అతడు పేలుడు పదార్థాలతో చాలా ప్రయోగాలు చేసేవాడని పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. దాడులు.. ఉగ్ర ప్లాన్ విషయంలో మిగిలిన వారితో అభిప్రాయభేదాలు రావడంతో మరో ఉగ్రవాది ఆదిల్ రాథర్ పెళ్లికి ఉమర్ హాజరుకానట్లు గుర్తించారు. కశ్మీర్‌లో ముఫ్తీ ఇర్ఫాన్ అరెస్టు విషయం తెలియగానే అక్టోబర్ 18న హడావుడిగా ఖాజీగుండకు వెళ్లి మిగిలిన తమ గ్రూప్‌లోని సభ్యులతో భేటీ అయి వారిని అప్రమత్తం చేశాడు.ఫరీదాబాద్ ఉగ్రకుట్రలోని మిగిలిన సభ్యులైన ముజమ్మిల్, ఆదిల్, ముఫ్తీ ఇర్ఫాన్‌లు అల్‌ఖైదా భావజాలంతో పనిచేస్తుంటే.. ఉమర్ మాత్రం ఐసిస్ తరహాలో పని చేయాలని భావించేవాడు. ఈ బృందంలో కొందరు అఫ్గానిస్థాన్‌కు కూడా వెళ్లేందుకు విఫలయత్నం చేశారు. ఈ గ్రూపులో ముఖ్యంగా ఉమర్ లెక్కలేకుండా నిధులు ఖర్చు పెట్టడంపై అభిప్రాయభేదాలున్నాయి. ఈ నిధుల్లో అత్యధిక భాగం మహిళా సభ్యురాలైన డాక్టర్ షాహీన్ నుంచి లభించాయి.ఇక ఉగ్ర డాక్టర్ల గ్రూపు తమను తాము తాత్కాలిక అన్సార్ ఘజ్వతుల్ హింద్ సంస్థగా పేర్కొంది. ఈ బృందానికి డాక్టర్ ఆదిల్‌ను అమీర్ గా ఎంచుకొంది. ఇది భారత ఉపఖండంలో అల్‌ఖైదాకు అనుబంధంగా పనిచేస్తుంది. పోలీసులు కూడా ఈ ఉగ్రముఠాకు జైషే, అన్సార్ ఘజ్వతుల్ హింద్‌లతో సంబంధాలున్నట్లు ధ్రువీకరించారు.ఈ ముఠాలోని ముజమ్మిల్.. రష్యా తయారీ రైఫిల్‌ను రూ.5 లక్షలకు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. ఇందు కోసం డాక్టర్ షాహీన్ నెట్‌వర్క్‌లోని కాంటాక్ట్‌లను వాడుకొన్నాడు. ఆదిల్‌ను అరెస్టు చేసిన సమయంలో ఆ ఆయుధాన్ని ఓ లాకర్ నుంచి భద్రతా దళాలు స్వాధీనం చేసుకొన్నాయి. ఇక పేలుడు పదార్థాలను ఉంచడానికి కూడా షాహీన్ సాయంతో ముజమ్మిల్ ఓ డీప్ ఫ్రీజర్ కూడా కొనుగోలు చేశాడు. ఉష్ణోగ్రతకు ప్రభావితం అయ్యే రసాయనాలను దీనిలో ఉంచారు. ప్రస్తుతం వీటిని ఫోరెన్సిక్ బృందాలు పరిశీలిస్తున్నాయి. వీటి కొనుగోళ్లకు పుల్వామా దాడి కుట్రదారుడు ఉమర్ ఫరూఖ్ భార్య అఫ్రా బీబీ సాయం తీసుకున్నారు. అంతర్జాతీయ ఉగ్రవాది మసూద్ మేనల్లుడే ఈ ఫరూఖ్. ఇతడిని 2019లో భద్రతా దళాలు ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టాయి. ఇక మరో రష్యా తయారీ రైఫిల్, చైనా తయారీ స్టార్ పిస్టోల్, బెరెట్టా పిస్టోల్, 2,900 కిలోల పేలుడు పదార్థాలను ఆ తర్వాత స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠా రసాయనాలను నూహ్ నుంచి, ఎలక్ట్రానిక్ పరికరాలను దిల్లీలోని భాగీరథి ప్లేస్, ఫరీదాబాద్‌లోని ఎన్‌ఐటీ మార్కెట్ నుంచి సేకరించింది.

## అతి త్వరలో కెనడా పౌరసత్వ నిబంధనల్లో మార్పులు..!



**ఒట్టావా(జనంసాక్షి):**కెనడా పౌరసత్వం కోసం ఎదురు చూస్తున్న వారికి మరికొన్నాళ్లలో ఓ సానుకూల కబురు వెలువడనుంది. ఆ దేశం అతి త్వరలోనే పౌరసత్వ నిబంధనలు సవరించనుంది. ఈ మేరకు సిటిజన్‌షిప్ యాక్ట్‌ను సవరిస్తూ బిల్-సీ3కు రాజు నుంచి ఆమోదముద్ర లభించింది. దీంతో అతి త్వరలోనే ఈ నిబంధనలు అమల్లోకి రానున్నారు. ఈ నేపథ్యంలో ఫెడరల్ గవర్నమెంట్ తేదీలను ప్రకటించనుంది. ఇప్పటికే ఆ దేశంలో చర్చనీయాంశంగా ఉన్న సెకండ్ జనరేషన్ కటాఫ్‌లోని సమస్యలను పరిష్కరించింది. గతంలో ఉన్న నిబంధన విదేశాల్లో జన్మించిన కెనడా వాసులకు ఆటోమేటిక్‌గా పౌరసత్వం సంక్రమించకుండా అడ్డుకునేది. దీంతో ఇలా నష్టపోయిన వారితో ఆ దేశంలో 'లాస్ట్ కెనెడీయన్స్' పేరిట గ్రూప్ కూడా ఏర్పడింది. వాస్తవానికి 2009లో తెచ్చిన పరిమితి ప్రకారం విదేశాల్లో జన్మించిన పిల్లల తల్లిదండ్రుల్లో కనీసం ఒకరైనా కెనడాలో పుట్టడమో.. కన్నుమూయడమో జరిగిన వారికే పౌరసత్వాన్ని పరిమితం చేసింది. కానీ, ఒంటారియో న్యాయస్థానం ఈ నిబంధన రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దీనిని ప్రభుత్వం కూడా అంగీకరించి.. అప్పీల్‌కు వెళ్లలేదు. తాజాగా తెచ్చిన బిల్ సీ-3 ప్రకారం పాత నిబంధన ప్రకారం పౌరసత్వం కోల్పోయిన వారందరికీ ఇప్పుడు ఇవ్వనున్నారు. దీని ప్రకారం కెనడా బయట జన్మించిన తల్లిదండ్రులు పిల్లలను కనడానికి లేదా దత్తత తీసుకోవడానికి ముందు కనీసం 1,095 రోజులు దేశంలోనే ఉన్నట్లు నిరూపించుకోవాలి. యూకే, అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో పౌరసత్వ ప్రక్రియలో ఇటువంటి విధానాలను పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ దేశ మంత్రి వర్గం తేదీ నిర్ణయించగానే ఇది అమల్లోకి వస్తుంది. ఈ క్రమంలో న్యాయస్థానం కూడా దీని అమలు తుదిగడువును 2026 జనవరికి నాటికి పొడిగించింది. ఇక ఒక్కసారి ఇది అమల్లోకి రాగానే పౌరసత్వ దరఖాస్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని లాయర్లు పేర్కొన్నారు.

## నత్తనడకన 'టిమ్స్' నిర్మాణం

**మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్(జనంసాక్షి):** టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం నత్తనడకన సాగుతోందని మాజీమంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. నెలరోజుల్లో సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్య సేవలు ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటికి నెల రోజులు దాటినా అక్కడ వైద్య సేవలు ప్రారంభం కాలేదన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంపై ప్రభుత్వం గొప్పలు చెప్పిందని హరీశ్ రావు విమర్శించారు. రెండేళ్లుగా టిమ్స్ ఆస్పత్రులను ప్రారంభించే డేట్లు, డెడ్ లైన్లు సర్కారు మారుస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములను తెగనమ్మడంపై ఉన్న శ్రద్ధ .. ప్రజలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రుల మీద లేదన్నారు. సనత్ నగర్, అల్వాల్, ఎల్బీ నగర్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనులు చాలా నెమ్మదిగా సాగుతున్నాయని మండిపడ్డారు. టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం పూర్తయితే.. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ఆస్పత్రి పనులను పూర్తిచేయటం లేదని విమర్శించారు.

# మహిళల సంక్షేమానికి ప్రత్యేక కృషి

- కోటి మందికి చీరలు పంపిణీ చేయడమే లక్ష్యం
- అంచెలంచెలుగా సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- జూబ్లిహిల్స్ ఫలితం తరహాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆదరించాలి
- రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు
- భూపాలపల్లి ఎమ్మెల్యేతో కలిసి చీరలు పంపిణీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) :** కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏ.ఎస్.ఆర్ గార్డెన్‌లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ అధ్యక్షతన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులకు పుట్టింటి కానుకగా మంత్రి శ్రీధర్ బాబు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళల ఉన్నతి-తెలంగాణ ప్రగతి కార్యక్రమం చేపట్టి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న సదుద్దేశ్యంతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళల పేర్ల మీదనే ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని, 3500 ఇండ్లు ఈ నియోజక వర్గంలో అందించామన్నారు. మహిళలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ అందిస్తున్నాని స్పష్టంచేశారు. ప్రభుత్వ పరంగా మహిళల పేరునే అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నామని, మీ అందరి ఆశీర్వాదం ప్రభుత్వం పై ఉండాలని తెలిపారు. ఈ రోజు గ్రామీణ ప్రాంతాల మహిళలతో పాటు వచ్చే నెల రోజులలో పట్టణ ప్రాంత మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని, మీ ఆశీర్వాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలో మీ ఆశీర్వాదం అందించాలని కోరుతున్నామని, ఇచ్చిన హామీలన్నీ ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసి ఒక మెగా వాట్ వరకు విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల 6 కోట్ల రూపాయల నిధులు లభిస్తాయని తెలిపారు. మహిళా సంఘాలు పాడి పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. భూపాలపల్లి, మంథని నియోజక వర్గాలకు ఒకటి చొప్పున మహిళలకు పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ జరుపుతున్నామని తెలిపారు. మహిళల పేరు మీదనే వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, మీ సేవ కేంద్రాలు, డైరీ పరిశ్రమలతో పాటు చిరు వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు కూడా మహిళలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. కుందూరుపల్లి వద్ద మహిళ కోసం వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అక్కడి నుండి ఉచితం బస్సు ప్రయాణం సైతం కల్పిస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు పంపిణీ కార్యక్రమం పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హులైన మహిళకు ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్‌డిఓ బాలకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, ఉపాధి హామి పథకం రాష్ట్ర సభ్యులు రమేష్, మహిళా సమాఖ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు సరిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెల మందను ఢీకొన్న రైలు

- 90 గొర్రెలు మృత్యువాత
- రైలు నుంచి తప్పించుకునేందుకు వాగులోకి దూకిన గొర్రెల కాపరి
- గల్లంతైన కాపరి మృతదేహం లభ్యం

**కామారెడ్డి (జనంసాక్షి) :** కామారెడ్డి శివారులో రైలు ఢీకొని దాదాపు 90కి పైగా గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గొర్రెలు పట్టాలు దాటుతుండగా వేంగా వచ్చిన ఎక్స్‌ప్రెస్ రైలు వాటిని ఢీకొట్టింది. గొర్రెల కాపరి రైలు వస్తున్న విషయాన్ని గమనించి పక్కనే ఉన్న వాగులోకి దూకేశాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లికి చెందిన దర్శపు సుధాకర్ మరో వ్యక్తితో కలిసి కామారెడ్డి శివారులోని ఫైర్ స్టేషన్ సమీపంలోని రైల్వే బ్రిడ్జి (గరండాల్) వద్ద గొర్రెలు మేపుతున్నారు. గొర్రెలను పట్టాలను దాటిస్తుండగా అటువైపుగా వచ్చిన రైలు మందను ఢీకొట్టింది. దీంతో సుధాకర్ భయపడి, పక్కనున్న వాగులోకి దూకేశాడు. ప్రవాహం ఎక్కువగా ఉండటంతో గల్లంతయ్యాడు. అతని కోసం గాలింపు చేపట్టగా అతని మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకోవాలి

- మారథాన్ పోటీ నిర్వహణతో దేశవ్యాప్తంగా జిల్లా ఖ్యాతి
- విజయ డెయిరీకి పూర్వవైభవం తీసుకువస్తాం
- కాళోజి కళా క్షేత్రం వద్ద మారథాన్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 23 (జనం సాక్షి) :** ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం ఉదయం నాయిని విశాల్ ఫౌండేషన్, క్రెడాయి వరంగల్, తెలంగాణ రన్నర్స్, కియాన్ ఇన్ ఫ్రా సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ ట్రైసిటీ హాఫ్ మారథాన్-2025ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నిర్వాహకులు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరుల సమక్షంలో హాఫ్ మారథాన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృద్ధి, యువజన,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. జీవితంలో సంతోషంగా ఉండాలని.. సంతోషంగా ఉంచాలని పేర్కొన్నారు. క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిందన్నారు. విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. దాదాపు 35 కోట్ల రూపాయలతో విజయ డెయిరీని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. నాయిని విశాల్ ఫౌండేషన్, ఇతర సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మారథాన్ నిర్వహించినందుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాయల చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, క్రెడాయి ప్రతినిధులు, రాష్ట్రంలోని జిల్లాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి అథిలెట్స్ 5, 10, 21 కె రన్ మారథాన్ లో పాల్గొన్నారు.

# అన్నం ఒక చోట.. చికెన్ మరోచోట

- అయోమయంలో హాస్టల్ విద్యార్థులు
- సంక్షేమ అధికారి నిలువెత్తు నిర్లక్ష్యం








**ఖమ్మం (జనంసాక్షి) :** విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయల డైట్ చార్జీలను అందిస్తోంది. వసతి గృహంలో విద్యార్థులకు సంఘ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ఇవన్నీ ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి. క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలిస్తే వసతిగృహాల్లో పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది. ఖమ్మం జిల్లాలోని షెడ్యూలు కులముల అభివృద్ధి శాఖ ప్రజల నిర్వహిస్తున్న ఎస్సీ వసతి గృహాల్లో కొంతమంది వసతి గృహ సంక్షేమ అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. అందుకు ఖమ్మం నగరంలోని ఎస్సీ ప్రీమెట్రిక్ బాలుర వసతిగృహం (సీ ), బాలుర ఆనంద నిలయం వసతి గృహాలు ముందు వరుసలో ఉంటున్నాయి.

### అన్నం ఒక చోట.. చికెన్ మరోచోట

ఎస్సీ ప్రీమిట్రిక్ బాలుర వసతిగృహం (సీ ), బాలుర ఆనంద నిలయం వసతి గృహాలకు టి స్టాలిన్ వసతి గృహ సంక్షేమాధికారిగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే రెండు వసతి గృహాలకు సంబంధించి విద్యార్థులకు అందించే మెనూ ఆయా వసతి గృహాల్లోనే సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం కడుపునిండా అందుతుంది. అయితే ఇక్కడ పరిస్థితి మాత్రం విచిత్రంగా కనిపిస్తోంది. రెండు వసతి గృహాల్లోని విద్యార్థులకు అందించాల్సిన భోజనాన్ని బాలుర ఆనంద నిలయంలో తయారు చేయగా, చికెన్ మాత్రం బాలుర వసతి గృహం (సీ) లో సిద్ధం చేశారు. ఇది నిబంధనలకు పూర్తి విరుద్ధం. అదే సమయంలో వసతి గృహ సంక్షేమాధికారి ఆ వసతిలో అందుబాటులో లేకపోవడం గమనార్హం.

### కొరవడిన పర్యవేక్షణ.. కట్టు తప్పుతున్న క్రమశిక్షణ

ఈ వసతి గృహాలపై సంక్షేమ అధికారి పర్యవేక్షణ కొరవడుతోంది. ఫలితంగా వసతి గృహాల్లో వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడం లేదు. విద్యార్థుల్లో సైతం క్రమశిక్షణ కట్టు తప్పుతోంది. విద్యార్థులు కొంతమంది కిటికీలు ఎక్కి కూర్చోవడం, బల్లలపై పడుకొని టీవీ చూడడం, సర్కస్ ఫీట్లు చేయడం పరిపాటిగా మారింది. దీనిపై అభివృద్ధి శాఖ జిల్లా అధికారి సారించి సంక్షేమాధికారి పని తీరుపై విచారణ నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## మహిళల అభ్యున్నతికి
# ప్రజా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం కృషి
- ఇందిరమ్మ చీరలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

**శాయంపేట, నవంబర్ 23 (జనం సాక్షి) :** మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి నియోజక వర్గం శాయంపేట మండల కేంద్రం లో హన్మకొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. మహిళల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వ రులను చేయాలనే ధృఢ సంకల్పం తో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం మన సంప్రదా యమని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, అద్దె బస్సులకు వారిని యజమా నులను చేశామని అన్నారు. స్కూల్ యూనిఫాం లు కుట్టే బాధ్యతను కూడా మహిళా సంఘా లకే అప్పగించామని అన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ కోసం అమెజాన్‌తో కూడా సంప్ర దింపులు చేస్తున్నట్లు తెలిపారు. వరి ధాన్యం కొనుగోళ్లలో కూడా మహిళ లకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని ఎమ్మెల్యే హితువు పలికారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 18 మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారులకు రూ.5,23,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా అందజేశారు.

# మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ఇందిరమ్మ చీరల పంపిణీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 23 (జనంసాక్షి) :** మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తూ, మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన నియోజకవర్గ పరిధిలోని లింగాల ఘనపూర్, రఘునా థపల్లి, స్టేషన్ ఘనపూర్, జఫర్ గడ్, చిల్పూర్ మండ లాల మహిళలకు ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణి కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య , ఎమ్మెల్యే కడియం శ్రీహరి , జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ముఖ్య అతిథులుగా పాల్గొని చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఎలాంటి కుల మత తారతమ్యం లేకుం డా 18ఏళ్ళు నిండిన ప్రతీమహిళకు చీరలు అందించా లని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీరలు అందిస్తున్నారని తెలిపారు. ప్రతీ పనిలో, ప్రతీ పథకంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని అన్నారు. పేదలైన అర్హులందరికీ ఇందిరమ్మఇల్లు ఇచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. మహిళ లు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అవసరమైన సదుపాయాలన్నీ అందిస్తున్నదని అన్నారు. మహిళల ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత, స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టితో ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తోందని తెలిపారు.

ప్రతి మహిళ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. మహిళలు ఏ రంగంలోనైనా ముందుకు రావడానికి రాష్ట్ర ప్రభు త్వం తమతో కలిసి నిలుస్తుందని,మహిళల అభివృద్ధి కోసం రాజీపడబోమని అన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే ప్రతి అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళు తుంద న్నారు.అందరి కృషి ద్వారానే జిల్లాకు నేషనల్ అవార్డు రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డి, పీఏ సీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య, డిఆర్ డివో వసంత,ఆర్డివో వెంకన్న, డిపిఎం లు, ఎపిఎంలు, మహిళా సంఘాల జిల్లా, మండలాలా ల అధ్యక్షులు, వివోలు, వివోఏలు మహిళలు తదితరు లు పాల్గొన్నారు.



# కోటపల్లిలో 400 బాటిల్ల దేశీదారు పట్టివేత

**కోటపల్లి నవంబర్ 23(జనం సాక్షి) :** కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రాజేందర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా అక్రమంగా తరలిస్తున్న 400 బాటిళ్ల దేశీధారును పట్టుకున్నారు. ఈ మద్యం విలువ సుమారు రూ.24,000 ఉంటుందని ఎస్ ఐ రాజేందర్ తెలిపారు. ఈ కేసులో అమరాజీ గ్రామం సిరొంచ మహారాష్ట్ర కు చెందిన సంజీవ్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై కఠినంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ తనిఖీల్లో పలువురు కోటపల్లి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

- ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలను తక్షణమే మూసీ వేయాలి
- చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం




**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 22 (జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, పి.డి.ఎస్.యు, ఏ.ఐ.ఎస్.ఎఫ్, ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్, ఏ.ఐ.ఎస్.బి, పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించకుండా, ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కుతూ అనుమతులు పొందిన పత్రాల ప్రకారం కాకుండా స్కూల్ బోర్డులపై ఐఐటి, నీట్, డి.జి, ఒలంపియాడ్, ఇ-టెక్నో, స్మార్ట్, ఇంటర్నేషనల్ మరియు పబ్లిక్, ప్రైమ్ లాంటి తోక పేర్లు తగిలించుకొని పాఠశాలలు నడుపుతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. విద్య సంవత్సరము ప్రారంభం కాగానే పాఠశాల పరిధిలోనే ఒక క్లాస్ రూంలో స్టోర్స్ ని ఏర్పాటు చేసి పుస్తకాలు,యూనిఫామ్స్, స్టేషనరీ లాంటివి బలవంతంగా ఇష్టం వచ్చిన రేట్లకు అమ్మకాల చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి వేలాది రూపాయలు దోచుకుంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు మొగిలి వెంకట్ రెడ్డి,ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర కార్యదర్శి హకీమ్ నవీద్, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులుబి.నరసింహారావు, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్,ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్. హనుమకొండ జిల్లా కార్యదర్శి మాస్ సావిత్రి, అధ్యక్షులు స్టాలిన్, పి.డి.ఎస్.యు. హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, అధ్యక్షులు వంశీ,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ జ్యోతి, పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వంశీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి బీరెడ్డి జస్వంత్, శ్రీపతి వినయ్,ఏ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా నాయకులు బండి లావణ్య, నగరారపు అనూష, పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు ముషారాఫ్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
సోమవారం 24 నవంబర్ 2025

### భారత చమురు కంపెనీలపై

# యుఎస్ ఆంక్షల వెల్లువ

### ఇరాన్ చమురు వ్యాపారంపై అమెరికా



ఇటీవల విధించిన ఆర్థిక ఆంక్షలను ఎదుర్కొంటున్న కుపెనీల్లో భారత్ కు చెందినవి కూడా ఉన్నాయి. అమెరికా విదేశాంగ శాఖ మొత్తం 17 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై ఆంక్షలు విధించింది. ఈ జాబితాలో భారత్ కు చెందిన టీఆర్ -6 పెట్రో కుపెనీ, ఆర్ఎన్ షిప్ మేనేజ్మెంట్ సంస్థలతో పాటు కొంతమంది వ్యక్తుల పేర్లు కూడా ఉన్నాయి. ఇందులో టీఆర్-6 పెట్రో ఇండియా అక్టోబర్ 2024, జూన్ 2025 మధ్య ఇరాన్ నుండి 80 లక్షల డాలర్లకు పైగా విలువైన ఆయిల్ ను దిగుమతి చేసుకున్నట్లు సమాచారం.ఈ కంపెనీ మహారాష్ట్ర కేంద్రంగా పని చేస్తోంది. దీనితో పాటు భారతీయ పౌరులైన జైర్ హుస్సేన్, ఇక్బాల్ హుస్సేన్, సయ్యద్, జుల్ఫికర్ హుస్సేన్, రజ్వీ సయ్యద్ లు కూడా ఆంక్షలు ఎదుర్కొంటున్న వారిలో ఉన్నారు. అమెరికా ప్రభుత్వం ఇరాన్ నుండి ముడి చమురును వివిధ దేశాలకు సరఫరా చేయకుండా అడ్డుకొనేందుకు పలు సంస్థలు, వ్యక్తులపై అమెరికా ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

ఇరాన్‌కు చెందిన ప్రముఖ ప్రయివేటు ఎయిర్లైన్స్, మహాన్ఎయిర్, యాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్ వేస్ పై కూడా ట్రంప్ ఆంక్షలు విధించారు. ఈ విమానయాన సంస్థలు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జిసి)తో సన్నిహితంగా పని చేస్తున్నాయని యుఎస్ ఆరోపిస్తోంది. అమెరికా ఏకపక్ష ఆంక్షల వల్ల ఇరాన్ ఆర్థిక ఒత్తిడిలో పడిపోయే అవకాశం ఉన్నదని విశ్లేషకులు అంటున్నారు.

రష్యా నుండి చమురు దిగుమతులను నిలిపివేసిన రిలయన్స్:

అమెరికా ఆంక్షల నేపథ్యంలో రష్యా నుండి చమురు దిగుమతులను నిలిపి వేసినట్లు ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ పేర్కొంది. గుజరాత్ లోని రిఫైనరీ స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్) జామ్ నగర్ లో ఉన్న తమ ఎగుమతి ఆధారిత రిఫైనరీలో నవంబర్ 20 నుండి రష్యన్ ముడి చమురు దిగుమతులను ఆపేస్తునట్లు పేర్కొంది. రష్యా చమురుపై అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఇయు) విధించిన తీవ్ర ఆంక్షల నేపథ్యంలో రిలయన్స్ ఈ నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 1 నుండి తమ జామ్నగర్ సెజ్ రిఫైనరీ నుండి ఎగుమతి అయ్యే అన్ని ఇందన ఉత్పత్తులు రష్యా యేతర ముడి చమురును ఉపయోగించి తయారు చేయబడతాయని పేర్కొంది. అయితే.. నవంబర్ 20 తర్వాత వచ్చే ఏవైనా రష్యన్ చమురు కార్గోలు దేశీయ వినియోగం కోసం ఉద్దేశించిన రిఫైనరీకి మళ్లించ బడతాయని పేర్కొంది. రిలయన్స్ ఎగుమతుల్లో యూరప్ దేశాలు 28 శాతం వాటాను కలిగి ఉన్నాయి. రిలయన్స్ వాస్తవానికి రష్యన్ కంపెనీలతో 25 సంవత్సరాల వాణిజ్య ఒప్పందం కలిగి ఉన్నప్పటికీ అమెరికా, యూరోపియన్, ఆంక్షలతో దీన్ని ముందే రద్దు చేసుకోవాల్సి వచ్చింది. భారతదేశం రష్యా నుంచి రోజుకు 17-18 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుం డగా.. ఇందులో దాదాపు సగం రిలయన్స్ సంస్థ ఒక్కటే కొనుగోలు చేస్తోంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# సాహితీ నెలరేడు 'పున్నమి'

తెలంగాణలో సాంస్కృతిక పునరుజ్జీవం కోసం, తెలుగు భాషా వికాసం కోసం 92 ఏళ్ళుగా కృషిచేస్తున్న సాహిత్య సంస్థ 'సాహితీ మేఖల'. ఈ సంస్థను కవిరత్న అంబటిపూడి వెంకటరత్నం శాస్త్రి నల్లగొండ జిల్లా చండూరులో 1934లో స్థాపించి తెలుగు జాతికి వెలుగు బాటగా నిలిచారు. మరుగున పడిన ఈ సంస్థ కార్యభారాన్ని తన భుజస్కందాలపై వేసుకొని నాటి నుండి నేటి వరకు సాహితీ మేఖల కీర్తిని, ఖ్యాతిని దశ దిశలకు వ్యాపింపజేసినవారు చండూరు ప్రాంతానికి చెందిన పున్న అంజయ్య. 1982 నుండి నేటి వరకు ఈ సంస్థకు ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ పుస్తక ప్రచురణలు, సాహిత్య సభలను, కవి సమ్మేళనాలను నిర్వహిస్తున్నారు.

సాహితీ రంగంలో అతడొక పరిమళ పుష్పం. పత్రికారంగంలోనూ అతడు చెయ్యని సాహసం లేదు. పుట్టింది నిరుపేద చేనేత కుటుంబంలో అయినా అభిరుచి మాత్రం విడువలేదు. నిరంతర దీక్షా పట్టుదల అతని విజయానికి సోపానాలయ్యాయి. ఎన్ని విమర్శలు పొగడ్తలు వచ్చినా అతడు పొంగిపోలేదు. కృంగనూలేదు. అందుకే పత్రికారంగంలోనూ సాహితీ రంగంలోను తనదంటూ ఒక శైలిని ఏర్పరచుకున్నాడు. పాఠశాల నుండి కళాశాల స్థాయి వరకు తెలుగు అధ్యాపక వృత్తిలో కొనసాగుతూనే పాత్రికేయరంగంలో స్థిరపడినాడు. 1982 నుండి సాహితీ మేఖల పేరుతో లిఖిత మాసపత్రికను ప్రారంభించి ఆ తర్వాత పూర్తిస్థాయి సాహిత్య మాసపత్రికగా ఒక దశాబ్దకాలంపాటు నడిపారు.

నేడు గొప్ప తెలుగు కవి, రచయిత, విప్లవ గాయకుడు, ప్రజా సాహిత్యవేత్త శ్రీ శ్రీకాంత్ రెడ్డి 'సినారె' గారి 93వ జయంతి. 1932 నవంబరు 23న వరంగల్ జిల్లా జనగామలో జన్మించిన ఈ మహా కవి.. తన 70 ఏళ్ల సాహితీ ప్రస్థానంలో తెలుగు కవిత్వానికి కొత్త భాష, కొత్త ఊపిరి, కొత్త దిశను ఇచ్చారు.

సినారె అంటే ఆధునిక తెలుగు కవిత్వంలో ఒక యుగపురుషుడు. శ్రీశ్రీ, దాశరథి, ఆరుద్ర, త్రిపురనేని గోపీచంద్ తర్వాత తెలుగు కవిత్వాన్ని పూర్తిగా మార్చేసిన కవుల్లో సినారె ముందు వరుసలో నిలిచారు. ఆయన "మా భూమి", "చెట్టు-నీడ", "గుండెకాయ", "నా బతుకు నా బాణీ", "కాలం-కాటుక" వంటి కవితా సంకలనాలు తెలుగు సాహిత్యంలో మైలురాళ్లుగా నిలిచాయి.

తెలంగాణలో జాగృతి కలిగించిన నీలగిరి పత్రికా సంపాదకులైన షబ్నవీసు వేంకటరామ నరసింహారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా 1996 లో నీలగిరి పత్రికను పునఃప్రారంభించి కొంతకాలం నడిపారు. ఆ తర్వాత కృష్ణా పత్రికకు జిల్లా స్టాఫర్‌గా బ్యూరో ఇన్‌చార్జ్‌గా పనిచేసి పత్రికారంగంలో నిలదొక్కుకున్నారు.

పున్నమి కలం పేరుతో ఇప్పటి వరకు 50కి పైగా పుస్తకాలను వెలువరించి నల్లగొండ జిల్లాలోనే ప్రముఖ కవిగా రచయితగా గుర్తింపు పొందారు.



సురవరం ప్రతాపరెడ్డి వెలువరించిన గోలకొండ కవుల సంచిక మాదిరిగా 1990లో నీలగిరి కవుల సంచికను వెలువరించి నల్లగొండ జిల్లాకు సాహిత్య రంగంతోపాటు చారిత్రక పరంగా ఎంతో పేరుందని నిరూపించాడు. నీలగిరి కవుల సంచిక గురించి గ్రూప్ - 4, గ్రూప్ - 1 పరీక్షా పత్రాలలో ఒక ప్రశ్న రావడంతో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కవికి బాగా గుర్తింపు వచ్చింది. ఇదే స్ఫూర్తితో నీలగిరి కవుల చరిత్ర పేరుతో రెండు సంపుటాలను వెలువరించి నల్లగొండ గుండెచప్పుళ్ళను ఎలుగెత్తిచాటారు.

నల్లగొండ జిల్లా చారిత్రక రాజకీయ సాహిత్య సాంస్కృతిక అంశాలను వివరిస్తూ నల్లగొండ కవులు చల్లగుండ అనే మకుటంతో శతక పద్యాలను రాశారు. నల్లగొండ జిల్లాలో శతక కవులు ఒక పరిశీలన అనే అంశంపై తెలుగు విశ్వవిద్యాలయం బొమ్మూరులో పరిశోధన చేసిన వీరు విశ్వరూప విమలచరిత పున్నమి వెలుగులు పున్నా శతకాలను కూడా రాసి శతక రచనలో మేటి అనిపించుకున్నారు.

అంతరించి పోతున్న చేనేత వృత్తిపై ఆవేదనతో రాసిన ఆకలి చావు అనే కవిత తెలంగాణ సోయిలో అచ్చయి పేరు ప్రఖ్యాతులను తెచ్చి పెట్టింది.

తరతరాల వృత్తిని నమ్ముకున్న పాపానికి
బతుకంతా అతుకులమయమే
మూరెడు బట్ట నేసినా
జానెడు పొట్ట నిండని దౌర్భాగ్యం
పగలంతా పట్టు పుట్టాల్ నేసినా పస్తులు
అస్తిపంజరాలే వాళ్ల ఆస్తిపాస్తులు
కాయలు గాచిన చేతుల్లో
కష్టాలు, తిష్ట వేసుక్కూర్చుంటాయ్
ఇనుప గజ్జెల తల్లి వానిల్లు ఇల్లాలు పిల్లల్ని
గుత్త చేసుకుని పెత్తనం చెలాయిస్తుంది
ఆకలి రోగాలు రొప్పులు అప్పులు
అనుక్షణం రాబందుల్లా పీక్కుతింటాయ్
గుప్పెడు వసంతం కోసం
చెట్టు ఆకుల్ని రాల్చుకున్నట్లు
తమ కళల సర్వస్వాన్నర్పించి
కలల అంచుల్లో వేళ్ళాడుతుంటారు
నిత్యం మృత్యు గీతాల్నాలపిస్తూ
అక్కడ శవాలుగ బ్రతుకులీడుస్తున్నారు

ప్రపంచ మానవాళినే గడ గడ లాడించిన కరోనా మహమ్మారి నేపథ్యంలో కాలం పేరుతో కవితా సంపుటిని వెలువరించి కవిగా నిద్రాణమై వున్న సమాజాన్ని మేల్కొలిపి కర్తవ్యోన్ముఖులుగా చేయడానికి చైతన్యపరచడానికి దోహదపడ్డారు.

సాహిత్య సాంస్కృతిక కళారంగాలకు వెన్ను దన్నుగా ఉండి ఉద్యమాలకు కేంద్ర బింధువుగా నిలిచిన నల్గొండను కీర్తిస్తూ మొత్తం 58 కవులు రచించిన కవితలు పద్యాలు గేయాలతో మన నల్లగొండ పేరిట సంకలనంగా తెచ్చారు.

నల్లగొండ నుండి వెలువడిన ప్రజాపోరు సాయంకాల దినపత్రికలో ప్రజాభేరి శీర్షికన సుమారు వెయ్యి రన్నింగ్ కామెంటరీలను రాసి పాఠకుల నుండి విశేషాదరణ పొందారు. అదే విదంగా చండూరు మండలం అంగడిపేట గ్రామానికి చెందిన ఒక యదార్ధ వ్యదార్ధ గాథను ఇతి వృత్తంగా చేసుకొని ప్రజాపోరులో 48 వారాలు సీరియల్‌గా వచ్చిన మరో మౌనపోరాటం నవల కూడా పాఠకుల నుండే కాకుండా దర్శకరత్న దాసరి ప్రశంసలందుకుంది.

ఇవేకాకుండా కథావళి (కథల సంపుటి) వ్యాసావళి (వ్యాసాల సంపుటి ) నల్లగొండ నానీలు, చేనేత నానీలు, గీతావళి, తెలుగు తల్లి, తెలంగాణ తల్లి, తెలుగు వెలుగు, పున్నమి రన్నింగ్ కామెంటరీ సాహితీ కుసుమాలు ప్రతిభావంతుడు డా॥ ఎం ప్రభాకర్ రెడ్డి వంటి విలువైన రచనలతో సాహిత్య సృజన చేశారు.


ఈ విధంగా నల్లగొండ జిల్లాలో కవిగా రచయితగా పరిశోధకుడుగా పత్రికా సంపాదకుడుగా సాహిత్య సేవలందిస్తూ నేటి యువకులకు స్ఫూర్తిగా నిలుస్తున్న సాహితీ కృషీవలుడు పున్నమి.



డా॥ తిరునగరి శ్రీనివాస్
సెల్: 9441464764

### వైరుధ్యం కంటే సంబంధం

# ప్రాథమికం



గ్రహించే సామర్థ్యంలో వ్యత్యాసాన్ని చూపుతుంది. గోడలు కూడా పాఠాన్ని "వింటాయి", కానీ వారికి మార్కులు రావు. వాస్తవానికి, ఇవి వైరుధ్యాలు కావుబీ అవి పరస్పరం పూరకంగా ఉంటాయి - ఒకే ప్రక్రియ యొక్క రెండు దశలు. జ్ఞానం యొక్క పుట్టుక మరియు అభివృద్ధి అనేక దశలు మరియు అనేక స్థాయిల గుండా వెళుతుంది. లెనిన్ ఈ దశలలో కొన్నింటిని "అనుభవవాదం" అని పిలిచాడు మరియు వాటి పరిమితులను తన పుస్తకం "ఎంపిరియో క్రిటిసిజం అండ్ మెటీరియలిజం అండ్ మెటీరియలిజం" (అతని సేకరించిన రచనల వాల్యూమ్ 14)లో విమర్శించాడు.

**వైరుధ్యం కంటే సంబంధం చాలా ప్రాథమికమైనది**

లెనిన్ జీవితంలో తరువాతి కాలంలో మరింత లోతుగా అధ్యయనం చేశాడు. ఆ అధునాతన అవగాహన అతని ఫిలాసఫికల్ నోట్బుక్స్ (అతని సేకరించిన రచనల వాల్యూమ్ 38)లో నమోదు చేయబడింది.

నేను మావో రాసిన "ఆన్ కాంట్రాడిక్షన్" మరియు "ఆన్ ప్రాక్టీస్" వ్యాసాలను కనీసం యాభై సార్లు చదివాను, లెనిన్ రాసిన 14 మరియు 38 సంపుటాలను మళ్ళీ మళ్ళీ చదివాను. వాటి మధ్య తేడాలు ఉన్నాయని అర్థం చేసుకోవడానికి సమయం పట్టింది మరియు వాటిని పరిష్కరించడానికి నేను మళ్ళీ మళ్ళీ చదువుతూనే ఉన్నాను.

**చివరికి నేను గ్రహించాను:** వైరుధ్యం మరియు వ్యతిరేకతల ఐక్యత సంబంధంలో మాత్రమే సాధ్యమవుతాయి. అందువల్ల, లెనిన్ సంబంధం (సంబంధం) ప్రాథమికమని ప్రకటించాడు. అందుకే, తరగతి దృక్కోణం నుండి, లెనిన్ జాతీయత ప్రశ్నను మరియు స్త్రీ ప్రశ్నను మొత్తం పోరాటానికి అనుసంధానించాడు - అతను వారితో సంబంధాన్ని ఏర్పరచుకుని వాటిని పరిష్కరించడంపై దృష్టి పెట్టాడు. అందువలన, అనేక ప్రవాహాలు తరగతి స్పృహలో విలీనం కావడం ప్రారంభించాయి.

ఆ విధంగా, తరగతి చైతన్యంలో ఏమి విలీనం చేయబడింది

కాలక్రమేణా, అసలు తరగతి దృక్పథం మరియు తరగతి తత్వశాస్త్రం (జ్ఞానం యొక్క మొదటి సిద్ధాంతం) తో పాటు, ఈ క్రింది అంశాలు క్రమంగా జోడించబడ్డాయి మరియు పరిపూరక అంశాలుగా అనుసంధానించబడ్డాయి:

ప్రధాన వైరుధ్యాలు
ద్వితీయ వైరుధ్యాలు
జాతీయత ప్రశ్న
జాతీయ బూర్జువా ప్రశ్న
మైనారిటీ సమస్యలు
స్త్రీల ప్రశ్నలు మరియు లింగ వివక్షత
అస్తిత్వవాద తత్వాలు
కుల వ్యవస్థ మరియు కుల వివక్షత ప్రశ్న
ప్రాంతీయ అసమానతలు
దేశాల మధ్య అసమానతలు
స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు
అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందని దేశాల మధ్య అసమానతలు
సబ్బాల్టర్న్ సిద్ధాంతాలు
... మరియు మరిన్ని.

వివిధ ఆలోచనాపరులు మరియు ఉద్యమాలు వీటిని సరిగ్గా క్రమబద్ధీకరించడానికి మరియు జ్ఞాన సిద్ధాంతంలోకి అనుసంధానించడానికి వివిధ మార్గాల్లో ప్రయత్నించాయి. కొందరు నిర్మాణవాదం, స్త్రీవాదం, సబ్బాల్టర్న్ అధ్యయనాలు, గ్రామ్స్కి ప్రేరేపిత సిద్ధాంతాలు, రోజా లక్సెంబర్గ్, జార్జ్ లుకాచ్లు, పౌర సమాజ సిద్ధాంతాలు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు, కారంచేడు పోరాటం, అంబేద్కరిజం, కాన్షీరామ్ ఉద్యమం, ౹ాజ/౹ాలకు మరియు తరువాత, శాసనసభలలో దీజలకు రిజర్వేషన్ల డిమాండ్లు మొదలైన వాటిని ప్రారంభించారు.

**మాండలిక చలన తత్వశాస్త్రం యొక్క విస్తరించిన పునాది**

నేను వీటన్నింటినీ ఒకే "అంతర్ సంబంధ" చట్రంలోకి తీసుకువచ్చాను. 1985-86లో నా అఖిల భారత పర్యటనల సమయంలో, నేను అనేక సిద్ధాంతాలు మరియు అభ్యాసాలను నిశితంగా గమనించాను, వాటిని ఏకీకృతం చేసాను మరియు "గతి తర్క తత్వ దర్శన భూమిక" (మాండలిక తత్వశాస్త్రం యొక్క ప్రాథమిక చట్రం) అనే పుస్తకాన్ని రాశాను. ఇది 1987లో వ్రాయబడింది, 1990లో తెలుగు జర్నల్ దళిత్ వాయిస్లో సీరియల్గా ప్రచురించబడింది మరియు 1991లో ఒక పుస్తకంగా (మొదటి ఎడిషన్) ప్రచురించబడింది.

పైన పేర్కొన్న పది అంశాలకు, నేను సౌందర్యశాస్త్రం (యూరి బోరెవ్ రచన నుండి తీసుకోబడింది) మరియు సాహిత్య జ్ఞానం/అలంకర శాస్త్ర సిద్ధాంతాన్ని జోడించాను. ఆ విధంగా "గతి తర్క తత్వ దర్శన భూమిక" అనే పూర్తి జ్ఞానశాస్త్ర గ్రంథం పుట్టింది. అందులో, తరగతి, కులం, జాతీయ పెట్టుబడిదారులు, లింగం, జాతీయత, అనుభవ జ్ఞానం మొదలైన వాటిని అర్థం చేసుకోవడానికి సహాయపడే ఉదాహరణలుగా మాత్రమే ఇవ్వబడ్డాయి - అవి సిద్ధాంతం కాదు.

ఒక సూత్రాన్ని వివరించినప్పుడు, ఆ ఉదాహరణ ఒక ఉదాహరణగా మారు తుంది ఆ ఉదాహరణ సూత్రం కాదు. ఆ ఉదాహరణ తప్పు అయినప్పటికీ, ఆ సూత్రం మారదు. చాలా మంది సూత్రాన్ని చర్చించే బదులు, ఆ ఉదాహరణలపై దాడి చేసి, ఆ సూత్రాన్నే ఓడించామని ఊహించుకుంటారు. అందుకే లెనిన్ అన్ని ఉదాహరణలు వికలాంగులు అని అన్నాడు.

**లెనిన్ మరియు మావో మధ్య సైద్ధాంతిక ఘర్షణ**


మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, మావో, ఇతరులు తరగతి మరియు తరగ తి వైరుధ్యాలకు ప్రాధాన్యత ఇచ్చారు. ఆ పునాది నుండి మాండలిక భౌతికవాదం మరియు చారిత్రక భౌతికవాదం ఉద్భవించాయి. లెనిన్, అనేక తత్వాలను తీవ్రంగా అధ్యయనం చేయడం ద్వారా, వైరుధ్యం కంటే సంబంధం (సంబంధం) చాలా ప్రాథమికమైనదని ప్రకటించే దశకు చేరుకున్నాడు. ఇది అతని కలెక్టెడ్ వర్క్స్ (ది ఫిలాసఫికల్ నోట్బుక్స్) వాల్యూమ్ 38లో స్పష్టంగా కనిపిస్తుంది. అయినప్పటికీ రష్యన్ జ్ఞానమీమాంస లెనిన్ సంపుటి 14 (భౌతికవాదం మరియు అనుభవ విమర్శ) వద్ద ఆగిపోయింది. చైనీస్/మావోయిస్ట్ జ్ఞానమీమాంస "విరుద్ధతపై" మరియు "ఆచరణపై" వద్ద ఆగిపోయింది. పైన జాబితా చేయబడిన పది సమస్యలు ఉద్యమాలు, ఆచరణ, అనుభవం మరియు చారిత్రక పురోగతిలో ఉద్భవించాయి. సైమన్ డి బ్యూవోయిర్ తన పుస్తకం ది సెకండ్ సెక్స్లో, చారిత్రక భౌతికవాదం మరియు మూలధనం, శ్రమశక్తి మరియు మిగులు విలువ సిద్ధాంతాలు మహిళల సహకారాన్ని పూర్తిగా విస్మరించాయని, తద్వారా వాటిని అసంపూర్ణంగా మరియు సగం సత్యాలుగా మార్చాయని ఎత్తి చూపారు. అయినప్పటికీ, చాలా మంది మార్క్సిస్టులు పాత అవగాహనకే పరిమితమయ్యారు.

"మనమే ఈ కార్యక్రమాన్ని స్థాపించుకున్నాము"

1992లో భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్లో (అనేక స్రవంతుల విలీనం ద్వారా ఏర్పడిన) దళిత, ఓబీసీ, ఎస్టీ, మైనారిటీల రచయితలు, కళాకారులు మరియు మేధావుల ఐక్య వేదిక పైన పేర్కొన్న అన్ని అంశాలను ఒకే వాక్య కార్యక్రమంలో సంగ్రహించింది:

"ఇది సామాజిక, సాహిత్య, సాంస్కృతిక మరియు కళాత్మక రంగాలలో స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం, ఆత్మగౌరవం, సమానత్వ సమా జ నిర్మాణం కోసం పనిచేస్తుంది - వర్ణం, తరగతి, కులం, లింగం, జాతీయత, మతం, ప్రాంతం, దేశం మరియు భాష ఆధారంగా అన్ని రకాల వివక్ష మరియు అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుతోంది."

మహారాష్ట్రలో జూవీని విడిచిపెట్టి సత్య శోధక్ కమ్యూనిస్ట్ పార్టీని స్థాపించిన శరద్ పాటిల్, సాంగ్లి (మహారాష్ట్ర), విజయవాడ మరియు శ్రీశైలంలో జరిగిన చర్చలలో మాతో విభేదించారు. ఆయన తన పార్టీ కార్యక్రమంలో "వర్గం" అనే పదాన్ని "కులం"తో భర్తీ చేసి, తన పార్టీ మహాత్మా జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ దీ= అంబేద్కర్ సిద్ధాంతాల వెలుగులో పనిచేస్తుందని ప్రకటించారు. ఇతర కోణాలను చేర్చడానికి ఆయన నిరాకరించారు. దీని కారణంగా, మాకు మరియు అతని సమూహానికి మధ్య ఐక్య చర్య కార్యరూపం దాల్చలేదు. అయితే, ఆయన బుద్ధుడు మరియు బౌద్ధ తర్కాన్ని సౌందర్యశాస్త్రం, జ్ఞానశాస్త్రం రెండింటిలోనూ చేర్చారు. ఈ అంశాలపై ఆయన రాసిన ముఖ్యమైన వ్యాసాలలో ఒకదాన్ని నేను అనువదించి, నేను సవరించి ప్రచురించిన "గతి తర్కం, మార్క్సిజం, అంబేద్కరిజం" పుస్తకంలో చేర్చాను. ఈ పుస్తకంలో ప్రొఫెసర్ కెఎస్ చలం (మాజీ వైస్ ఛాన్సలర్), ప్రొఫెసర్ డాక్టర్ చక్రధర్ రావు మరియు డాక్టర్ కంచ ఐలయ్య ముందు మాటలు ఉన్నాయి. అదే సంపుటిలో పల్లం కుమారస్వామి అనే యువకుడు "తత్వశాస్త్రం లో మార్క్సిజం ఆధిపత్యం పడగొట్టబడాలి" అనే శీర్షికతో రాసిన లేఖ కూడా ఉంది.





- బి ఎస్ రాములు
సామాజిక తత్వ వేత్త
ఫో: 8331966987

తరువాయి సంచికలో..

### కులం.. మతం.. ఓటు బ్యాంకు..

# ప్రజాస్వామ్యానికి ముప్పు గంటిక!





భారత ప్రజాస్వామ్యం ఇప్పుడు తన 75 ఏళ్ల ప్రయాణంలో అత్యంత ప్రమాదకరమైన, అత్యంత సూక్ష్మమైన మలుపు తిరుగుతోంది. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయ పార్టీల ప్రచారం, మేనిఫెస్టోలు, సభలు, సోషల్ మీడియా పోస్టులు, టీవీ డిబేట్లు, వాట్సాప్ గ్రూపులు %-% ఇవన్నీ ఒకే గీతలో పరుగులు తీస్తున్నాయి: కులం, మతం, ఓటు బ్యాంకు. అభివృద్ధి, ఉపాధి, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువత భవిష్యత్తు, ఆర్థిక సమానత్వం, పరిపాలనా పారదర్శకత, పర్యావరణం, డిజిటల్ భారతం %-% ఈ అంశాలు రాజకీయ వేదికలపై దాదాపు అదృశ్యమవుతున్నాయి. బదులుగా ఏ కులానికి ఎన్ని సీట్లు, ఏ మతానికి ఎన్ని హామీలు, ఏ గుత్తికి ఎంత ప్రాధాన్యత, ఏ ఉపకులాన్ని ఎలా ఆకర్షించాలి అనే లెక్కలు రాజకీయ కార్యాలయాల్లో రాత్రింబవళ్లు జరుగుతున్నాయి. ఇది ఒక రెండు రాష్ట్రాల సమస్య కాదు.. జమ్మూ-కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, గుజరాత్ నుంచి అస్సాం వరకు, హిమాచల్ నుంచి కేరళ వరకు దేశవ్యాప్తంగా వ్యాపించిన ఆందోళనకర పోకడ.

**గణాంకాలే రాజకీయ దిక్సూచి**

2011 జనాభా లెక్కల ప్రకారం భారత జనాభాలో 79.8 శాతం హిందువులు, 14.2 శాతం ముస్లింలు, 2.3 శాతం క్రైస్తవులు, 1.7 శాతం సిక్కులు, 0.7 శాతం బౌద్ధులు, 0.4 శాతం జైనులు ఉన్నారు. కులాల పరంగా 16.6 శాతం ఎస్సీ, 8.6 శాతం ఎస్టీ, 40-42 శాతం ఓబీసీలు, మిగిలినవి జనరల్ వర్గాలు. ఈ గణాంకాలు ఇప్పుడు రాజకీయ పార్టీల ఎన్నికల యంత్రాన్ని పూర్తిగా నడిపిస్తున్నాయి. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో యాదవ్ (10-11%), జాటవ్ (12%), బ్రాహ్మణ (10-11%), రాజ్‌పుత్ (8-9%), కుర్మీ, లోధ్, నిషాద్, పాస్వాన్, మౌర్య.. బిహార్‌లో యాదవ్ (14%), రాజ్‌పుత్ (5%), భూమిహార్, ఈబీసీ (30%కుపైగా).. మహారాష్ట్రలో మరాఠా (30%), ఒబీసీ ఉపకులాలు.. ఆంధ్ర-తెలంగాణలో రెడ్డి (6-7%), కాపు-బలిజ (15%), కమ్మ (5%), వెలమ (8%), బీసీల్లో యాదవ, గౌడ, ముదిరాజ్, గౌండ్ల, సేతబలిజ.. కర్ణాటకలో వొక్కలిగ (11-12%), లింగాయత్ (16-17%), కురుబ (7-8%).. తమిళనాడులో థెవర్ (8%), వన్నియర్ (12-13%), గౌండర్ (9-10%).. కేరళలో ఈఝువ (22%), నాయర్, క్రైస్తవులు.. ఈ గణాంకాలే టికెట్ పంపిణీ, మంత్రి పదవులు, పార్టీ పదవులు, కూటమి ఒడంబడికలు నిర్ణయిస్తున్నాయి. యోగ్యత, సత్తా, పనితీరు, దార్శనికత, దేశభక్తి.. ఇవన్నీ రెండవ, మూడవ స్థానాలకు పడిపోయాయి.

**ఓటర్ మనసులో కులం-మతం ముద్ర**

ఓటర్ కూడా ఇప్పుడు "మా కులం వాడు గెలవాలి" అని ఆలోచిస్తున్నాడు. "మా మతం వాడు గెలిస్తేనే మనకు భద్రత" అని భావిస్తున్నాడు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో 80 సీట్లలో 72 స్థానాల్లో కుల-మత గణాంకాలే ఫలితాన్ని నిర్ణయించాయి. రామమందిరం ఉన్న ఫైజాబాద్ సీటు కూడా ఈ గణితం బారిన పడింది. బిహార్‌లో సీఏఏ, ఎన్ఆర్సీ, ట్రిపుల్ తలాక్, యూసీసీ వంటి అంశాలు మత ధ్రువీకరణను పెంచి ఓట్లను ఒక్కడే పార్టీకి తిప్పాయి. మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్ డిమాండ్ రాజకీయాలను గందరగోళం చేసింది. దక్షిణాది రాష్ట్రాల్లో కుల గణాంకాలు ఇంకా బలంగా ఆడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఒక కులం 12 శాతం ఉంటే.. ఆ కులానికే 30-35 అసెంబ్లీ సీట్లు, 6-8 ఎంపీ సీట్లు కేటాయిస్తున్నారు. తెలంగాణలో రెడ్డి-వెలమ బ్యాలెన్స్, బీసీ ఉపకులాల లెక్కలు ఎన్నికల ఫలితాలను నిర్ణయిస్తున్నాయి. కర్ణాటకలో వొక్కలిగ-లింగాయత్ బ్యాలెన్స్ ఎప్పుడూ కీలకం. ఇది ప్రజాస్వామ్యానికి పునాది అయిన "సమాన అవకాశాలు" సిద్ధాంతాన్ని దెబ్బతీస్తోంది.

**భవిష్యత్తుకు గంటిక.. గంటిక..**

ఈ ధోరణి కొనసాగితే రేపటి భారత రాజకీయాలు రెండు ధ్రువాల మధ్య చిక్కుకుంటాయి: ఒక ధ్రువం మతం చుట్టూ తిరుగుతుంది.. మరో ధ్రువం కుల గణాంకాల చుట్టూ. ఈ రెండింటి మధ్య మధ్యతరగతి, పేదలు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు.. వీరి అసలు సమస్యలు మరుగున పడిపోతాయి. దేశంలో సామాజిక ఉద్రిక్తతలు పెరిగి.. పరస్పర అసహనం పెరిగి.. ఒక కులం మరో కులాన్ని, ఒక మతం మరో మతాన్ని శత్రువుగా చూసే పరిస్థితి వస్తుంది. ఇప్పటికే ఉత్తర భారతంలో గ్రామీణ ప్రాంతాల్లో కుల ఆధిపత్య పోరాటాలు, భూవివాదాలు, ఆస్తి ఘర్షణలు, మత ఘర్షణలు పెరిగాయి. దక్షిణాదిలో కుల సంఘాల మధ్య రాజకీయ పోటీ రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఈ రెండూ కలిసి ఒక రోజు దేశాన్ని అంతర్యుద్ధ స్థితిలోకి నెట్టే ప్రమాదం ఉంది. అంతేకాదు, ఆర్థిక ప్రగతి, సాంకేతిక అభివృద్ధి, అంతర్జాతీయ పోటీలో భారత్ వెనుకబడిపోతుంది.

**మార్గం ఉంది.. మార్పు సాధ్యమే**

అయితే ఇది మార్చలేని విధి కాదు. భారత ప్రజాస్వామ్యానికి గొప్ప బలం దాని వైవిధ్యం, దాని రాజ్యాంగం, దాని సంస్కృతి, దాని 65 శాతం యువ జనాభా, దాని 140 కోట్ల మంది ప్రజలు. రాజకీయ పార్టీలు ఈ గుర్తింపు రాజకీయాల నుంచి బయటకు రావాలి. అభివృద్ధి, ఉపాధి, విద్య, ఆరోగ్యం, ఆర్థిక సమానత్వం, మహిళా సాధికారత, పర్యావరణం, డిజిటల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర భారత్ - ఇవే ప్రధాన అజెండా కావాలి. ఓటర్లు కూడా తమ ఓటు విలువను కులం-మతం ప్రిజం ద్వారా కాకుండా.. భవిష్యత్ తరాల ప్రయోజనాల దృష్టితో చూడాలి. విద్యావ్యవస్థలో సామాజిక సమీకరణ, సమానత్వం, రాజ్యాంగ విలువలు, శాంతి-సౌభ్రాతృత్వం గురించి బోధన పెంచాలి. మీడియా కూడా కుల-మత గొడవలను ప్రచురించడం కంటే.. అభివృద్ధి, సామరస్యం, యువత ఆశయాల గురించి చర్చలు జరపాలి. సామాజిక సంస్థలు, ఎన్జీవోలు, యువత, విద్యార్థులు, మేధావులు, మహిళా సంఘాలు, రైతు సంఘాలు.. అందరూ కలిసి ఈ గుర్తింపు రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలి.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం భారతదేశం. ఈ ప్రజాస్వామ్యాన్ని స్థాపించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, మహాత్మా గాంధీ, రాజేంద్ర ప్రసాద్, మౌలానా ఆజాద్, సరోజినీ నాయుడు, లాలా లజపత్ రాయ్, సుభాష్ చంద్ర బోస్ వంటి మహానుభావులు ఊహించినది సమాన హక్కులు, సమాన అవకాశాలు, శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వం, ఐక్యత, సామాజిక న్యాయం. ఆ ఆశయాలను కాపాడుకోవడం ఇప్పుడు మనందరి బాధ్యత. కులం-మతం రాజకీయాల గుండెల్లో చిక్కుకున్న ప్రజాస్వామ్యాన్ని మళ్లీ అభివృద్ధి, న్యాయం, సమానత్వం, సామరస్యం, ఐక్యత బాటలో నడిపించే బాధ్యత.. రాజకీయ నాయకులు, ఓటర్లు, మీడియా, విద్యావేత్తలు, యువత, మహిళలు, రైతులు, కార్మికులు, సమాజం మొత్తం కలిసి చేపట్టాలి. లేకపోతే.. ఈ గంటిక గంటిక మోగుతున్న హెచ్చరికలు ఒక రోజు పెను ప్రమాదంగా మారతాయి. ఆ రోజు రాకముందే మేలుకోవాలి.. మారాలి.. మార్చాలి.. మన ప్రజాస్వామ్యాన్ని మళ్లీ గాడిలో పెట్టాలి.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఆందోల్ డివిజన్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ
- మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 23 (జనం సాక్షి) :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా ఆందోల్ డివిజన్‌లోని సంగుపేట్ లక్ష్మీదేవి గార్డెన్‌లో ఇందిరా మహిళా శక్తి, మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. కోలాటాలతో మహిళలు స్వాగతం పలకగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన, తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆందోల్, పుల్కల్, వట్పల్లి, చౌటుకూరు మండలాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిరిసిల్ల చేనేత కేంద్రంలో తయారైన నాణ్యమైన చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం పక్షాన ప్రతి ఆడబిడ్డకు అందిస్తున్న ఇందిరమ్మ చీర మహిళా ఐక్యతకు ప్రతీక. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఉక్కు మహిళ ఇందిరమ్మ పేదవర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు ప్రవేశపెట్టింది. మహిళా సంఘాలు ఐక్యంగా ఉంటే ఆర్థిక ప్రగతి సాధ్యమౌతుంది అని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళను కొత్త సంఘాల్లో సభ్యులుగా చేర్చి, కొత్త సంఘాల ఏర్పాటుకు సమైక్య సభ్యులు సహకరించాలని సూచించారు. తెల్ల రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 16,164 స్వయం సహాయక సంఘాలు, 1,65,467 మహిళా సభ్యులతో సత్ఫలితాలు అందిస్తున్నాయన్నారు.

**అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు..**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు - 613, నైపుణ్య శిక్షణలు - 412 మహిళలు, ఉల్లాస్ విద్యా కార్యక్రమం - 59,299 మహిళలు, నమో డ్రోన్ డిడి డ్రోన్ శిక్షణ - 44 మహిళలు,ఇందిరమ్మ ఇండ్లు పథకంలో పురోగతి,14,567 మంది సభ్యులకు రూ. 100.27 కోట్లు మంజూరుచేశారు.ప్రతి మంగళవారం నిర్వహించే ఎం సి హెచ్ , జి జి హెచ్ సేవల ద్వారా 649 మహిళలు సేవలు పొందారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ సూర్యారావు, ఆర్డీవో పాండు, ఏపీవోలు, జిల్లా కోశాధికారి మీనా, జిల్లా సమైక్య సంఘ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఐపీబీఎల్-2025 కోసం హైదరాబాద్ రాయల్స్ జట్టు ప్రకటన



**ఖైరతాబాద్, నవంబర్ 23 (జనం సాక్షి) :** ఇండియన్ పికిల్‌బాల్ లీగ్(ఐబీపీఎల్-2025) సీజన్ కోసం హైదరాబాద్ రాయల్స్ తమ జట్టును ఆదివారం టైమ్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వినీత్ జైన్ ప్రకటించారు. బెన్ న్యూవెల్(సూపర్ స్టార్ మేల్ఇం టర్నేషనల్), మేగన్ ఫడ్జ్(సూపర్ స్టార్ ఫిమేల్ ఇంటర్నేషనల్), దివ్యాంశు కటారియా(సూ పర్ స్టార్ మేల్ ఇండియన్), స్నేహల్ పాటిల్(సూప ర్ స్టార్ ఫిమేల్ఇండియన్), తేజస్ గులాటీ(రైజింగ్ స్టార్ మేల్), శ్రేయ చక్రవర్తి(రైజింగ్ స్టార్ ఫిమేల్) లను ఎంపిక చేసినట్లు తెలిపారు. టైమ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో, ఇండియన్ పికిల్‌బాల్ అసోసియేష న్ (ఐపీఏ) గుర్తింపుతో జరుగుతున్న ఈ లీగ్ డిసెం బర్ 1 నుంచి 7 వరకు న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలోని కేడీ జాదవ్ ఇండోర్ హాల్‌లో జరగనుందని హైదరాబాద్ రాయల్స్ ప్రెసిడెంట్ ఆదిత్య రామకృష్ణన్ తెలిపారు. ఈ జట్టును ఒపె రామ్ వెంచర్స్ యజమానులు జి.ఆర్.కె.సి.రెడ్డి, అనుభవ్ త్యాగి నడిపిస్తున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప భక్తులకు ముస్లిం సోదరుల అన్నదానం



**కేశంపేట, నవంబర్ 23 (జనం సాక్షి) :** అయ్యప్ప దీక్షను ధరించిన భక్తులకు అన్నదానం చేసి ముస్లిం సోదరులు తమ మతసామరస్యాన్ని చాటుకున్నారు. మండల కేంద్రంలోని ధవళగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో అయ్యప్ప స్వాములకు గ్రామానికి చెందిన ముస్లింలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మతాలు వెరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసినట్టు ముస్లిం సోదరులు తెలిపారు.

# పేదోడి సొంతింటి కళ కాంగ్రెస్‌తోనే సాధ్యం



**శామీర్‌పేట, నవంబర్ 23 (జనం సాక్షి) :** నూతన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు గా తోటకూర వజ్రష్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో శ్రీ విష్ణు శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి బిల్వ పత్రం మొక్కను నాటారు. అనంతరం వేద పండితులచే వేద ఆశీర్వచనం పొందారు. ఆ తరువాత ఉద్దెమర్రి ప్రధాన చౌరస్తా లో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి టపాకాసులు పేల్చి ఎస్సీ కాలనీ వద్ద సుమారు 11 లక్షల ప్రత్యేక నిధులతో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పేద కుటుంబాల సొంతింటి కల నెరవేర్చడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ అన్నారు. ఆదివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ఉద్దెమర్రి గ్రామంలో నక్క శోభ నూతన గృహ ప్రవేశానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్, మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, తదితర నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ.... ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు సొంత గృహం అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో మేడ్చల్ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయం చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరి - ప్రసాద్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్, సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, బస్వారెడ్డి, విష్ణు గౌడ్, బండి జగన్నాథం, మూడు చింతలపల్లి మాజీ వార్డు సభ్యులు ర్యాకల రాజేంద్ర ప్రసాద్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అఖిలేష్ రెడ్డి, ఉద్దెమర్రి గ్రామశాఖ అధ్యక్షులు తుంకి వెంకటేష్, వెంకట్ రెడ్డి, దోసకాయల నర్సింహులు, రాజి రెడ్డి, దుర్గం ప్రవీణ్, నల్ల ప్రభాకర్ రెడ్డి, జె. భాస్కర్, ఎటవలి లక్ష్మణ్, శ్రీనాథ్, ఆకుల మల్లేష్, ఆకుల నర్సింలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'రన్ థాన్-2025'ను నిర్వహించిన ఎక్స్ఎల్ఆర్ఐ




**ఖైరతాబాద్, నవంబర్ 23 (జనం సాక్షి) :** డైమండ్ జూబ్లీవేడుకల్లో భాగంగా, ఎక్స్.ఎల్.ఆర్.ఐ హైదరా బాద్‌లో అతిపెద్ద కార్పొరేట్ రన్నింగ్ ఈవెంట్‌లలో ఒకటైన ఎక్స్ ఎల్ 'రన్ థాన్-2025'ను నిర్వహిం చింది. ఈ పరుగును ఎక్స్.ఎల్.ఆర్.ఐ పూర్వ వి ద్యార్థి(1988 బ్యాచ్), 70కి పైగా అంతర్జాతీయ మారథాన్‌లలో అనుభవజ్ఞుడైన డాక్టర్ హరిహరన్, ఎక్స్.ఎల్.ఆర్.ఐ గ్లోబల్ ప్రెసిడెంట్ రణవీర్ సిన్హా అలుమ్ని అసోసియేషన్ తో కలిసి ప్రారంభించారు. ఈ పరుగు ద్వారా వచ్చే ఆదాయం పేద వ్యక్తుల కోసం ఉచిత విద్యా కార్యక్రమాలకు మద్దతు ఇ స్తుందని అన్నారు.గత సంవత్సరం నుండి దేశ వ్యా ప్తంగా నిర్వహించిన పది రన్ థాన్‌లలో తాము చూసిన అత్యధిక భాగస్వామ్యం ఇదేనని, హైదరా బాద్ రన్నర్ల శక్తిని, ఎక్స్.ఎల్.ఆర్.ఐ అలుమ్ని యొక్క హైదరాబాద్ చాప్టర్ నాయకత్వాన్ని రణ వీర్ సిన్హా ప్రశంసించారు. ఇలాంటి ఈవెంట్స్ ద్వారా కార్పొరేట్, ప్రజా చేరువలో హైదరాబాద్ చాప్టర్ కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూనే ఉందని తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే ప్రభుత్వ సంకల్పం



**తాండూరు, నవంబర్ 23 (జనంసాక్షి) :** మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే ప్రభుత్వం సంకల్పమని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మెన్ రవీందర్ గౌడ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మెన్ రవీందర్ గౌడ్ ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమంలో భాగంగా సంగ్యం కలాన్, మల్కాపూర్, కొత్లాపూర్, గ్రామంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చేర్మెన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉద్దేశించిన అనేక పథకాలను ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తుందని ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించిందని తెలిపారు.గృహ జ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, సొంత ఇల్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇళు మంజూరు చేస్తున్నదని ఆయన వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపికైన మహిళా గ్రూప్ సభ్యులకు ఆ గ్రూపుల ద్వారా రెండు లక్షల రూపాయల మేరకు రుణ సదుపాయం కూడా కల్పిస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే ప్రభుత్వం సంకల్పమన్నారు. అందుకే మహిళలకు ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారుపేరుగా సత్య సాయిబాబా

- కలెక్టర్ కార్యాలయ ఏ.ఓ. భూపాల్ రెడ్డి



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 23 (జనం సాక్షి) :** మానవత్వానికి మారుపేరుగా సత్య సాయి బాబా నిలిచారని ఆయన సేవలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని కలెక్టర్ కార్యాలయ ఏ.ఓ. భూపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం సత్య సాయిబాబా పుట్టినరోజు సందర్భంగా శత జయంతి ఉత్సవాలను ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి ఏఓ భూపాల్ రెడ్డి సత్య సాయిబాబా భక్తులతో కలిసి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించారు. సాయిబాబా చేసిన సేవలను కొనియాడుతూ, కరువు జిల్లాలలో ఏర్పడిన నీటి ఎద్దడిని తీర్చేందుకు ప్రత్యేక పంపులను ఏర్పాటు చేసి తాగు నీటిని అందించిన మహనీయుడన్నారు. ప్రభుత్వం ఎలాగైతే ఉచిత పథకాలను అందిస్తుందో అలాగే భగవాన్ సత్య సాయిబాబా ట్రస్ట్ ద్వారా ఉచితంగా విద్య, వైద్యం ఇతర సేవకార్యక్రమాలు చేస్తున్నరన్నారు. సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు సత్యసాయి బాబా శత జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. అందరినీ ప్రేమించు, అందరినీ సేవించండి నినాదంతో బాబా ప్రపంచవ్యాప్తంగా భక్తులను సేవా భావం వైపు నడిపించారన్నారు. శత జయంతిని పురస్కరించుకొని గత రెండు నెలలుగా అనేక సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలను జిల్లాలోని నలుమూలల నిర్వహించినట్లు చెప్పారు. బాబా ఆశీస్సులతో గద్వాలలో సత్యసాయి విద్యాలయాన్ని ప్రారంభించి విద్యార్థులకు సంస్కారంతో కూడిన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం సాయి భక్తులు కీర్తనలు ఆలపిస్తూ, భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ సాయి ప్రకాష్, సభ్యులు సత్తయ్య గుప్తా, జయ లక్ష్మమ్మ,లత,గీత, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి



**శామీర్‌పేట్, నవంబర్ 23 (జనం సాక్షి) :** తూంకుంట మున్సిపల్ పరిధిలోని హకీంపేట్‌కు చెందిన రాజబోయిన లావణ్య కి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన 60,000 రూపాయల విలువైన చెక్కును లబ్ధిదారురాలి కుటుంబ సభ్యులకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సహాయ పథకాలు నిజంగా అవసరమైన వారికి చేరేలా కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు.

## మహిళాభివృద్ధికి పెద్దపీట



**పాపన్నపేట, నవంబర్ 23 (జనంసాక్షి) :** మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని,కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. ఆదివారం పాపన్నపేట మండల కేంద్రం లోని మహిళా సమైక్య భవనంలో సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన స్వయం సహాయక సంఘం మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు. గ్రామ,మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందన్నారు. రైస్ మిల్లులు,సోలార్ ప్లాంట్లు,క్యాంటీన్లు,పెట్రోల్ బంకుల ఏర్పాటు బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తుందన్నారు.

## మహిళాఅభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి జూపల్లి కృష్ణారావు



**వీపనగండ్ల, నవంబర్ 23 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో ఆదివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు జ్యోతి వెలిగి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి చేయూతనిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య యాదవ్, ఎస్ రవీందర్ రెడ్డి, గోపి, కావలి మహేష్, బొల్లారం సుదర్శన్ రెడ్డి, వల్లభాపురం నారాయణరెడ్డి, బసవరాజు గౌడ్, మహిళ మండలి సమాఖ్య అధ్యక్షురాలు ఎత్తం చిట్టెమ్మ, డిజె శివ, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 466 మందిపై కేసు నమోదు



**శేరిలింగంపల్లి, నవంబర్ 23 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ను నిర్వహించిన సందర్భంగా మొత్తం 424 మందిపై కేసు నమోదు కావడం జరిగింది. శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు సైబరాబాద్ కమిషనరేట్ పరిధి ట్రాఫిక్ విభాగం పోలీసులు ఆయా ప్రాంతాలలో నిర్వహించిన వీకెండ్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 424 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ మేరకు సైబరాబాద్ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం పోలీసు ఉన్నతాధికారులు ఆదివారం వెల్లడించిన వివరాల ప్రకారం...శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భారీగా వాహనదారులు, వ్యక్తులు మద్యం సేవించి పట్టుబడడం జరిగింది. వారాంతపు డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాల నడుపుతున్న వ్యక్తులు భారీగా పట్టుబట్టడం జరిగిందని తెలిపారు. మొత్తం 424 మంది వాహనదారులు, వ్యక్తులు మోతాదుకు మించి మద్యాన్ని సేవించి పట్టుబడగా ఇందులో 300 మంది ద్విచక్ర వాహనాల డ్రైవర్లు, 18 మంది ఆటో రిక్షా డ్రైవర్లు, త్రీ వీలర్ వాహనదారులు కాగా 99 మంది కార్లను, ఇతర ఫోర్ వీలర్ లను నడుపుతున్న డ్రైవర్లు అలాగే 7 మంది హెవీ వెహికల్ లను నడిపిస్తున్న డ్రైవరు ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఇందులో 361 మంది బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ తో పట్టుబడడం జరిగిందని, దీనిని కనిష్టంగా 200 ఎంజి/100 ఎమ్మెల్ నుండి గరిష్టంగా 500 ఎంజి/100 ఎమ్మెల్ గా పరిగణించడం జరుగుతుందన్నారు. ఇక ఇందులో 43 మంది నిందితులు మోతాదు స్థాయిని దాటి మద్యం సేవించడం జరిగిందని, అలాగే 301 ఎంజి/100 ఎమ్మెల్ నుండి 500 ఎంజి/100 ఎమ్మెల్ వరకు మద్యాన్ని సేవించి 20 మంది డ్రైవర్లు పట్టు పడడంపట్ల ట్రాఫిక్ విభాగం పోలీస్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టుబడిన వారందరినీ హైకోర్టు లో ప్రవేశపెట్టగా 358 మంది డిడి కేసులను డిస్పోస్ చేయగా ఇందులో 304 మందికి నగదు పెనాల్టీ ని విధించగా 22 జరిమానా జరిమానా, సామాజిక అవగాహన కార్యక్రమాన్ని శిక్షగా విధించగా, 32 మంది జైలు శిక్షతోపాటు జరిమానా మరియు సామాజిక సేవ కార్యక్రమంలో పాల్గొనడానికి కోర్టు ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. పాలు అవ్వడం జరిగిందన్నారు.

# సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు..!

- సర్పంచుల.."రిజర్వేషన్లు ఖరారు"..!
- న్యాల్‌కల్ జీపీ ఎస్సీ మహిళకు రిజర్వు..!
- 38 జీపీల్లో.."18 జీపీలు మహిళలకు ఖరారు"..!
- ఆశావాహులకు.."ఈ సారీ నిరాసే"..!

**న్యాల్‌కల్, నవంబర్ 23 (జనం సాక్షి) :** రెండున్నర సంవత్సరాలుగా ఎప్పుడెప్పుడా అంటూ.. ఎదురుచూస్తున్న ఆశావాహులకు ఊరట కలిగించే విధంగా ఎన్నికల సంఘం సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎట్టకేలకు గ్రామ పంచాయతీల వారీగా రిజర్వేషన్లను ఖరారు చేసింది. ఆదివారం జహీరాబాద్ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గ్రామ పంచాయతీల వారిగా రిజర్వేషన్లను ఖరారు చేసి జిల్లా ఎన్నికల అధికారులకు నివేదికలను పంపారు. వార్డుల వారీగా న్యాల్ కల్ లోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఉదయం ఎంపీడీఓ షగుప్త ఇఫత్, ఎంపీఓ సౌజన్య, అధికారుల బృందం "డ్రా" పద్ధతిన అధికార, విపక్ష పార్టీల శ్రేణుల సమక్షంలో రిజర్వేషన్లను ఖరారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు నివేదికను సమర్పించారు. సర్పంచు, వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు మహిళలకు 50 శాతంలోపు రిజర్వేషన్ కల్పిస్తూ ఖరారు చేశారు.



### న్యాల్‌కల్ మండలంలో 38 జీపీల్లో 18 జీపీలు మహిళలకు ఖరారు

తెలంగాణ రాష్ట్రంలోనే 38 గ్రామ పంచాయతీలతో అతిపెద్ద మండలం న్యాల్ కల్. 38 గ్రామపంచాయతీల్లో 18 జీపీలను మహిళలకు కేటాయించగా.. మిగిలిన 20 జీపీ లను పురుషులకు కేటాయించారు. మండలంలో 332 వార్డుల గాను 147 మహిళలు, 185 జనరల్ రిజర్వుగా ఖరారు చేశారు. ఎస్సీ మహిళలకు 40, ఎస్సీ జనరల్ 53. బిసి మహిళలకు 28, బీసీ జనరల్ 42. జనరల్ మహిళలకు 78, జనరల్ 88, ఎస్టి మహిళ 1, ఎస్టీ జనరల్ 2 చొప్పున వార్డుల వారిగా రిజర్వేషన్ కల్పిస్తూ "డ్రా" పద్ధతిన ఖరారు చేశారు.

న్యాల్‌కల్ ఎస్సీ మహిళకు రిజర్వ్..

మండల కేంద్రమైన న్యాల్ కల్ గ్రామ పంచాయతీని ఎస్సీ మహిళకు ఖరారైంది. 38 గ్రామ పంచాయతీల్లో.. జనరల్ మహిళలకు 9, బీసీ మహిళలకు 4, జనరల్ రిజర్వ్ 10, ఎస్సీ మహిళ 5, ఎస్సీ జనరల్ 5, బీసీ జనరల్ 5 మేర ఆయా గ్రామపంచాయతీ సర్పంచులగా పోటీ చేసేందుకు రిజర్వేషన్లు ఖరారు చేశారు.

### గ్రామ పంచాయతీల వారీగా రిజర్వేషన్ల ఖరారు ఇలా..

జనరల్ మహిళలు.. అమీరాబాద్, అత్నూర్, డప్పూర్, గణేష్పూర్, మరియం పూర్, మల్గి, మామిడిగి, మెటల్ కుంట, వడ్డీ జీపీలను ఖరారు చేశారు. బీసీ మహిళలుగా.. ముంగి, ముర్తుజాపూర్, రేజింతల్, టేకూర్. జనరల్‌గా.. బసంతపూర్, గుంజేటి, ఇబ్రహీంపూర్, కాకిజనవాడ, ఖలీల్ పూర్, చీకూర్తి, న్యామతాబాద్, రాజోళ, రుక్మాపూర్, శంశల్లాపూర్. ఎస్సీ మహిళలుగా.. న్యాల్ కల్, హుస్సేన్ నగర్, మిర్జాపూర్ (ఎన్), రత్నాపూర్, తాటిపల్లి. ఎస్సీ జనరల్ గా.. కల్బేమల్, హుస్సెల్లి, హుమ్నాపూర్, గంగువార్, చెనిగేపల్లి. బీసీ జనరల్‌గా.. మిర్జాపూర్ (బి), రామతీర్థం చాల్కి, హద్నూర్, రాఘవపూర్ గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లను ఖరారు చేశారు.

### ఆశావాహులకు.."ఈ సారీ నిరాసే"..!

గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎప్పుడు ఎప్పుడు అంటూ.. రెండున్నర సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న.. పలువురు ఆశావాహులకు ఈ సారి సైతం నిరాసే మిగిలింది. మండలంలోని అధికార, విపక్ష, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువతలు రానున్న సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆసక్తిని కనబరిచారు. రిజర్వేషన్లు తమకు అనుకూలంగా వస్తాయని ఆశించిన పలువురు చివరకు నిరాశకే లోనయ్యారు. మండల కేంద్రమైన న్యాల్ కల్, మిర్జాపూర్ (ఎన్), రత్నాపూర్, తాటిపల్లి, హద్దునూర్, గంగువార్, చినిగేపల్లి, ముంగి, రేజింతల్, టేకూర్, తదితర గ్రామాల్లో అధికార, విపక్ష పార్టీ శ్రేణులతో పాటు యువత సర్పంచ్ గా పోటీ చేసేందుకు ఆసక్తిని కనపరిచారు. ఎట్టకేలకు రిజర్వేషన్లు వారికి ప్రతికూలంగా రావడంతో నిరాశకు గురయ్యారు.

## కూతురు మరణం తట్టుకోలేక తల్లి ఆత్మహత్య



**ఝరాసంగం, నవంబర్ 23 (జనం సాక్షి) :** తన కూతురు అనారోగ్యానికి గురై ఆకస్మికంగా మృతి చెందడంతో తీవ్ర మానసిక క్షోభకు గురైన ఓ తల్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఝరాసంగం మండలంలోని ఎల్గోయిలో చోటు చేసుకుంది. ఝరాసంగం ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ ఆదివారం వెల్లడించిన కథనం ప్రకారం...ఎల్గోయి గ్రామానికి చెందిన బోయిని వెంకట్, లావణ్య దంపతుల కూతురు ఐసు (6) గత మూడు సంవత్సరాలుగా నిమోనియా వ్యాధి బారిన పడింది. స్థానికంగా ఉన్న వాటితో పాటు జహీరాబాద్ లోని పలు ఆసుపత్రిలో ఆ చిన్నారికి చికిత్సలు చేయించిన వ్యాధి నయం కాలేదు. దీంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని నీలోఫర్ ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయించారు. అయినా ఆరోగ్య పరిస్థితి మెరుగు పడక అక్కడి ఆసుపత్రిలోనే మృతి చెందగా ఆ చిన్నారి శవాన్ని స్వగ్రామం ఎల్గోయికి తీసుకువచ్చి శనివారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. తన కూతురి మరణాన్ని జీర్ణించుకోలేక తీవ్ర మానసిక క్షోభకు గురైన తల్లి లావణ్య రాత్రి ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తల్లి, కూతురు కొన్ని గంటల వ్యవధిలోనే మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృత్యురాలు భర్త బోయిని వెంకట్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించిన మీదట కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఫింగర్‌ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు



**మక్తల్, నవంబర్ 23 (జనంసాక్షి) :** మక్తల్ మండల కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు. ఆదివారం మక్తల్ బస్టాండు ప్రధాన చౌరస్తాలలో మక్తల్ పోలీసులు మహేష్, శ్రీహరిలు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరిపోల్చారు. పౌరులు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సొంతింటి కల నెరవేర్చడానికే ఇందిరమ్మ ఇండ్లు



**నిజాంపేట్, నవంబర్ 23 (జనం సాక్షి) :** పేద మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం 5 లక్షల చొప్పున అందివ్వడం జరుగుతుంద న్నారు. దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే బాచేపల్లి గ్రామంలో పీఎం శ్రీ ద్వారా రూ.21 లక్షల మంజూరైన సైన్స్ ల్యాబ్ నూతన భవనానికి శంకుస్థాపన(భూమి పూజ) ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంగ్రామ్, పంచాయతీ సెక్రెటరీ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, నాయకులు ప్రవీణ్ గౌడ్, సుదర్శన్ సంగయ్య యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శ్రీకాంత్ నరసింహులు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీను నాయక్ తాజా మాజీ ఎంపిటిసి కృష్ణ మాజీ ఎంపీపీ మల్లేశం బాభ్యనాయక్ రవి పాల్గొన్నారు.

## నిరుపేదల సొంతింటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం

**వనపర్తి బ్యూరో, నవంబర్ 23 (జనంసాక్షి) :** నాటి ఇందిరమ్మ కాలం నుంచి నేటి వరకు నిరుపేదలకు అండగా నిలిచి సొంతింటి కలను నెరవేరుస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీయే అని నేడు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ ప్రతి నిరుపేదకు ఐదు లక్షల రూపాయలతో సొంత ఇంటి నిర్మాణాలు చేపట్టిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోపాల్పేట మండలం చెన్నూరు గ్రామంలోని ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలు చేపట్టిన లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చేశారు. గ్రామానికి చెందిన బిసి రెడ్డి రామచంద్రారెడ్డి, కావలి రాజు, సెగిరెడ్డి మాధవి దామోదర్ రెడ్డి, హసీనా బేగం, కేతావత్ దుధ్యా, కేతవత్ గోపాల్, మూడవ మంగమ్మ, బొందిలి సునీత, ఎనిమిది మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే నూతన వస్త్రాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలారెడ్డి, రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాడల పర్వతాలు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు చారి, రాజ వర్ధన్ గౌడ్, ఎల్లయ్య, అంబ్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**హుస్నాబాద్, నవంబర్ 23 (జనం సాక్షి) :** హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు బొట్టు పెట్టి చీరలను అందజేశారు. కార్యక్రమంలో సిద్దిపేట కలెక్టర్ హైమవతి, డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, ఆర్డీవో, సింగిల్ విండో చైర్మన్ శివయ్య సహా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు చీర అందజేస్తోందని తెలిపారు. గ్రామ గ్రామాన మహిళా సంఘాలు స్వయంగా మహిళలకు చీరలు అందించాలని సూచించారు. మహిళల ఆశీర్వాదం ఆలయంలో చేసే పూజల కంటే గొప్పదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే వీలు కల్పించబడిందని, ప్రతి మండలానికి ఒక మహిళా సంఘాన్ని బస్సు యజమాని గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఇందిరా క్యాంటీన్లు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్ల వంటి రంగాల్లో మహిళా సంఘాలకు ఆదాయం సంపాదించే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోందని మంత్రి వివరించారు. ఈ మండలంలో ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి, క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్, లయన్స్ క్లబ్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఇంటింట సర్వే ప్రకారం ఉన్నత చదువులు ఉన్న కుటుంబాలు ఉన్నత స్థాయిలో ఉన్నట్లు రిటైర్డ్ సుప్రీం కోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి నివేదిక వెల్లడించినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాల వడ్డీని ప్రభుత్వం భరిస్తోందని, ఈ మండలంలోనే కోటి 20 లక్షలు ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు. 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళను మహిళా సంఘాల్లో చేర్పించాలని మంత్రి సూచించారు. చోటపల్లి ప్రాంతంలో త్వరలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు అవుతుందని, దీంతో మహిళలకు రైస్ మిల్లు, ఫుడ్ ప్రాసెసింగ్, తయారీ రంగం, ఇన్నోవేషన్ ట్రైనింగ్ వంటి మరిన్ని అవకాశాలు లభిస్తాయని ప్రకటించారు. ఎల్లమ్మ చెరువులో చేపలు లభిస్తున్నందున చేపల చట్నీ తయారీ చేసి ఎగుమతులు చేయవచ్చని సూచించారు. స్కూల్ యూనిఫాం విద్యార్థుల్లో కనిపించే క్రమశిక్షణలాగే, మహిళా సంఘాలు చీరలు ధరించడం ద్వారా ఐక్యత, శ్రద్ధ, శిస్తు ప్రతిఫలిస్తోందని అన్నారు. సిరిసిల్లలో మహిళలే డిజైన్ ఎంపిక చేసి నాణ్యమైన చీరలు ప్రభుత్వము తయారు చేయించిందని చెప్పారు. ఇందిరమ్మ జయంతి రోజున చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామని, దేశాన్ని ఐక్యం చేసిన ఇందిరమ్మలాగే ప్రతి మహిళా సంఘం శక్తివంతం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశించారు.

## రాధాకృష్ణ మెమోరియల్ పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర



**రాయికోడు, నవంబర్ 23 (జనం సాక్షి) :** ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ మండల కేంద్రమైన రాయికోడు శివారులో గల రాధాకృష్ణ మెమోరియల్ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ఆదివారము రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ ఎంపీ సురేష్ సెట్కార్ పాఠశాల కరస్పాండెంట్ కె పాండు ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్ధన్న పాటిల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలాజీ నర్సింలు నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడుతూ ఇంత అందమైన రాధాకృష్ణ మెమోరియల్ నూతన భవనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. మంత్రి దామోదర్ తో పాటు అతిథులకు కర్రస్పాండెంట్ పాండు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ యజమానులు ఉమాకాంత్ పాటిల్, శ్రీకాంత్ పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వైస్ చైర్మన్ వినయ్ కుమార్,తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, వీరభద్ర దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్, తదితరులున్నారు.

## ఓటరు జాబితాలో సవరణకు మరోసారి అవకాశం

- ఓటరు జాబితా విడుదల



**కృష్ణ, నవంబర్ 23 (జనం సాక్షి) :** ఓటర్ లిస్టులో అభ్యంతరాలు సవరణలకు ఎన్నికల కమిషనర్ మరోసారి అవకాశం కల్పించారని చెప్పారు. కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఓటర్ల జాబితాను గ్రామపంచాయతీ స్టాఫ్, నోటీసు బోర్డులపై ప్రదర్శించి ప్రజలకు, అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ అభ్యంతరాలు సవరణలు ఉంటే నేడు పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు చేయాలని దరఖాస్తులను డిపిఓ పరిష్కరిస్తారని వివరించారు. జాబితాను పోలింగ్ స్టేషన్లను పబ్లిక్ చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల తుది ఓటర్ జాబితా పోలింగ్ కేంద్రాలలో జాబితాను విడుదల చేశారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే పంచాయతీ కార్యదర్శి రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ స్టాఫ్, చేవిటోళ్ళ తిమ్మరాజు,(తిమ్ము) సాయి చరన్, గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## తూముకుంట గ్రామంలో అపురూపమైన జైన శిల్పాలు గుర్తింపు

**వీపనగండ్ల, నవంబర్ 23 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో శివాలయం ప్రాంగణ వెలుపల ప్రహరీ గోడకు నిలిపిన విడిశిల్పాలలో అపురూపమైన జైన శిల్పాలను కొత్త తెలంగాణా చరిత్ర బృందం సభ్యులు భైరోజు చంద్రశేఖర్ ,డాక్టర్ భైరోజు శ్యాంసుందర్ లుగుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక శిల్పంలో జైన తీర్థంకరుడు వర్ధమాన మహావీరుడు ధ్యానాసనస్థితుడై, అతని తలపై మూడు వరుసలలో గొడుగు, ఇరువైపుల చామరాలు చెక్కబడివున్నాయి అని అన్నారు. అంతస్తులో వ్యాసపీఠానికి రెండువైపుల ఇద్దరు శ్రావకులు కూర్చుని ఉన్నట్లు తెలిపారు. ఈ విగ్రహాన్ని పుస్తక గచ్ఛ లేదా సరస్వతీ గచ్ఛ శిల్పం అంటారని దీని ఆధారంగా తూముకుంటలో జైన విద్యా కేంద్రం ఉండేదని చెప్పవచ్చునని కొత్తతెలంగాణా చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ తెలియజేసారు. విద్యాబోధనకు అంకితమైన జైన గచ్ఛలలో ఇది ఒకటి,విడిశిల్పాలలో మరొక శిల్పం ముందరి కుడిచేయి విరిగిపోయి, మిగిలిన మూడుచేతులలో అంకుశం,పాశం,పుస్తకం ధరించబడ్డ అర్థపద్మాసనస్థితిలో ఉన్న స్త్రీదేవత జైన శ్రుతదేవి అంటే సరస్వతి శిల్పం అని అన్నారు. చతుర్భుజాలతో పురుషమూర్తి పరహస్తాలలో అంకుశం, పాశాలు ధరించి మెడలో హార, గ్రైవేయకాలు భుజకీర్తులతో అర్థపద్మాసనంలో కూర్చున్న జైనయక్షుని విగ్రహం అని గుర్తించినట్లు తెలిపారు. ఈమూడూ అరుదుగా కనిపించే జైన శిల్పాలని హరగోపాల్ తెలియజేసారు. వీరగల్లు శిల్పాలలో ప్రత్యేకంగా చెప్పదగినది గండపెండేరం వీరుడు. గండపెండేరం సాధారణవీరునికి ఉండదు,వీరుడు ఎంత గండరగండడో, తనకు సముచిత గౌరవం లభించింది అని అన్నారు. ఈ వీరగల్లు తూముకుంట గ్రామంలోని వీరగల్లులలో ప్రత్యేక గుర్తింపు ఉన్నట్లు తెలిపారు. నడీ వయస్సులో ఉన్న ఈ వీరుడి సిగ కుడివైపున చెవులకు జూకాలున్నాయి అని వివరించారు. రెట్టలకు దండకడియాలు, ముంజేతులకు కంకణాలున్నాయి కాసెపోసిన నడికట్టుతో ద్విభంగ శైలిలో నిల్చున్నాడు అని ఎడమకాలికి గండపెండేరం,కుడిచేతిలోని పట్టాకత్తిమొన నేలమీద ఉన్నట్లు తెలిపారు. ఎడమచేతిలో పట్టుకున్నదేదో అస్పష్టంగా వున్నది. ఈ వీరుడు యుద్ధంలో పోరాడీ మరణించాడు. అతని పకంగా ఈ వీరశిల నిలుపబడ్డది. ఈ వీరగల్లు శైలి చాళుక్యకాలానికి చెందింది. ఇంకొక వీరగల్లు శిల్పంలో వీరుడు అశ్వారూఢుడై వున్నాడు,అతని తలమీద రాజలాంఛనమైన ఛత్రం ఉన్నట్లు తెలిపారు. తలపై సిగ కుడివైపుకు వుంది. కుడిచేత పట్టాకత్తి, ఎడమచేత గుర్రపుకళ్ళెం పట్టుకుని యుద్ధరంగంలోనికి లంఘిస్తున్నాడు. ఈ వీరుడు యుద్ధంలో వీరమరణం పొందాడు. తూముకుంటలో కనిపిస్తున్న వీరగల్లులన్నీ విశిష్టమైనవే. శైలినిబట్టి ఈ వీరగల్లు కాకతీయ కాలానికి చెందినది. ఇక్కడ కనిపిస్తున్న మరో విగ్రహం పెద్దకొమ్ములు, పొడవైన చెవులు, మేక ముఖంతో, నమస్కార భంగిమలో ఉన్నది అది దక్షుడనిచెప్పవచ్చు. ఈ గ్రామానికి సమీపంలోని సింగోరం గుట్టపై పది అడుగులకు పైగా ఉన్న సుపార్శ్వ నాథుని విగ్రహం ఉండడవల్ల ఈ ప్రాతంలో ఒకప్పుడు జైన బసది ఉన్నట్లు నిర్ధారించవచ్చని కొత్త తెలంగాణా చరిత్ర బృందం సభ్యులు తెలిపారు.





# క్రీడలకు బడ్జెట్‌లో వేయి కోట్లు కేటాయింపు

- యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- క్రీడ విజేతలకు బహుమతులు ప్రదానం



హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 23 (జనంసాక్షి) : క్రీడలలో ప్రపంచమే మీ దిక్కు చూసే విధంగా క్రీడాకారులు ప్రతిభను చాటాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలోని ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో 11వ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్స్ 2025-26 పోటీల ముగింపు, విజేతలకు బహుమతులను ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరు కాగా వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, తదితరులు హాజరయ్యారు. జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుండి 23 తేదీల్లో మహిళలు, పురుషుల జూనియర్, సీనియర్ స్థాయి పోటీలను నిర్వహించారు. 9ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేల సమక్షంలో పలువురు వెయిట్ లిఫ్టర్లు వివిధ కేటగిరీలలో వెయిట్ లిఫ్ట్ చేశారు. ఉత్తమ ప్రతిభ చాటిన క్రీడాకారులకు పతకాలను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శృతి, వరంగల్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెఆర్ దివ్యజ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస రావు, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా, రాష్ట్ర ప్రతినిధులు, వివిధ జిల్లాల క్రీడాకారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిపై కాంగ్రెస్ అధిష్టానం శీతకన్ను


- పార్టీ పదవుల్లో, ప్రభుత్వ పదవులకు దూరం
- డీసీసీ పీఠంపై వీడిన చిక్కుముడి
- చెన్నూర్ కే దక్కిన డీసీసీ
- నిరాశలో కాంగ్రెస్ శ్రేణులు




బెల్లంపల్లి, నవంబర్ 23 (జనంసాక్షి) : బెల్లంపల్లి నియోజకవర్గంపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం శీతకన్ను వేసినట్లు కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంచిర్యాల జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు కైవసం చేసుకొని పార్టీ సత్తా చాటినా పార్టీ పదవుల్లో, ప్రభుత్వ పదవుల్లో మాత్రం బెల్లంపల్లి నియోజకవర్గానికి మొండిచెయ్యి చూపడాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు జీర్ణించు కోవడం లేదు. ముందుగా మంత్రి పదవి నుంచి మొదలైన పోటీ చివరకు డీసీసీ ప్రెసిడెంట్ వరకు కొనసాగినా బెల్లంపల్లి నియోజకవర్గానికి అందని ద్రాక్షగా మిగిలింది. అభివృద్ధి పనుల్లోను పెద్ద పెద్ద పనులన్నీ మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాలకే వెళు తుండటంతో అసలు మంచిర్యాల జిల్లాలో బెల్లంపల్లి నియోజకవర్గం అనేది ఉందా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముందుగా మంత్రి పదవి పోటీ నుంచి మొదలు కొని అన్ని విభాగాల్లో మొదలైన అన్ని కూడా బెల్లంపల్లి నియోజకవర్గం తప్పించి అన్ని నియోజకవర్గాలకు వస్తుండటం, బెల్లంపల్లి నియోజకవర్గానికి మొండిచెయ్యి చూపెట్టడం రివాజు అయిందని నాయకులు వాపోతున్నారు. మంత్రి పదవి చెన్నూర్ కి వెళ్ళింది. కార్పొరేషన్ ఛైర్మన్ మంచిర్యాలకు వెళ్ళింది. కనీసం డీసీసీ అయినా బెల్లంపల్లి వస్తుందని ఆశించిన నాయకులకు నిరాశే ఎదురైంది. అప్పుడు బిఆర్ఎస్ అధిష్టానం బెల్లంపల్లి నియోజకవర్గాన్ని చిన్నచూపు చూసింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైతం బెల్లంపల్లి నియోజకవర్గాన్ని చిన్నచూపు చూస్తుందని నియోజకవర్గ నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బెల్లంపల్లి నియోజకవర్గాన్ని గుర్తించాలని కోరుతున్నారు.

# ఇళ్ల స్థలాలిచ్చి జర్నలిస్టులను ఆదుకోవాలి

- ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి
- జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ఇంటి స్థలాలు ఇచ్చి జర్నలిస్టులను ఆదుకోవాలని శాసన మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో జర్నలిస్టులు నిర్వహిస్తున్న రెండోరోజు రిలే నిరాహార దీక్షకు మధుసూదనాచారి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో గత కొనేళ్లుగా పనిచేస్తూ జర్నలిస్టులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు అందజేసి, ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## జర్నలిస్టులకు టిఆర్పి నేతల మద్దతు

జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు జయశంకర్ జిల్లా టిఆర్పి నేతలు సంపూర్ణ మద్దతు తెలిపారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను సంబంధిత అధికారులు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్, అనంతుల సంపత్, సామల చంద్రశేఖర్, ప్రణీత్, శ్రీకాంత్, వివిధ జర్నలిస్టు సంఘాల నేతలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి అభివృద్ధి సాధించాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి




పరకాల, నవంబర్ 23 (జనం సాక్షి): అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల నియోజక వర్గం గీసుగొండ మండలంలోని కొనయామకుల రైతు వేదికలో మండల పరిధిలోని మహిళలకు జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని,మన ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు.రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం ప్రతి 10 సంవత్సరాలలో చేయలేని పనులు గుర్తుంచుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న పనులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. చెప్పిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంచేలం చలుగా నెరవేరుస్తుందని బిఆర్ఎస్ గత ప్రతి సంవత్సరాల పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని, అభివృద్ధి ముసుగులో దోచుకున్నార న్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మొదటగా ఉచిత బస్సు సౌకర్యం ప్రయాణాన్ని కల్పించిందని అన్నారు.పరకాల మహిళా డైరీ మహిళల భవిష్యత్ నిర్మాణానికి పునాదిగా నిలవాలి అని, మహిళా శక్తి ఉప్పనల ముందుకు సాగాలని అన్నారు.మహిళలకు సాంఘిక చైతన్యం, పొదుపు అలవాటు మహిళల ఆర్థిక సమస్యల పరిష్కారానికి ఉపయోగపడ తాయని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.




# జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సంకీర్త్

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా సిరిశెట్టి సంకీర్త్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవలె జరిగిన బదిలీల్లో భాగంగా స్థానిక ఎస్పీ కిరణ్ ఖరే హైదరాబాద్ సౌత్ జోన్ డిప్యూటీ పోలీస్ కమీషనర్ గా బదిలీ కాగా, ఆయన స్థానంలో గవర్నర్ ఏడిసి లో పనిచేసిన సిరిశెట్టి సంకీర్త్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆదివారం జిల్లా ఎస్పీగా సిరిశెట్టి సంకీర్త్ బాధ్యతలు చేపట్టారు.

## ప్రమాద రహిత ప్రయాణం కోసం

# డిఫెన్సివ్ డ్రైవింగ్‌కే ప్రాధాన్యం

- నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల




నిర్మల్ బ్యూరో, నవంబర్23 (జనం సాక్షి) : నిర్మల్ జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్ , డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమాలను పోలీసులు విస్తృతంగా నిర్వహించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచేం దుకు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాలతో అన్ని పోలీస్ కేంద్రాల్లో చేపట్టారు. ప్రధాన కూడళ్లలో, గ్రామాల్లో వాహనదారులకు డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను పోలీసులు వివరించారు.మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాపాయమని, అలాంటి వారి మీద కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. రాంగ్ రూట్, మొబైల్ డ్రైవింగ్, సిగ్నల్ జంప్, రోడ్డుపక్క వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరచే ప్రమాదం వంటి అంశాలపై ప్రజలకు జాగ్రత్తలు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇద్దరు గంజాయి దందాదారుల అరెస్ట్




రామకృష్ణాపూర్, నవంబర్ 23(జనంసాక్షి): మందమర్రి సర్కిల్ పోలీసులు ప్రత్యేక నిఘా నిర్వహించి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 150 గ్రాముల డ్రై గంజాయి, రూ.1,500 నగదు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. రామకృష్ణాపూర్ సమీపంలోని ఏరియా ఆసుపత్రి వద్ద అనుమానాస్పదంగా కనిపించిన పృధ్వీతేజ, గౌసియా అనే ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా, గంజాయి కొనుగోలు, విక్రయాల్లో పాల్గొన్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర బల్లార్షా వద్ద తక్కువ ధరకు గంజాయి తెచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ యువతను నాశనం చేసే మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు. గంజాయి అమ్మకం, కొనుగోలు, రవాణా సంబంధించిన ఏ సమాచారం ఉన్నా ప్రజలు పోలీసులకు తెలియజేయాలని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని విజ్ఞప్తి చేశారు.

## పర్చేజ్ విభాగం అధికారులతో జిఎం సమీక్ష



శ్రీరాంపూర్ (జనంసాక్షి): ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో పర్చేజ్ విభాగానికి సంబంధించిన అంశముల పై అధికారులతో జిఎం శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఏరియా గనుల్లో పనిచేసే ఉద్యోగులకు సమయానికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా శుద్ధ నీటి యంత్రాలు సమర్థవంతంగా పనిచేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. యంత్రాలకు అవసరమైన విడి భాగాలు, కెమికల్స్, సర్వీసిం గ్ సామాగ్రి లభ్యతలో లోటు తలెత్తకుం డా తగిన చర్యలు తీసుకో వాలని, ఫైళ్లు,టెండర్లు ఆలస్యం కాకుండా తక్షణం పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమములో ఇంచార్జ్ ఎస్ ఒ టు జీఎం కుర్మా రాజేందర్, ఎజిఎం ఫైనాన్స్ పి సుమలత, ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఏ వెంకటేశ్వర రెడ్డి,చిప్ప వెంకటేశ్వర్లు,ఏజెంట్లు శ్రీధర్,రవి కుమార్, డీజీఎం లు రాజన్న,మల్లయ్య,పర్చేజ్ అధికారి చంద్రశేఖర్, వివిధ గనుల మేనేజర్లు,గ్రూప్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- లింగాపురంలో పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట, నవంబర్ 23 (జనంసాక్షి) : నిరుపేదల జీవితాల్లో ఇందిరమ్మ ఇండ్లు వెలుగులు నింపుతున్నాయని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లింగాపురం గ్రామంలో ఎదగిరి ఉమ - లక్ష్మినారాయణ అనే లబ్ధిదారురాలు మొట్టమొదటి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేయగా గృహప్రవేశానికి ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి హాజరై నూతన ఇంటిని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసినందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శాలువా కప్పి ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, లింగాపురం మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి, మాజీ సొసైటీ వైస్ ఛైర్మన్ రాజబోయిన దూడయ్య, బొంత రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎలుగోయ అశోక్, వెనుకతల ఇంద్రయ్య, ఇందూరి రాజు, అజ్మీర శ్రీను, ముదిగొండ బాబు, తాళ్లపెల్లి స్వామి, నరిగే చిన్న కొమురయ్య, ముదిగొండ కుమారస్వామి, నమిండ్ల నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మ గౌరవం పెంపొందేలా నాణ్యమైన చీరలు

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



చిట్యాల, నవంబర్ 23 (జనంసాక్షి) : మహిళల ఆత్మగౌరవం పెంపొందించాలని ఉద్దేశంతో నాణ్యమైన చీరల పంపిణీ ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎంపీ రాజయ్య అన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మహిళల ఆత్మ గౌరవాన్ని నిలిపేలా ప్రజా ప్రభుత్వం నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టిందని తెలిపారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులు గా చేయాలనే దృఢ సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. ఆడబిడ్డలకు చీర సారె పెట్టడం మన సంప్రదాయమని, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, అద్దె బస్సులకు వారిని యాజమాన్లను చేశామని అన్నారు. స్కూల్ యూనిఫామ్‌లు కుట్టే బాధ్యతను కూడా మహిళా సంఘాలకు అప్పగించారు .రాష్ట్రంలో మహిళా సంఘాలు ఉత్పత్తి చేస్తున్న వస్తువులను ఆన్లైన్ మార్కెటింగ్ కోసం అమెజాన్ తో కూడా సంప్రదింపులు చేస్తున్నట్లు తెలిపారు. వరి ధాన్యం కొనుగోళ్లలో కూడా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, కుటుంబ అభ్యున్నతిలో మహిళలు కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ , ఐకెపి మండల అధ్యక్షులు కొక్కుల ఉమా,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి , పులి తిరుపతిరెడ్డి, ముకిరాల మధు వంశీకృష్ణ, దొడ్డికిష్టయ్య, చిలుకల రాయకొమురు, గడ్డం కొమురయ్య, బుర్ర లక్ష్మణ్ గౌడ్, అల్లకొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోషన్ టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన



- పరీక్షకు 800 మంది విద్యార్థులు హాజరు
- వీరిలో 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య
- మోషన్ జూనియర్ కాలేజీ ఛైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 23 (జనంసాక్షి) : హన్మకొండ నయీమ్ నగర్ లోని మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోషన్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు దాదాపు 800 విద్యార్థులు హాజరైయ్యారని మోషన్ కాలేజీ ఛైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. దేశంలోని ఐఐటీ, నీట్ కోచింగ్ కు అగ్రగామి విద్య సంస్థ ఆయన కోటా రాజస్థాన్ మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ దేశ వ్యాప్తంగా ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని దేశ వ్యాప్తంగా వీరిలో 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, 2 కోట్ల 50 లక్షల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు, అలాగే హన్మకొండ సెంటర్ నుండి మెరిట్ సాధించిన 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య తో పాటు మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి లాప్ టాప్, రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ఐపాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ పరీక్ష ఫలితాలు డిసెంబర్ 1వ తేది ప్రకటించనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, కోటా అధ్యాపకులు అనుజ్ కపూర్, పాఠక్, సురేందర్, మిథున్, కాలేజీ సిబ్బంది రాజు, రమేష్, లక్ష్మణ్, సుమన్, మౌనిక, ఉమ, కుమార్, నాగరాజు, సురేందర్, మనోహర్, వెంకట్, రంజిత్, అనిల్, సంతోష్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# స్విమ్మింగ్ పోటీల్లో మండల వాసి సత్తా

- ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న జబ్బ భవాని

మంగపేట నవంబర్ 23(జనంసాక్షి) : నేషనల్ మాస్టర్స్ ఛాంపియన్షిప్ 2025 స్విమ్మింగ్ పోటీలను హైదరాబాదు జిఎంసి బాలయోగి స్టేడియం గచ్చిబౌలి నందు నిర్వహించగా ఆ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానంలో విజేతగా నిలిచిన మండల వాసి జబ్బ భవాని. భవాని మండలంలోని జబ్బోనిగూడెం చెందిన జబ్బ నాగేశ్వరరావు, లక్ష్మి దంపతుల కుమార్తె భవాని విద్యాభ్యాసాన్ని 1 వ తరగతి నుండి 3వ తరగతి వరకు మేడారం బాలికల భవనంలో అలాగే 4వ తరగతి నుండి 10 వ తరగతి వరకు కరీంనగర్ స్పోర్ట్స్ పాఠశాలలో అలాగే ఇంటర్ మీడియట్ ప్రభుత్వ కళాశాలలో అనంతరం గ్రాడ్యుయేషన్ ఏటూర్ నాగారం ప్రభుత్వం కళాశాలలో పూర్తి చేసి ఉన్నత విద్య యుజిడి విద్యాను నల్గొండ , బీహెచ్ఈడి విద్యను హైదరాబాదులో పూర్తి చేసింది. ఈ ఇంటర్నేషనల్ మాస్టర్స్ ఛాంపియన్షిప్ లో రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలానే పోటీల్లో కొనసాగుతూ మరెన్నో విజయాలను అందుకోవాలని మనసారా కోరుకుంటున్నట్లు గ్రామస్తులు వెల్లడించారు.

# రోడ్డు పనుల పేరుతో దేవాలయ భూమిని ధ్వంసం చేయడం నిలిపివేయాలి

- బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి

**వేములపల్లి, నవంబర్ 23 (జనంసాక్షి) :** రోడ్డు పనుల పేరుతో దేవాలయ భూమిని పచ్చని ప్రకృతిని ధ్వంసం చేయడం నిలిపివేయాలని బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. ఆదివారం వేములపల్లి శెట్టిపాలెం గ్రామపంచాయతీ మీదగా యాదగిరి పల్లి వెళ్తున్న నాలుగు వరుసల రోడ్డు పనులను బిజెపి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు తో కలిసి ఆయన మాట్లా డుతూ అభివృద్ధి పనులకు బిజెపి అడ్డు కాదని రోడ్డు పనులకు వినియోగించేందుకు అవసరమైన ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ కొండలను గుట్టలతో పాటు పచ్చని వేణుగోపాలస్వామి దేవాలయపరిస రాలను ధ్వంసం చేయడం తో పాటు అక్రమంగా చెట్లను రాళ్లను మట్టిని తరలించడం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. స్థానికంగా నిర్మాణంలో ఉన్న దేవాలయ గుట్ట



ను ధ్వంసం చేయడం పట్ల బిజెపి నాయకులు మండిపడ్డారు. తక్షణమే అన్యాక్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని రోడ్డు పనులను కొనసాగించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేల కోట్లు ఖర్చు చేస్తుంటే రోడ్డు నిర్మాణ పనుల వంక పెట్టుకుని వందలఏళ్ల నాటి చెట్లను తొలగించడం, అమ్ముకోవడం, పచ్చని చెట్లకు నిప్పు పెట్టడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రోడ్డు పనుల పేరుతో జరుగుతున్న అక్ర మాలపై దృష్టి సారించాలనిలేనిపక్షంలోదేవాలయ, పర్యావరణ, పరిరక్షణ కోసం బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. అనంతరం బిజెపి నాయకులు వేణుగోపాల స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు . బిజెపి మండల అధ్యక్షుడు పెద్దమాం భారత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చల్లమల్ల సీతారాం రెడ్డి జవ్వాజి సత్యనారాయణ పెదమాం వెంకన్న , జిల్లా నాయకులు జానకి రామ్ రెడ్డి మండల పార్టీ ముఖ్య నాయకులు నిమ్మల జానారెడ్డి పెదమాం ప్రసాద్, చక్కని ఉపేందర్ మాతంగి ప్రభాకర్, ఇరుగుదిండ్ల నరేష్ మల్లికంటి సైదయ్య, కేతనపల్లి భూపాల్ రెడ్డి, మొదల అశోక్, ఈట మహేష్, ఆలకుంట్ల మహేష్, సతీష్, రవి, వీరస్వామి, వెంకన్న, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రజాప్రభుత్వ ధ్యేయం



**కొండమల్లేపల్లి, నవంబర్ 23 (జనంసాక్షి) :** మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి, కుటుంబ ఆర్థిక శ్రేయస్సును బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనంపాటి అశ్విన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెన్నంనేని పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీ శిరీషతో కలిసి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మైనంపాటి అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారతే ప్రజాప్రభుత్వ ధ్యేయమన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రతి ఇంటికి ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యంలతో పాటు మహిళలకు చేనేతతో నేసిన నాణ్యమైన చీరల పంపిణీ కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. వారివెంట బాబు నాయక్, కొండల్, విజయ, మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం



**ఖమ్మం రూరల్, నవంబర్ 23 (జనం సాక్షి) :** మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని, మహిళల ఉన్నతికి పటిష్ఠ కార్యాచరణ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం బైపాస రోడ్ లో టిసీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల సహాయ సంఘాల మహిళలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ హరినాథ్ బాబు, తహసీల్దార్లు రాంప్రసాద్, విల్సన్, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు తోట చిన్న వెంకట రెడ్డి, వెంపటి రవి, ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం

**బూర్గంపహాడ్, నవంబర్ 23 (జనంసాక్షి) :** సంక్షేమ పథకాలు అమలులో దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల సంక్షేమం ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని, ఇప్పటికే ఆడబిడ్డలకు వరంగా పలు సంక్షేమ పథకాలు అందించామన్నారు. దేశ అభివృద్ధికి ఇందిరాగాంధీ చేసిన సేవలను గుర్తు చేశారు. అందుకే ఆమె జయంతి సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల చేనేత చీరలను రాష్ట్రవ్యాప్తంగా ఆడబిడ్డలకు అందించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని రెండు సంవత్సరాల వ్యవధిలోనే ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా తొలిత ప్రారంభించిన పథకం ఉచిత ఆర్టీసీ ప్రయాణమన్నారు. మండల వ్యాప్తంగా 12,195 మంది డ్వాక్రా మహిళా సభ్యులు ఉన్నారని మొదటి దఫలో 9,840 చీరలు మండలానికి చేరాయని ప్రతి గ్రామంలోని డ్వాక్రా గ్రూపు సంఘాలకు వారి వివో ఏల ద్వారా



ప్రతి ఇంటికి చీరలు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన్ సతీష్, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మంద నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చల్లా వెంకటనారాయణ, భజన ప్రసాద్, సారెడ్డి అశోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రసిడెంట్ కన్నేపల్లి శివ, డి ప్రభాకర్, దాసరి సాంబ, కిషోర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఏపీఎం హేమంతిని, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు రాజశ్రీ, సీసీలు తులసి, రాంబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీతోటే మహిళల ఆత్మ గౌరవం



**తుంగతుర్తి, నవంబర్ 23 (జనం సాక్షి) :** మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింప చేసేలా ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు, ఆదివారం మండల కేంద్రంలోని మహిళా శక్తి భవనంలో ఆడపడుచులకు చీరలు పంపిణీ చేసి మాట్లాడారు, సమాజ పురోగతికి మహిళా శక్తి కారణమన్నారు, మహిళల అభ్యున్నతి ఒక కుటుంబానిదే కాదు సమాజానిదీ, రాష్ట్రానిదనీ,ఈ సత్యాన్ని ప్రజా ప్రభుత్వం విశ్వసించి మహిళల శక్తిని, సామర్థ్యాన్ని పెంపొందించే పథకాలనే ప్రథమ ప్రాధాన్యంగా అమలు చేస్తోందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేషు కుమార్, డిపిఎం బెనర్జీ,ఏపిఎం అశోక్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగటి రవి, దాయం ఝాన్సీ రాజి రెడ్డి, పులి సత్తమ్మ, కొండ రాజు, పెద్ద బోయిన అజయ్, మాచర్ల అనిల్,ఉప్పుల రాంబాబు యాదవ్, కాసర్ల గణేష్,దాసరి శ్రీను, రేగటి వెంకటేష్, గంగ రాజు,ముత్యాల వెంకటేశ్వర్లు, కలకొట్ల మల్లేష్, మంగళ పల్లి నాగరాజు, మహిళా సంఘం అధ్యక్షురాలు జమున,మహిళా సంఘం సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**టేకులపల్లి, నవంబర్ 23 (జనంసాక్షి) :** టేకులపల్లి మహిళ స్వయం సహయక సంఘాల సభ్యులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణి చేశారు. ఆదివారం టేకులపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో మల్లేశ్వరి అధ్యక్షతన హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆయన చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళ సోదరిమణులకు పెద్దపీట వేస్తూ ఉచిత బస్సు,ఉచిత విధ్యుత్, స్వయం సహయక సంఘాలకు వడ్డీలేని ఋణాలు వంటి ఏన్నో పధకాలు అందిస్తూ ఆర్థిక స్వాలంబన భరోసాను కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వీరభద్రం, టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ, బేతంపూడి సొసైటీ అధ్యక్షులు లక్కినేని సురేందర్ రావు, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, ఎస్ డి సి కార్తీక్, డి ఆర్ డి ఎ డి పి ఎం సమ్మక్క, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, ఎంపీ ఓ జేఎల్ గాంధీ, ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాన్నారు.

# ర్యాంకుల కోసం పిల్లలను ఒత్తిడి చేయొద్దు

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, నవంబర్ 23 (జనం సాక్షి) :** ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు కేవలం ర్యాంకుల కోసమే పాకులాడుతూ, పిల్లలపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పట్ల తల్లిదండ్రుల ఆలోచన విధానం మారాలని, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా వారిని ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 69వ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలను ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణలోని 10 ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు శారీరక, మానసిక దృఢత్వం అత్యంత ఆవశ్యకమని అన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడాలని, తద్వారా అనారోగ్య సమస్యల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చని సూచించారు. కేవలం ర్యాంకులే జీవితం కాదని, క్రీడల్లో రాణించడం ద్వారా కూడా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గుర్తుచేశారు. అనంతరం పంతంగి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రి వేళల్లో క్రీడల నిర్వహణకు విద్యుత్ దీపాల అవసరం ఉందని నిర్వాహకులు



ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా వెంటనే లైట్లు ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండల అధ్యక్షులు బోయ దేవేందర్,జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి గురువు రావు,మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, దూడల బిక్షం, గౌడ్, డైరెక్టర్ బోయ వెంకట్ సాయిలు,రమణారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయలు సత్యనారాయణ, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కే దశరథ్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బల్ల బాలరాజు, ఆర్గనైజేషన్ పొన్నగాని కృష్ణమూర్తి గౌడ్, ట్రినిటీ స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు, ప్రిన్సిపల్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల తదితరులు పాల్గొన్నారు

## యువత డ్రగ్స్, గంజాయి బారిన పడకండి




**తుంగతుర్తి, నవంబర్ 23 (జనం సాక్షి) :** నేటి యువత డ్రగ్స్, గంజాయి బారిన పడి తమ జీవితాలను చిందరవందర చేసుకోవద్దని సామాజిక కార్యకర్త ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు, ఆదివారం మండలం కొత్తగూడెం టోల్గేట్ వద్ద గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా యమధర్మరాజు వేషం ధరించి గంజాయి డ్రగ్స్ వాడటం వల్ల జరిగే అనర్థాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ అమూల్యమైన జీవితాన్ని కోల్పోతున్నారు అలాగే ఏమి తెలియని అమాయకులను కూడా ప్రమాదాల రూపంలో బలి తీసుకుంటున్నారు మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు తీసుకోవద్దని నోడ్రగ్స్ సేవ్ లైఫ్ అని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు హత్యలు అత్యాచారాలకు ప్రధాన కారణం మత్తు పదార్థాలను సేవించడమే కారణమన్నారు రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని సందేశాలతో కరపత్రాలు పంచుతూ మైక్ సెట్ ద్వారా ఫ్లెక్స్ ల ద్వారా అవగాహన కార్యక్రమ లు చేస్తున్నట్లు తెలిపారు. తన ప్రదర్శన ద్వారా యువత తమ బాధ్యతను గుర్తు తిరిగి గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ జీవితాల కు తామే బాధ్యత వహించాలని అన్నారు.

## ఘనంగా లయన్ డా. మండా సురేష్ కుమార్ జన్మదిన వేడుకలు



**కాప్రా, నవంబర్ 23 (జనం సాక్షి) :** లయన్స్ డిస్ట్రిక్ట్ 320 సి 2వ ఉప గవర్నర్ లయన్ డా. మండా సురేష్ కుమార్ జన్మదిన వేడుకలను లయన్స్ క్లబ్ కాప్రా ఏఎస్ రావు నగర్ ఆధ్వర్యంలో ఏఎస్ రావు నగర్ డివిజన్, సౌత్ కమలానగర్ వెల్ఫేర్ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేద, వెనుకబడిన వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సమాజ సేవ తన పుట్టినరోజును మరింత అర్థవంతం చేస్తుందని పేర్కొన్నారు. విశ్వకర్మ ట్రస్ట్ భవన అభివృద్ధి కోసం రూ. 2,22,222 చెక్కును ట్రస్ట్ అధ్యక్షుడు కలకొండ భిషపతి చారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్ట్రిక్ట్ 320సి గవర్నర్ లయన్ కె. ఇన్నారెడ్డి, మొదటి ఉప గవర్నర్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మండా వసంత లక్ష్మి ఏఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, కేబినెట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్, కేబినెట్ ట్రెజరర్ కిరణ్ కుమార్, కాసం మహిపాల్ రెడ్డి, రాఘవరెడ్డి, నాగన్న, మునిరత్నం, కనుకుల రజనీకాంత్ రెడ్డి, దత్తు, పెంటయ్య గౌడ్, పీడీజీ సూర్యనారాయణ, పీడీజీ కె.ఎన్. రెడ్డి, నాంపల్లి రూపారెడ్డి, సుధాకర్ రెడ్డి, కేసరి శ్రీనివాస్ రెడ్డి, భాగ్యనగర్ గ్రీన్సిటీ ప్రెసిడెన్ ప్రెసిడెంట్ వి జ్యోతిర్మయ చారి, మాజీ ప్రెసిడెంట్ జే రమాదేవి, క్లబ్ సెక్రటరీ విష్ణు సాయి ప్రసాద్, జనార్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి చదువు, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం ముఖ్యం



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 23 (జనం సాక్షి) :** నారాయణపూర్ మండలంలోని సర్వేలు గురుకుల విద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఎమ్మెల్సీ వాణిదేవితో కలిసి మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, భూదానోద్యమ నాయకుడు సర్వేలు గురుకుల విద్యాలయ స్థలదాత మద్ది నారాయణరెడ్డి కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి, సర్వేల్ విద్యాలయానికి చేరుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విద్యార్థులు విద్యాలయ యాజమాన్యం ఘన స్వాగతం పలికారు. సరస్వతి పూజ అనంతరం కాంస్య విగ్రహాలను ఆవిష్కరించారు. సర్వేలు గురుకుల విద్యాలయంలో భవనాలు నిర్మించి వాటిలో సరైన ఫర్నిచర్ లేని సందర్భంలో తాను ఇన్సియేటివ్ తీసుకొని ఫర్నిచర్ కల్పించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దివంగత మాజీ ప్రధాని కూతురు ఎమ్మెల్సీ వాణి దేవి , ఆయన కుమారుడు ప్రభాకర్ రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు , తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ డిజిపి టీఎస్పీఎస్సీ మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, గురుకుల సెక్రటరీ రమణ కుమార్ , యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధాల అనుమానంతో మహిళ దారుణ హత్య

**హుజూర్‌నగర్, నవంబర్ 23 (జనంసాక్షి) :** అక్రమ సంబంధం అనుమానంతో మహిళ హత్యకు గురైందని హుజూర్ నగర్ సీఐ చరమందరాజు ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని తన సర్కిల్ కార్యాలయంలో కేసు వివరాలను వెల్లడించారు. సీఐ తెలిపిన వివరాలు ప్రకారం గరిడేపల్లి మండలం, గానుగబండ గ్రామానికి చెందిన షేక్ సైదా హుస్సైన్-సైదాబీ భార్య భర్తలు, వారికి ఇద్దరు కుమార్తెలు సంతానం. భార్య భర్తలు గ్రామంలోనే కూలీ పనిచేకుంటు జీవిస్తున్నారు. నేరస్తుడైన పాలేల్లి హుస్సైన్ కూడా అదే గ్రామం, ఈ సం.రం వానాకాలం సీజన్‌లో మృతురాలైన సైదాబీ (45 సం.రాలు) తన గ్రామస్తులతో కలిసి బచ్చన్నపేట గ్రామానికి వరి నాట్లకు వెళ్ళగా, నేరస్తుడు కూడా వెళ్ళాడు. అక్కడ మృతురాలైన సైదాబీతో పరిచయం పెంచుకున్నాడు. అట్టి పరిచయం కాస్త ఇద్దరి మధ్య అక్రమ సంబందానికి దారిసింది. అప్పుడప్పుడు నేరస్తుడు, మృతురాలు వారి గ్రామంలోని పోకల వెంకటేశ్వర్లు దొడ్డిలో కలుసుకునేవారు.



ఈ మద్యన మృతురాలు వేరే వ్యక్తులతో మాట్లాడుతుందని నేరస్తుడు అనుమానం పెంచుకున్నాడు. మృతురాలు పదేపదే ఫోన్ చేసి రమ్మని వేదిస్తుండగా ఎలాగైనా మృతురాలిని చంపాలని అనుకున్నాడు. తేదీ 19.11.2025 రోజు రాత్రి నేరస్తుడు మృతురాలిని వారు ఎప్పుడు కలుసుకునే ప్రదేశానికి రమ్మని చెప్పి, తాను ఏపి 24 ఎబి 7675 నెంబర్ గల మోటార్ సైకల్ పై తన గ్రామంలో మద్యం సేవించి, పోకల వెంకటేశ్వర్లు దొడ్డి వద్దకు వెళ్ళి, మృతురాలిని కలిసి, మాట్లాడుకున్న తరువాత ఆమెతో గొడవపడి గొంతు నులిమి చంపి అట్టి విషయం తన గ్రామానికి చెందిన షేక్ సైదమ్మ కు చెప్పి పారిపోయినాడు. కానీ ఆ విషయం ఎవరికి తెలియనందున తేదీ 20.11.2025 రోజున మృతురాలి భర్త సైదా హుస్సైన్ తన భార్య మృతికి తన గ్రామానికి చెందిన పాలేల్లి హుస్సైన్ పై అనుమానం కలదని గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నందు పిర్యాధు చేశాడు. గరిడేపల్లి ఎస్సై నరేష్ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశాడు. నమ్మదగిన సమాచారం ఆదారంగా మర్డర్ కేసుగా మార్చి, తదుపరి విచారణ జరిపి, నిందితుడైన పాలెల్లి హుస్సేన్ ను పట్టుబడి చేసి అతని వద్ద నుండి మృతురాలి సెల్ ఫోన్ , నెరస్తుని సెల్ ఫోన్, నేరానికి ఉపయోగించిన స్ప్లెండర్ ప్లస్ బైక్ లను స్వాధీనం చేసుకొని గౌరవ కోర్టు నందు హాజరు పరచి రిమాండ్ చేసినట్లు సీఐ చరమంద రాజు తెలిపారు.




# భద్రత.. భరోసా.. లాభం

## శబరిమలలో నెట్‌వర్క్‌ను పెంచిన వొడాఫోన్ ఐడియా



తిరువనంతపురం:భక్తులకు సౌకర్యార్థం శబరిమల మార్గంలో కనెక్టివిటీని పెంచే దిశగా తమ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టం చేసినట్లు వొడాఫోన్ ఐడియా తెలిపింది. అలాగే, యాత్రకు వచ్చే బాలల సంరక్షణ కోసం వీఐ సురక్షా రిస్ట్ బ్యాండ్స్‌ను మరింతగా అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించింది.శబరిమల యాత్రలో భక్తులు తమ క్షేమ సమాచారాన్ని కుటుంబీకులు, సంబంధీకులతో పంచుకునేలా శబరిమల మార్గంలోని సన్నిధానం, పంపా, నీలక్కల్ అంతటా కనెక్టివిటీని పెంచినట్లు టెల్కో తెలిపింది. ఇందుకోసం వొడాఫోన్ ఐడియా ఎల్ 900, ఎల్ 1800, ఎల్ 2100, ఎల్ 2300, ఎల్ 2500తో సహా వివిధ బ్యాండ్లలో 70 మెగాహెర్ట్జ్ స్పెక్ట్రమ్ ను మోహరించింది. అలాగే పతనంతిట్ట జిల్లాలో 13 కొత్త సెల్ టవర్‌లను ఏర్పాటు చేసింది.యాత్రీకుల భారీ రద్దీలోనూ మెరుగైన డేటా, వాయిస్ సేవలు అందించేలా మాసివ్ మిమో టెక్నాలజీతో అధునాతన ఎఫ్‌డీడీ, టీడీడీ లేయర్లను కూడా మోహరించినట్లు వొడాఫోన్ ఐడియా తెలిపింది. దీంతో గణపతి కోవిల్, నడప్పంతల్, పరిపాలన కార్యాలయాలు, పంపా-సన్నిధానం ట్రెక్కింగ్ మార్గం, నీలక్కల్ పార్కింగ్, బస్టాండ్ వద్ద వొడాఫోన్ ఐడియా ద్వారా కనెక్టివిటీ గణనీయంగా బలోపేతం చేసినట్లు వివరించింది.ఇక పిల్లల వీఐ సురక్షా రిస్ట్ బ్యాండ్స్‌కు సంబంధించి ప్రీ-రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసినట్లు పేర్కొంది.

## ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ ఇచ్చే బ్యాంకులు

**న్యూఢిల్లీ:**పెట్టుబడి సురక్షితంగా ఉండాలనుకునే పెట్టుబడిదా రులు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఇన్వెస్ట్ చేస్తారు. ఇక్కడ మీ డబ్బు సురక్షితంగా ఉండటమే కాకుండా, స్థిర రాబడి కూడా పొందవచ్చు.అయితే ఇందులో పెద్ద మొత్తంలో లాభం రాకపోయినా.. నష్టం మాత్రం ఉండదు. అయితే మీకు వచ్చే రాబడి వివిధ బ్యాంకులు అందించే వడ్డీ రేట్ల మీద ఆధారపడి ఉంటుంది. ఈ కథనంలో ఏ బ్యాంక్ ఎంత వడ్డీ ఇస్తుందో తెలుసుకుందాం. సాధారణంగా వడ్డీ రేట్లలో పెద్దగా తేడా ఉండదు, కానీ 50 బేసిస్ పాయింట్ల చిన్న వ్యత్యాసం కూడా మీ పెట్టుబడిని గణనీయంగా పెంచుతుంది. లాభం అనేది ముఖ్యంగా పెట్టుబడి పెట్టిన మొత్తం గణనీయంగా ఉన్నప్పుడు కాలపరిమితి ఎక్కువగా ఉన్నప్పుడు ఆశించవచ్చు.

**ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు**

హెడీఎఫ్‌సీ బ్యాంక్: ఈ బ్యాంక్ సాధారణ పౌరులకు



మూడేళ్ల కాలపరిమితి డిపాజిట్‌పై 6.45%, సీనియర్ సిటిజన్లకు 6.95% అందిస్తుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ అనేది 18 నెలల నుంచి 21 నెలల మధ్య కాలపరిమితి ఉన్నప్పుడు ఈ బ్యాంక్ కొంత ఎక్కువ వడ్డీ అందిస్తుంది.

**ఐసీఐసీఐ బ్యాంక్:** ఈ ప్రైవేట్ రంగ బ్యాంకు.. సాధారణ పౌరులకు మూడేళ్ల కాలపరిమితి గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 6.6% వడ్డీని, సీనియర్ సిటిజన్లకు 7.2% వడ్డీని అందిస్తుంది.

**కోటక్ మహీంద్రా బ్యాంక్:** ఇది మూడు సంవత్సరాల కాలపరిమితి కలిగిన సాధారణ పౌరులకు 6.4%, సీనియర్ సిటిజన్లకు 6.9% వడ్డీని అందిస్తుంది. అయితే, 391 రోజుల నుంచి రెండు సంవత్సరాల కంటే తక్కువ కాలపరిమితి కలిగినప్పుడు.. బ్యాంక్ అత్యధికంగా 6.7%, 7.2% వడ్డీని అందిస్తుంది.

**ఫెడరల్ బ్యాంక్:** ఈ ప్రైవేట్ రంగ బ్యాంకు తన మూడు సంవత్సరాల డిపాజిట్లపై సాధారణ పౌరులకు 6.7% సీనియర్ సిటిజన్లకు 7.2% వడ్డీని అందిస్తుంది. అత్యధిక వడ్డీ ఇచ్చే బ్యాంకుల జాబితాలో ఇది ఒకరి కావడం గమనార్హం.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా :** భారతదేశంలోని అతిపెద్ద బ్యాంకు అయిన.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన మూడేళ్ల డిపాజిట్లపై సాధారణ పౌరులకు 6.3% వడ్డీని సీనియర్ సిటిజన్లకు 6.8% వడ్డీని అందిస్తుంది. రెండు, మూడు సంవత్సరాల మధ్య కాలపరిమితి ఉన్నప్పుడు కొంత ఎక్కువ వడ్డీ అందిస్తుంది.

**కెనరా బ్యాంక్:** ఈ బ్యాంక్ మూడు సంవత్సరాల డిపాజిట్లపై సాధారణ పౌరులకు 6.25% సీనియర్ సిటిజన్లకు 6.75 వడ్డీని ఇస్తుంది. అయితే, 444 రోజుల కాలపరిమితి ఉన్నప్పుడు అత్యధిక రేట్లు పొందవచ్చు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా: ఇది మూడు సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ పౌరులకు 6.6% సీనియర్ సిటిజన్లకు 7.1% వడ్డీని అందిస్తుంది.




## ప్రముఖ సంస్థలతో చేతులు కలిపిన హైదరాబాద్ కంపెనీలు

**హైదరాబాద్:**సౌర విద్యుత్ విభాగంలో అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఏజీఈఎల్)తో దీర్ఘకాలిక వ్యూహాత్మక డిజైన్, కన్‌స్ట్రక్షన్ భాగస్వామ్యానికి సంబంధించి ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు బొండాడ ఇంజినీరింగ్ (బీఈఎల్) తెలిపింది. ఇది అయిదేళ్ల పాటు అమల్లో ఉంటుందని వివరించింది.దీని కింద తొలుత 650 మెగావాట్ల సౌర విద్యుత్ పనులకు సంబంధించిన భారీ ప్రాజెక్టు లభించినట్లు సంస్థ పేర్కొంది. దేశ పునరుత్పాదక విద్యుత్ లక్ష్యాల సాధన దిశగా ఇరు కంపెనీల భాగస్వామ్యం తోడ్పడుతుందని సంస్థ సీఎండీ బొండాడ రాఘవేంద్ర రావు తెలిపారు. ఏపీఐ డెవలప్‌మెంట్, తయారీ సంస్థ మెట్రోకెమ్ ఏపీఐతో సమగ్ర ఒప్పందం కుదుర్చుకున్నట్లు హైదరాబాద్‌కి చెందిన హెచ్‌ఆర్‌వీ గ్లోబల్ లైఫ్ సైన్సెస్ (హెచ్‌ఆర్‌వీ ఫార్మా) తెలిపింది. నియంత్రిత మార్కెట్ల కోసం పలు ఎన్‌సీఈ-1 (న్యూ కెమికల్ ఎంటిటీ), సంక్లిష్టమైన ఏపీఐలను వేగంగా అభివృద్ధి చేసేందుకు, తయారీ చేసేందుకు ఈ సీడీఎంవో (కాంట్రాక్ట్ డెవలప్ మెంట్, తయారీ) ఒప్పందం ఉపయోగపడుతుందని వివరించింది. దేశీయంగా తయారయ్యే వినూత్న ఆవిష్కరణలను అంతర్జాతీయంగా విస్తరించాలన్న లక్ష్యానికి ఇది సహాయకరంగా ఉంటుందని సీఈవో హరి కిరణ్ చేరెడ్డి తెలిపారు.

## యాక్సిస్ బ్యాంక్ శాలరీ ప్రోగ్రాం

**న్యూఢిల్లీ:**అంకుర సంస్థల ఉద్యోగుల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా తమ న్యూ ఎకానమీ గ్రూప్ (ఎన్‌ఈజీ) విభాగం కింద క్యూరేటెడ్ కార్పొరేట్ శాలరీ ప్రోగ్రాంను ప్రవేశపెట్టినట్లు ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంక్ తెలిపింది.జీరో-బ్యాలెన్స్ సేవింగ్స్ అకౌంట్, సమగ్ర బీమా కవరేజీ, ఎక్స్‌క్లూజివ్ క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత అవసరాలకు అనుగుణమైన రుణాలు మొదలైన ప్రయోజనాలు ఇందులో ఉంటాయని వివరించింది. అలాగే, ఖాతాను బట్టి ఉద్యోగులకు వార్షికంగా రూ. 46,000 నుంచి రూ. 2.4 లక్షల వరకు ఆదా చేసే స్విచ్ టు సేవ్ ఫీచర్ కూడా ఉంటుందని బ్యాంక్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ విజయ్ మూల్‌బగల్ తెలిపారు. ప్రధానంగా జెన్ జెడ్, జెన్ ఆల్ఫా ఉద్యోగుల కోసం దీన్ని ఉద్దేశించినట్లు పేర్కొన్నారు.




## షఫాలీ వర్మ కొత్త స్పోర్ట్స్ కారు

**న్యూఢిల్లీ:**ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025 విజయం సాధించిన తరువాత.. షఫాలీ వర్మ కొత్త ఎంజీ సైబర్‌స్టర్ కారును కొనుగోలు చేశారు. మూడు ఫార్మాట్లలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన అతి పిన్న వయస్కురాలైన మహిళల్లో ఒకరైన వర్మ..2025లో ప్రపంచ కప్ గెలుచుకున్న జట్టులో భాగంగా ఉండటంతో పాటు 2023 ఆసియా కప్ 2023, ప్రపంచ కప్‌ను గెలుచుకో వడం ద్వారా ఆటలో గణనీయమైన విజయాన్ని సాధించారు. ఇక ఈమె కొనుగోలు చేసిన కారు విషయానికి వస్తే.. సైబ ర్‌స్టర్ అనేది ప్రపంచ మార్కెట్‌కు ఎంజీ మోటార్ కంపెనీకి చెందిన మొట్టమొదటి రోడ్‌స్టర్. దీనిని సంస్థ ప్రీమియం డీలర్‌షిప్లలో మాత్రమే ఎలక్ట్రిక్ విక్రయిస్తోంది. జూలై 2025లో అమ్మకానికి వచ్చినప్పటి నుంచి.. సైబర్‌స్టర్‌కు మంచి ఆదరణ లభించింది. ఈ కారు మొదటి రెండు నెలల్లో 250 యూనిట్లకు పైగా అమ్ముడయ్యాయని కంపెనీ తెలిపింది.




కాగా ఈ కారు కోసం ఇప్పుడు వెయిటింగ్ పీరియడ్ నాలుగు నెలలు కావడం గమనా ర్హం.భారత దేశంలో ఎలక్ట్రిక్ ఎంజీ రోడ్‌స్టర్ ఒకే వేరియంట్‌లో అందు బాటులో ఉంది. ఇది డ్యూయల్ మోటార్ పవర్‌ట్రెయిన్‌ను కలిగి ఉంటుంది. ఇది 77 బ్యాటరీతో 528 టార్క్ అంది స్తుంది. ఇది పూర్తి ఛార్జ్‌పై 580 కి.మీ వరకు ప్రయాణిం చగలదని కంపెనీ పేర్కొంది. మంచి డిజైన్ పొందిన ఈ కారు.. టాప్ రూఫ్‌తో సరైన స్పోర్ట్స్ కారు మాదిరిగా కనిపిస్తుంది.

## భార్య ఆసుపత్రిలో ఉందన్న ఉద్యోగి

### వర్క్ ఫ్రమ్ హాస్పిటల్ చేయమన్న మేనేజర్

కొన్ని కంపెనీలు తమ ఉద్యోగులకు సెలవులు ఇవ్వడానికి ససేమిరా అంటున్నాయి. ఎంత ఇబ్బందుల్లో ఉన్నా.. వర్క్ చేయాలని పట్టుబడుతున్నాయి. తాజాగా ఒక ఉద్యోగికి ఇలాంటి అనుభవమే ఎదురైంది.దీనికి సంబంధించిన రెడ్డిట్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు మేనేజర్‌పై తీవ్రంగా మండిపడుతున్నారు.నా భార్య ప్రసవ వేదనలో ఆసుపత్రిలో ఉన్నప్పుడు కూడా.. మేనేజర్ వర్క్ ఫ్రమ్ హాస్పిటల్ చేయమని అన్నారు. ఉద్యోగి ఆ విషయాన్ని రెడ్డిట్‌లో పోస్ట్ చేశారు. "నా భార్య మా మొదటి బిడ్డ ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరింది. నేను మేనేజర్‌కు ఈ విషయం గురించి చెప్పి రెండు రోజులు మాత్రమే సెలవు అడిగాను. అయితే మేనేజర్ సానుభూతి చూపించడానికి బదులు, ఆసుపత్రి నుంచే వర్క్ చేయమని అన్నారు. మా బిడ్డపై దృష్టి పెట్టాల్సిన సమయంలో నేను ఆసుపత్రి గదిలో నా ల్యాప్‌టాప్‌తో కూర్చోవడం సరైంది కాదు. నేను ఉద్యోగాన్ని



వదులుకోలేను, ఎందుకంటే.. నా బాధ్యతలు పెరుగుతూనే ఉన్నాయి, నేను వాళ్లకు వ్యతిరేఖంగా మాట్లాడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారేమో అని భయంగా ఉందని" అన్నారు.ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో.. నెటిజన్లు మేనేజర్‌పై ఫైర్ అవుతున్నారు. ఎప్పుడూ పని ఉంటుంది. ముందు మీ భార్యను చూడండి అని ఒకరు, భారతదేశంలో ఇలాంటి సంఘటనలు చాలానే వెలుగులోకి వస్తున్నాయి. నేను ఇండియాలో పనిచేయకపోవడం మంచిది అయిందని ఇంకొకరు అన్నారు. భార్య, బిడ్డ జీవితంలో చాలా కీలకం.. ఆ దిశగా ఆలోచించు అని మరొకరు అన్నారు.

# ట్రంప్ హెచ్చరిక.. ఉక్రెయిన్‌కు టెన్షన్

- ఆందోళనలో జెలెన్‌స్కీ



వాషింగ్టన్: రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగింపు కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహు విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో రష్యాకు కొంత అనుకూలంగా ఉంటూ..ఉక్రెయిన్‌కు మాత్రం హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తాజాగా జెలెన్‌స్కీపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఇరు దేశాల మధ్య యుద్ధం ముగించేందుకు ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళిక తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. అమెరికా 28 అంశాల ప్రతిపాదనను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజాగా వైట్‌హౌస్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ.. రష్యా-ఉక్రెయిన్ విషయంలో ఇది తన తుది ప్రతిపాదన కాదన్నారు. ఒకవేళ జెలెన్‌స్కీ ఈ ఒప్పందాన్ని అంగీకరించకపోతే, ఆయన చివరి వరకు పోరాటం కొనసాగించవచ్చు. శాంతి స్థాపనే తమ లక్ష్యమని, ఎలాగైనా దాన్ని సాధిస్తామని అన్నారు. తాను 2022లో అధ్యక్షుడిగా ఉండుంటే ఈ యుద్ధమే జరిగేది కాదని పునరుద్ఘాటించారు. ఇదే సమయంలో నవంబర్ 27లోగా అంగీకరించాలంటూ ఉక్రెయిన్‌పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఇక?, ఈ ప్రణాళికలో చాలా మార్పులు అవసరమని ఉక్రెయిన్ మిత్రదేశాల కూటమి జెలెన్‌స్కీకి తేల్చిచెప్పింది.ఇదిలా ఉండగా.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు ప్రణాళికపై మరో తీవ్రమైన ఆరోపణ బయటకు వచ్చింది. 28 పాయింట్లు ఉన్న ఈ పత్రం వాస్తవానికి రష్యా నుంచి వచ్చిందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సెనేటర్లకు చెప్పినట్లు రిపబ్లికన్ సెనేటర్ మైక్ రౌండ్స్ వెల్లడించారు. అయితే ఈ వ్యాఖ్యలపై విదేశాంగ శాఖ అధికారికంగా స్పందించలేదు. దీంతో, ఈ ప్రతిపాదనకు మరింత ఆజ్యం పోసినట్టు అయ్యింది.మరోవైపు.. ట్రంప్ ప్రతిపాదించిన 28 పాయింట్ల శాంతి ప్రణాళికతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి దిక్కుతోచని పరిస్థితి ఎదురైంది. ఒప్పందంలోని చాలా అంశాలు రష్యాకు అనుకూలంగా ఉన్నాయని కీవ్ భావిస్తోంది. అంగీకరిస్తే దేశ ఆత్మగౌరవం దెబ్బతింటుంది. ఒప్పుకోకపోతే ట్రంప్ ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుంది. అమెరికాతో స్నేహాన్ని కోల్పోవాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో ట్రంప్ ఇచ్చిన అల్టిమేటంతో.. ఆ దేశ జెలెన్‌స్కీ పరిస్థితి కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం అన్నట్లు తయారైంది. అదే సమయంలో రాజకీయంగా, సైనికపరంగా కూడా ఆయన తీవ్ర ఇబ్బందుల్నే ఎదుర్కొంటున్నారు.

ట్రంప్ శాంతి ప్రణాళిక..

ఈ శాంతి ప్రణాళిక ప్రకారం.. ఉక్రెయిన్ తన సైన్యాన్ని ఆరు లక్షలకు కుదించుకోవాలి. నాటోలోకి ఉక్రెయిన్ ఎప్పటికీ చేరకూడదు. అన్నింటికంటే కీలకం.. క్రిమియా, డాన్‌బాస్, లుహాన్స్క్‌తో పాటు.. ఖేర్సన్‌లో, జపోరిజియాలలో కొన్ని భూభాగాలను రష్యాకు అప్పగించాలి. ఈ ప్రతిపాదనను జెలెన్‌స్కీ తొలి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. అయినా ఒప్పందంలో భూభాగాల అప్పగింత ప్రతిపాదనను ట్రంప్ చేయడం గమనార్హం. యుద్ధంలోనూ ఎదురుదెబ్బలు యుద్ధక్షేత్రంలోనూ ఉక్రెయిన్‌కు పరిస్థితులు ఆశాజనకంగా లేవు. చాలా ప్రాంతాల్లో ఆ దేశ సైన్యానికి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. రష్యా నెమ్మదిగా కీలక ప్రాంతాలను ఆక్రమిస్తోంది. దొనెట్స్క్, ఖేర్సన్ ప్రాంతాల్లో ముందుకు కదులుతోంది. ఉక్రెయిన్ ఇంధన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా భారీస్థాయిలో దాడులు చేస్తోంది. ఆయుధాల కొరత కూడా ఉక్రెయిన్ సైన్యాన్ని ఇబ్బంది పెడుతోంది. అమెరికా, ఇతర ఐరోపా దేశాల నుంచి సరఫరాలు అనుకున్నంత వేగంగా ఆ దేశానికి చేరడం లేదు. మానవ వనరుల కొరత కూడా వేధిస్తోంది. కొత్తగా సైన్యంలోకి ఎవరూ చేరడానికి ముందుకు రావడం లేదు.

### ఎలాగైనా యుద్ధాన్ని ముగించాల్సిందే..

ఈ నేపథ్యంలో దీన్ని అంగీకరించాల్సిందేనని జెలెన్‌స్కీపై అమెరికా ఒత్తిడి చేస్తోంది. అగ్రరాజ్యం ఒత్తిడికి తలొగ్గి.. ఉక్రెయిన్ అధ్యక్షుడు దీన్ని అంగీకరిస్తారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

## ఎయిర్ ఫోర్స్ అధికారులను చంపింది మాలికే

శ్రీనగర్ పరిసరాల్లో జరిగిన నలుగురు ఎయిర్ ఫోర్స్ అధికారుల హత్య కేసు విచారణను ప్రత్యేక టాడా కోర్టు విచారించింది. ఈ సందర్భంగా కాల్పుల ఘటన సమయంలో అక్కడే ఉన్న ఇద్దరు ప్రత్యక్ష సాక్షులను విచారించింది. ఆరోజు అధికారులను కాల్చి చంపింది జమ్మూ కశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ నాయకుడు యాసిన్ మాలిక్ అనే ప్రధాన సాక్షి తెలిపారు. ఈ కేసులో మాలిక్ ను ఎలా గుర్తించారని ప్రశ్నించగా "మాలిక్ గడ్డం స్టైల్ తప్ప ప్రస్తుతం ఏమీ మారలేదు కనుక నిన్ను గుర్తించడంలో నాకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదు" అని ప్రధాన సాక్షి అన్నారు. అంతే కాకుండా ఆరోజు దాడిచేసిన మరో ముగ్గురు షౌకత్ భక్షి, నన్నాజీ, జావేద్ అహ్మద్ లను సాక్షులు గుర్తించారు. ఆరోజు తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నానని పేర్కొన్నారు.1990 జనవరి 25న శ్రీనగర్ రవల్పురా వద్ద బస్సుకోసం వేచి చూస్తున్న వారిపై యాసిన్ మాలిక్ నేతృత్వంలోని టెర్రరిస్టుల బృందం కాల్పులు జరిపింది. ఈ ఘటనలో నలుగురు ఎయిర్ ఫోర్స్ అధికారులు మృతిచెందారు. కాగా ఆ ఘటనలోప్రధాన నిందితుడిగా ఉన్న యాసిన్ మాలిక్ ప్రస్తుతం టెర్రర్ ఫండింగ్ కేసులో ఢిల్లీ తీహార్ జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్నారు.



## పడవ బోల్తా.. ముగ్గురు మృతి

**జీనబాడు:** అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పడవ బోల్తా పడి ముగ్గురు మృతి చెందిన ఘటన అనంతగిరి మండలం జీనబాడు వద్ద జరిగింది. ఈ ఘటన రైవాడ జలాశయం వద్ద చోటు చేసుకుంది.ఈ ఘటనలో ఒక మృతదేహం లభించగా, మిగతా రెండు మృతదేహాల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.పార్వతీపురం మన్యం జిల్లాలో కూడా విషాదం చోటు చేసుకుంది. కొమరం మండలం రబ్బర్ డ్యాం వద్ద పిక్నిక్ లో విషాదం సంభవించింది. జంఝావతి రబ్బర్ డ్యాంలో ఈత కోసం దిగి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు.. సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతయిన వారు కొమరాడ మండలం సివిని గ్రామానికి చెందిన వ్యక్తులు గుర్తించారు.

## వారంలో ఎంత మార్పు?

**న్యూఢిల్లీ:**దేశంలో బంగారం ధరలు కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఒక రోజు పెరగడం, మరో తగ్గడం ఇలా కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం పసిడి ధరలు ఎలా ఉన్నాయి..గడిచిన వారం రోజుల్లో బంగారం ధరల్లో మార్పు ఎంత.. పెరిగాయా.. తగ్గాయా.. అన్నది ఇప్పుడు చూద్దాం..హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లో గడిచిన వారం రోజుల్లో పసిడి ధరలు స్వల్పంగా పెరిగాయి. 22 క్యారెట్, 24 క్యారెట్ల బంగారం ధరలు దాదాపు ఒకే శాతం పెరుగుదలను నమోదు చేశాయి. నవంబర్ 17 నుంచి నవంబర్ 23 మధ్య ట్రాక్ చేసిన మార్కెట్ డేటా ప్రకారం, 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు 870 రూపాయలు, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు 800 రూపాయలు పెరిగింది.24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 1,24,970 రూపాయల నుండి 1,25,840 రూపాయలకు పెరిగింది. అదేవిధంగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ .1,14,550 నుండి రూ .1,15,350 కు పెరిగింది.ఈ నెల ప్రారంభంలో భారీ హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, ఈ వారం మొత్తం ధరల కదలిక స్థిరంగా ఉంది. ఇది ప్రపంచ ఆర్థిక సంకేతాల మధ్య స్థిరమైన పెట్టుబడిదారుల ఆసక్తిని సూచిస్తుంది. రెండు స్వచ్ఛతలలో సమాంతర పెరుగుదల దేశీయ బులియన్ సెంటిమెంట్ లో ఏకరీతి మార్పును సూచిస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.



### తేజస్ ప్రమాదం..

## పైలట్ దూకుదామని ప్రయత్నించాడు కానీ..

**అబుదాబి:**దుబాయ్‌లో జరిగిన ఎయిర్‌షోలో తేజస్ ఫైటర్ జెట్ కూలి వింగ్ కమాండర్ నమాన్ష్ సయాల్ దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. అయితే జెట్ ప్రమాదానికి గురవుతుందని ముందుగానే ఫైలట్ గ్రహించాడని అతను జెట్ నుంచి కిందకి దూకుదామని ప్రయత్నించాడని దర్యాప్తు బృందాలు తెలిపాయి.కానీ ఫైలట్ ఎందుకు జెట్ నుంచి దూకలేకపోయాడో అనే సంగతి విచారణ జరుపుతున్నామని తెలిపారు.రెండు రోజుల క్రితం దుబాయ్‌లో జరిగిన ఎయిర్ షోలో తేజస్ జెట్ కూలి వింగ్ కమాండర్ నమాన్ష్ సయాల్ మృతిచెందారు. అయితే ఆ ప్రమాద సమయంలో ఫైలట్ జెట్ నుంచి దూకి తప్పించుకొనే ప్రయత్నం చేశాడని దర్యాప్తు బృందాలు తెలిపాయి. కానీ ఆయన అలా చేయక పోవడానికి జెట్‌లో ఏదైనా సాంకేతిక కారణాలు తలెత్తి ఉండవచ్చని లేదా ఫైలట్ ఆరోగ్య పరిస్థితులైనా సహకరించకపోయి ఉండచ్చని దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి.

## శబరిమల గోల్డ్ కేసు..

### ఏపీకి లింకు..! • నటుడు జయరాంను ప్రశ్నించే చాన్స్

**పథనంతిట్ట:** శబరిమల బంగారం దొంగతనం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఆంధ్రప్రదేశ్ లింకులను ఆరా తీస్తోంది. అంతేకాకుండా.. ఈ కేసులో సినీనటుడు, జయరాం వాంగ్మూలాన్ని నమోదు చేయనుంది.సిట్‌లోని అత్యంత విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం.. శబరిమల బంగారం తస్కరణ కేసులో ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి చెన్నై, బెంగళూరులోని శ్రీరాంపూర్‌లోని అయ్యప్ప ఆలయాలకు బంగారు పూత పనులు చేయించారు. చెన్నైలోని ఆలయానికి బంగారు పూతకు అయిన ఖర్చును ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ వ్యాపారవేత్త ఖర్చు చేసినట్లు సిట్ గుర్తించింది. ఆలయ కుటీర ద్వారాలను కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే తయారు చేసినట్లు తేల్చింది.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తులకు.. ఈ కేసుకు సంబంధాలపై సిట్ ఆరా తీస్తోంది. మరోవైపు చెన్నై ఆలయంలో బంగారు పూత చేయించాక జరిపిన పూజాకార్యక్రమాల్లో సినీనటుడు జయరాం పాల్గొన్నట్లు సిట్ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో నటుడు జయరాం వాంగ్మూలం సేకరించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో జయరాంను సంప్రదించింది. విచారణకు ఆయనకు అనుకూలమైన తేదీలను చెప్పాలని కోరింది. ఆ తేదీల్లో జయరాంను ప్రశ్నిస్తామని పేర్కొంది.కాగా.. ఈ కేసులో ఇప్పటికే ఉన్నికృష్ణన్‌తోపాటు.. తొమ్మిది మంది అరెస్టయ్యారు. దేవాదాయ శాఖ మాజీమంత్రి సురేంద్ర పాత్రపైనా సిట్ ఆరా తీస్తోంది. ఈ కేసులో తాజాగా అరెస్టయిన దేవస్వం బోర్డు మాజీ అధ్యక్షుడు



పద్మకుమార్ పాస్‌పోర్టును సిట్ సీజ్ చేసింది. ఆయన ఇంట్లో జరిపిన తనిఖీల్లో ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను సీజ్ చేసింది.

బీజేపీ సీరియస్..

శబరిమల బంగారం చోరీ అంశంపై బీజేపీ సీరియస్ అయ్యింది. ఈ కేసులో నిందితులెవరినీ అయ్యప్ప స్వామి వదిలిపెట్టబోరని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ అన్నారు. ఇప్పటి వరకు అరెస్టయిన వారంతా కమ్యూనిస్టులు, నాస్తికులేనని వ్యాఖ్యానించారు. దేవాలయాలను ధ్వంసం చేసినప్పుడే తమ మనుగడ ఉంటుందని కమ్యూనిస్టులు భావిస్తారని ఆయన ఎద్దేవా చేశారు. కోళికోడ్‌లో మీడియాతో మాట్లాడిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అటు బీజేపీ కేరళ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ కూడా ఈ కేసులో కేంద్రం జోక్యం చేసుకుంటుందని ప్రకటించారు.ఆదివారం ఆయన పథనంతిట్టలో మీడియాతో మాట్లాడుతూ.. భక్తులకు సదుపాయాలు కల్పించడంలో సీఎం పినరయి విజయన్ విఫలమైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దృష్టి సారించాల్సి ఉంటుందని హెచ్చరించారు. శబరిమల బంగారం చోరీ అనేది పినరయి విజయన్‌కు తెలియకుండా జరిగిన అంశమేమీ కాదన్నారు. ఇదో రాజకీయ కుట్ర అని విమర్శించారు. శబరిమలకు సంబంధించి గడిచిన 30 ఏళ్ల ఆడిట్ రిపోర్టును విజిలెన్స్‌తో తనిఖీ చేయించాలని డిమాండ్ చేశారు.

# మహిళలను ఉన్నత స్థానంలో నిలుపుతాం

- మహిళలంతా ఐక్యంగా ఉండాలని సందేశంతో చీరల పంపిణీ
- మహిళా సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేస్తాం
- ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్





**చిగురుమామిడి నవంబర్23 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వంపై ఎల్లప్పుడూ మహిళల ఆశీర్వాదం ఉండాలని,18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు మహిళ ఉన్నతి-తెలంగాణ ప్రగతి పథకం ద్వారా నాణ్యమైన సిరిసిల్ల చీరలను ఇందిరా మహిళ శక్తి చీరెలను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి గార్డెన్స్‌లో ఆదివారం మహిళా ఉన్నతి, తెలంగాణ ప్రగతి ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మహిళలకు బొట్టు పెట్టి సారే (చీరలు)ను అందించారు.అనంతరం 9మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను,చీరెలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వకడే,హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డిలతో కలిసి పంపిణీ చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లోని 18సంవత్సరాల పైన ఉన్న మహిళలందరికీ సారే పెట్టాలని సిరిసిల్లలో తయారైన నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఇంటింటికి వెళ్ళి మహిళా సంఘాల నాయకులు బొట్టు పెట్టీ ఈ చీర పెట్టాలని మంత్రి చెప్పారు.మహిళలందరూ ఐక్యంగా ముందుకు వెళ్ళాలని, ప్రభుత్వంపై మీ ఆశీర్వాదం ఉండాలన్నారు. గత 10సంవత్సరాలుగా మహిళలకు వడ్డీలేని రుణాలు లేవని,కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మహిళలకు సున్నా వడ్డీ రుణాలను అందిస్తున్నామన్నారు.మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ లు,పెట్రోల్ బంకులు,బస్సులు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు.ప్రజా ప్రభుత్వంలో మహిళల సమస్యలను పరిష్కరిస్తున్నామని,రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు మీ ద్వారానే కల్పిస్తున్నామని,ఆడబిడ్డల ఆశీర్వాదం ఉండాలని కోరారు.ఈ మధ్య ఇంటింటికి సర్వే చేశామని,అందులో ఉన్నత స్థానాలు వెళ్లడానికి కారణాలు ఏంటి అని పరిశీలిస్తే డబ్బు ,కులం,మతం ఇవేమి కాదని,ఎవరైతే గొప్పగా చదువుకున్నారో ఆ కుటుంబాలు ఉన్నత స్థానాలకు వెళ్ళాయన్నారు. చదువుకుంటేనే అవకాశాలు వస్తాయని,అప్పుడే కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థానాలకు వెళ్ళాయన్నారు.ఈ చీరలు కట్టుకోవడం ద్వారా ఒక బలం ప్రభుత్వ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నా అని,నియోజకవర్గంకి 35వందల ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని, ఆ ఇల్లు చివరి దశలో ఉన్నాయన్నారు.ఇంకా కట్టుకొని వారు కట్టుకోవాలని,తరువాత మరో 35వందల ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని మంత్రి పేర్కొన్నారు.మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం,నూతన రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500కి గ్యాస్ పంపిణీ చేస్తున్నామన్నారు.ఇందిరమ్మ చీరలు ప్రతి ఇంటికి వెళ్ళి బొట్టు పెట్టీ ఈ చీరలు పంపిణీ చేయాలన్నారు.స్థలం ఉన్నవారికి మహిళా సంఘాలకు భవనాలు ఇవ్వడానికి నిధులు కేటాయిస్తామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని,మీ పిల్లలను ఉన్నతంగా చదువులు చదివించాలని కోరారు.మహిళలు ఐక్యంగా ఉన్నప్పుడే విజయాలు సాధ్యం అవుతాయని,ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా మహిళలకు పెద్దపీట వేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, తాహాశీల్దార్ మద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్,ఐకెపి ఏపిఎం శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు గందె రజిత,ఐకెపి సీసీలు దెంచనోజు సత్యనారాయణ, మహిళలు వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బీసీలను నమ్మించి మోసగించిన బిజెపి, కాంగ్రెస్

### బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్

**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే సర్పంచి ఎన్నికలలో బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక రిజర్వేషన్లు పరిమితి 50 శాతం మించకూడదనీ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 46 విడుదల చేయడానికి తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కాంగ్రెస్ బిజెపిల మోసం ఫలితమే జీవో నెంబర్ 46 విడుదల పెద్ద పెల్లి జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్ తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా 60 శాతం ఉన్న,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9ని మొన్నటికి మొన్న విడుదల చేసిందనీ, ఇప్పుడు తొమ్మిది జీవోను రద్దు చేసి 46 జీవో తీసుకొచ్చి బీసీల రాజకీయ అంచవేతకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో రెడ్లను ఎక్కువ మంది సర్పంచులుగా చేసి, సర్పంచ్ నుండి ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఉన్న వారి ప్రయోజనాల కోసమే జీవో నెంబర్ 46 ఉపయోగపడుతుందని ఈ జీవో బీసీలకు రాజకీయ కొలుతాడు లాంటిదని ఆయన మండిపడ్డారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో మద్దతు పలికారని, రాష్ట్రబంద్‌లో భాగస్వామ్యం అయ్యారని, ఇదే స్ఫూర్తితో జాతీయ పార్టీలు అయిన వీరు పార్లమెంటులో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేయడానికి ప్రయత్నం చేసి ఉంటే రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు పెద్దవద్దమైన రిజర్వేషన్లు అమలు జరిగే అవకాశం ఉండేదని, కానీ ఏమి ప్రయత్నించకుండా రిజర్వేషన్ల విషయంలో రెండు పార్టీలు కలిసి బీసీలను బలి పశువు చేశాయని ఆయన ఆరోపించారు. జీవో నెంబర్ 46ను తక్షణమే రద్దు చేయాలని, జీవో నెంబర్ 9 మాత్రమే అమలు చేయాలి ఆయన డిమాండ్ చేసి చేసి 46 జీవో ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని బీసీ సంక్షేమ సంఘం నియోజవర్గ అధ్యక్షులు తోట రాజ్ కుమార్, బీసీ సంఘం కార్యదర్శి మానుక ఓదెలు, మాజీ వార్డ్ సభ్యులు సుంచు శ్రీనివాస్, రాచకొండ సమ్మయ్య, ఆసం శ్రీనివాస్, వడ్లకొండ సంపత్, మబ్బు వెంకటేష్, దీకొండ రమేష్ పాల్గొన్నారు.



## ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదు

- విచారణ కొనసాగుతుంది, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- మరమ్మత్తుల కోసం నిధులు కేటాయిస్తాం
- విషయం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం
- హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్

**జమ్మికుంట, నవంబర్ 23 (జనంసాక్షి):** జమ్మికుంట మండల పరిధిలోని శంభునిపల్లి-గుంపుల పరిమిల సొసైటీ చెక్‌డ్యాం నష్టం వాటిల్లడం బాధాకరమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున శంభునిపల్లి పరిధిలోని చెక్ డ్యాంను ప్రణవ్ స్వయంగా వెళ్ళి పరిశీలించి,స్థానిక రైతులతో మాట్లాడారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు ఉపయోగకరంగా ఉండే చెక్ డ్యాం నిర్మాణం ఇలా నష్టం వాటిల్లడం ఎంతో బాధాకరమని, పూర్తి స్థాయి నివేదిక రాగానే బాధ్యులు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,దాంట్లో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే అధికారులతో మాట్లాడానని,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళామని వారు కూడా సానుకూలంగా స్పందించారని తక్షణమే మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తానని తెలపడం జరిగిందని,ఈ విషయమై పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుతో మాట్లాడమని ఆయన కూడా సంఘటన స్థలాన్ని పరిశీలిస్తారని అన్నారు.ఇరిగేషన్ శాఖ అధికారులు, బాంబ్ స్క్వాడ్,పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారని, రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టిన పెద్దపల్లి డీసీపీ భూక్యా రాం రెడ్డి ఐపిఎస్

**పెద్దపల్లి, నవంబర్ 23(జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ నూతన డీసీపీగా భూక్యా రామ్ రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.డీసీపి పుల్ల కరుణాకర్ స్థానం లో సీఐడీ విభాగం లో ఎస్పీగా పనిచేస్తున్న భూక్యా రామ్ రెడ్డి ఐపిఎస్ డీసీపీగా నియమితులయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్ల లోని గర్జనపల్లి కి చెందిన ఆయన 1989 బ్యాచ్ ఎస్ఐ గా పోలీస్ శాఖలో చేరి అంచలంచలుగా ఎదిగి 2020 లో ఐపిఎస్ హెూదా సాధించారు.డీసీపీ రాం రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణ, మహిళా, శిశు రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, యువతలో నేర ప్రవృత్తుల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని, ప్రతి పోలీసు సిబ్బంది సహకారంతో సమర్థవంతమైన పోలీసింగ్ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ లలో, సీఐ ల వద్ద, ఏసీపీ లను సంప్రదించాలని, సమస్య పరిష్కారం కాకపోతే డీసీపీ ఆఫీసు కు రావాలని అన్నారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా చేసే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని, గంజాయి సేవించే వారిని, నిషేదిత మత్తు పదార్థాలు అక్రమ రవాణా, సరఫరా, నిల్వ చేయడం వంటి వాటిని ఉక్కుపాదం తో అణిచివేస్తామని తెలిపారు. ఏదైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఫోన్లో నేరుగా సంప్రదించవచ్చుని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. నూతన బాధితులు చేపట్టిన డిసిపిని పెద్దపల్లి ఏసీబీ గజ్జి కృష్ణ, సిఐలు కే ప్రవీణ్ కుమార్, సుబ్బారెడ్డి, ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, మల్లేశం, అశోక్‌రెడ్డి, వేణుగోపాల్‌లు కలిశారు.

## తెలంగాణ ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**ముస్తాబాద్ నవంబర్ 23( జనం సాక్షి) :** ముస్తాబాద్ మండల కేంద్రంలో తాసిల్దార్ రామచంద్రం మండలాల్లోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ మహిళ ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదాన్ని తీసుకొని రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పెట్టిన ప్రతి పథకంలో మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళ మూర్తులను ముందుండి నడిపిస్తుంది ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మహిళలకు ఎంతో మేలు చేసింది మరియు 500 కే సిలిండర్ అలాగే 2 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు మహిళా అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పావలా వడ్డీ రుణాలను గత ప్రభుత్వం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పావుల వడ్డీ రుణాలను ఇందిరా మహిళా శక్తి స్వశక్తి గ్రూప్‌లలో జమ చేసింది. అదేవిధంగా మహిళలకు మహిళా సంఘాల ద్వారా ఐకెపి సెంటర్లను మరియు పెట్రోల్ పంపులను ఇస్తూ మహిళల అభివృద్ధిలో ప్రభుత్వం తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుంది .ఈ కార్యక్రమంలో పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, మాజీ సర్పంచులు మట్ట రమణారెడ్డి, తిరుపతి మాజీ ఎంపీటీసీలు గజ్జల రాజు గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్, డీటి నరసింహులు, శీల ప్రశాంత్, నరేష్ ,భాను , ఏపీఎం కళ్యాణి, సీసీలు, సిఏలు, మహిళా గ్రూప్ అధ్యక్షులు ప్రభుత్వ అధికారులు, జిల్లా నాయకులు ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు




## నూతన డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యంకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**చొప్పదండి/ కరీంనగర్, నవంబర్ 23 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులుగా నియమితులైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు శనివారం జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాసంలో చిత్రపటం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేతగా పనిచేసిన మేడిపల్లి సత్యం అనతి కాలంలోనే ప్రజల మన్ననలు పొంది, ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడమే కాకుండా నియోజకవర్గ కార్యకర్తల కష్టసుఖాలను పంచుకోవడంలో ముందుంటున్నారని కాంగ్రెస్ పార్టీ యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ పెద్దలందరి ఆశీస్సులతో శనివారం రోజు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులవడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు నూనె గోపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్, గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్, కోల ప్రభాకర్, బైరిశెట్టి సంపత్, కుంభాల రాజకుమార్, దొంతి గోపి తదితరులు పాల్గొన్నారు.



### 'వీఆర్వోలు - వీఆర్ఏల సేవలను గుర్తించి'

## గ్రామ పరిపాలన అధికారులుగా పునర్నియామకం

- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉద్యోగుల కృతజ్ఞతలు

**కరీంనగర్, నవంబర్ 23 (జనంసాక్షి) :**


గత ప్రభుత్వం వీఆర్ఓలు, వీఆర్ఏలను అవినీతి ఆరోపణలతో ముద్ర వేస్తూ రెవెన్యూ వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ నిన్నటివరకు నిశ్శబ్దంగా సేవలు అందించిన చిన్న ఉద్యోగుల హృదయాలను తీవ్రంగా కలిచివేసింది. వివిధ శాఖలకు బదిలీలు చేయడం వల్ల వారి ఉద్యోగ భవిష్యత్తు అనిశ్చితిలో పడింది. అలాంటి పరిస్థితుల్లో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్వోలు, వీఆర్ఏల సేవలను గుర్తించి మళ్లీ గ్రామ పరిపాలన అధికారులుగా నియమించడం ఉద్యోగుల్లో నూతన ఆశను కలిగించింది. ఈ నిర్ణయానికి వీఆర్వోల తరఫున ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

అయితే, ఒక కీలక సమస్య ఇప్పటికీ పరిష్కార దశలోనే ఉంది. రెవెన్యూ విఆర్వో వ్యవస్థ రద్దు సమయంలో ఇతర డిపార్ట్మెంట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా బదిలీ అయిన ఉద్యోగులు తిరిగి రెవెన్యూ శాఖకు వచ్చినప్పటికీ, అక్కడ చేసిన సర్వీస్‌ను ప్రస్తుతం పరిగణలోకి తీసుకోవడం లేదు. దీని వల్ల పదోన్నతుల విషయంలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీఆర్వోలు ప్రారంభం నుండే రెవెన్యూ శాఖలో సేవలందించిన ఉద్యోగులైనందున, తమ గత సర్వీసును న్యాయబద్ధంగా లెక్కించవలసినదిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఉద్యోగులు తమ విజ్ఞాపన పత్రాన్ని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ కి టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ద్వారా అందజేశారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, మీ ఆవేదనలో పూర్తి న్యాయం ఉంది. గ్రామ ప్రజలకు అండగా ఉండి ప్రజా సేవను నిర్వర్తించేది గ్రామ పరిపాలన అధికారులు, రెవెన్యూ వ్యవస్థలో మీకు ఉన్న అనుభవం అమూల్యం, గత సర్వీసును పరిగణలోకి తీసుకుని పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని, ప్రజా సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేయడంలో మీ పాత్రను ప్రభుత్వం గుర్తించేలా నివేదిక అందిస్తానని అన్నారు.



**ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు**

గత ప్రభుత్వం కారణంగా కోల్పోయిన సర్వీసును పరిగణలోకి తీసుకోవాలని, ఇతర డిపార్ట్మెంట్లలో జూనియర్ అసిస్టెంట్లుగా పనిచేసిన సేవా కాలాన్ని లెక్కించాలని, పదోన్నతుల విషయంలో పూర్తి న్యాయం కల్పించాలని, గ్రామస్థాయిలో ప్రజలకు చేరువగా పనిచేసే ఉద్యోగుల అనుభవాన్ని గౌరవించాలని, గతంలో ఉన్న 60 ,40 జీవోను సవరించి 50, 50 జీవో తీసుకువచ్చి మాకు సమన్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగం లక్ష్మణ్ రావు, రాగి శ్రీనివాస్, గంగారపు రమేష్, పోలు కిషన్, గ్రామ పరిపాలన అధికారులు, నారాయణ, గాలి బాలాజీ, పున్న పరిశయ్య, పిట్టల దుర్గ ప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ పాఠశాలలో అధిక వసూళ్లు

**ముస్తాబాద్ నవంబర్ 23 (జనంసాక్షి) :** ప్రభుత్వం నిర్దేశించిన పరీక్ష ఫీజుల కంటే అదనంగా విద్యార్థుల నుండి వేల రూపాయలను కొన్ని ప్రైవేటు పాఠశాలలు వసూళ్లు చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముస్తాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ పాఠశాల ఒకటో తరగతి విద్యార్థుల నుండి రూ.500 పరీక్ష ఫీజు వసూలు చేయడం స్థానిక తల్లిదండ్రుల్లో ఆగ్రహం రేకెత్తించింది. ఒకటో తరగతికి పరీక్ష ఫీజు అనే పద్ధతి లేదని చెప్పుకుంటూనే, అదే పేరుతో డబ్బులు తీసుకోవడం పాఠశాల యాజమాన్యం తీరుపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చిన్నారుల చదువు పేరుతో ఇలాంటి వసూళ్లు చేయడం ఎంతవరకు సముచితం అనే ప్రశ్న గోష పడుతోంది.ఇదే సమయంలో ప్రైవేట్ పాఠశాల పదో తరగతి పరీక్షల పేరుతో ప్రతి విద్యార్థి నుండి రూ.2700 వసూలు చేస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ నిర్ణయించిన ఫీజు పరిమితులను పట్టించుకోకుండా, స్వేచ్ఛగా రుసుములు విధించడం విద్యార్థుల కుటుంబాలను ఆర్థికంగా పడగొడుతోందని వారు మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉచిత పరీక్షలు జరుగుతుండగా, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ భారీ ఫీజులు ఏ ఆధారంపై వసూలు చేస్తున్నారని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే ఈ దోపిడీకి కారణమా. లేక అధికారులకు సమాచారం ఉన్నా ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారా. అనే అనుమానాలు తల్లిదండ్రులలో వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి. చిన్నారుల విద్య పేరుతో ఆర్థిక భారం మోపే పాఠశాలలకు చెక్ పెట్టే సమయం వచ్చిందని, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటం విద్యాశాఖ బాధ్యత అని తల్లిదండ్రులు స్పష్టం చేశారు. విద్యాశాఖ అధికారుల తీరుపై అనుమానాలు ఎన్నో. అనుమతి లేకుండా కొంతమంది పాఠశాలలను నిర్వహించడమే కాకుండా వారి తల్లిదండ్రుల నుండి ఫీజుల పేరుతో ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న సంబంధిత పాఠశాలలపై చర్యలు తీసుకునే అధికారులే కరువయ్యారని పలువురు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తూ ఒకటవ తరగతికి కూడా 500 రూపాయల పరీక్ష ఫీజును వసూళ్లు చేసిన ఘనత పాఠశాలకే దక్కింది. మరి ఒకటో తరగతి పరీక్ష ఫీజును తీసుకోమని ఏ ప్రభుత్వం ఆ పాఠశాలకు అనుమతి ఇచ్చిందో అర్థం కావడం లేదని కొంత మంది తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు ఉండడం వల్లే కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ఇటువంటి ఆర్థిక దోపిడీ పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# డీసీసీ పీఠంపై "సంగీతం"

- బీసీలకు ప్రాధాన్యం.. సీనియార్టీకి పెద్దపేట
- జిల్లాలోని బీసీ సామాజిక వర్గంపై ప్రత్యేక దృష్టి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో. నవంబర్ 23. (జనంసాక్షి) :** ఊహాగానాలకు తెరదించుతూ అనూహ్యంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పీఠం (డీసీసీ)పీఠంపై సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్ ను వరించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనేకమంది కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు డి.సి.సి. పీఠంపై దృష్టి సారించిన ఆశావాహులపై అనేక ఊహాగానాలు వినిపించాయి. అయితే చివరకు సిరిసిల్ల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్ ను డీసీసీ పీఠం వరించిన విషయం తెలిసిందే. డీసీసీ పీఠం సంగీతం శ్రీనివాస్‌ను వరించ డం వెనుక కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల పట్టణంలో అత్యధికంగా ఉన్న బీసీ సామాజిక వర్గాన్ని కాంగ్రెస్ పార్టీ వైపు నడిపించే దశగా వ్యూహా త్మకంగా పావులు కదిపినట్లు తెలుస్తోంది. బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీ ఇస్తుందనే సంకేతాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు అవకాశాలు ఉన్నాయని అధిష్టానం భావించినట్లు తెలుస్తోంది. మరో అంశం కూడా ప్రధానంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముందు చూపుతో వ్యవహరించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి నాయకుడికి తప్పక గుర్తింపు ఉంటుందనేది సంగీతం శ్రీనివాస్‌ను డీసీసీ పీఠంపై నిలబెట్టడం ఉదాహరణగా నిలుస్తుందని కొందరు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా శ్రీనివాస్ కు గుర్తింపు ఉంది. జిల్లా సాధన ఉద్యమంతో పాటు అనేక ప్రజా పోరాటాలలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ముందున్న సంగీతం శ్రీనివాస్‌ను డీసీసీ పీఠం వరించడం పట్ల కాంగ్రెస్ పార్టీలోని అన్ని వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# డీసీసీ అధ్యక్షులుగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

- 'ఖని' ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ సంబరాలు



**గోదావరిఖని, జనంసాక్షి :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ రెండవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ సామాన్య కార్యకర్త నుండి యువజన కాంగ్రెస్, కాంగ్రెస్‌లో క్రియాశీలక పాత్ర పోషించి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి శిష్యునిగా.. షాప్ చైర్మన్‌గా పనిచేసి అందరి మన్ననలు పొందారన్నారు. అనంతరం 2023 సాధారణ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొంది అధిష్టానం తన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఏఐసీసీ అవకాశం కల్పించారన్నారు. అధ్యక్ష పదవికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్‌బాబుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, రవికుమార్, దీటి బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, కొప్పుల శంకర్, చుక్కల శ్రీనివాస్, నాయిని ఓదెలుయాదవ్, ఆడెపు రవి, బుచ్చిరెడ్డి, దూళికట్ట సతీష్, గడ్డం శ్రీనివాస్, సన్నీ, పంజా శ్రీనివాస్, ఫజల్, దశరథం, బూర్ల శ్రీనివాస్, వంశీ, కుంట సది, నాగభూషణంగౌడ్, గుమ్మడి రవి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశంలోని కమ్యూనిస్టులంతా ఏకంకావాలి

- సీపీఐ వంద సంవత్సరాల ఉత్సవాలను జయప్రదం చేయాలి
- కార్మిక కుటుంబాల సమ్మేళనంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని





**గోదావరిఖని, జనంసాక్షి :**
భారతదేశంలో సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా దేశంలో వంద సంవత్సరాలుగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి), అర్జీ-వన్ బ్రాంచి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్మిక కుటుంబాల సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మావోయిస్టులు ఆయుదాలను వదిలి జనజీవన స్రవంతిలోకి వచ్చి కమ్యూనిస్టుల పునరేకేకరణకు కృషి చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కాగార్‌ను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగారు పేరుతో వందలాది మందిని చంపుతున్న సుప్రీంకోర్టు సుమోటోగా కేసును స్వీకరించడం లేదని అన్నారు. దేశంలో బడుగు బలహీన వర్గాలు పేద ప్రజల అభ్యున్నతికి వంద సంవత్సరాలుగా పోరాడుతున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. సింగరేణిలో 1942లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ని ఏర్పాటు చేసి అనేక కార్మిక హక్కుల కోసం ఎఐటియుసి పోరాటాలు నిర్వహించిందని అన్నారు.
శేషగిరిరావు, మఖ్దూం మోహియొద్దీన్, సర్వదేవబట్ల రామనాథం, నల్లమల్ల గిరిప్రసాద్, మనుబోతుల కొమరయ్య, విఠల్‌రావు లాంటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు యూనియన్‌ను స్థాపించి కార్మిక హక్కుల కోసం నిరంతరం కృషి చేశారని, భాస్కరరావు, కత్తుల కొమురయ్య, చంద దుర్గయ్య, పి. నరసయ్య, వి.టి.అబ్రహం లాంటి కార్మిక నాయకులు ప్రాణ త్యాగం చేశారని, త్యాగాల చరిత్ర కలిగిన యూనియన్ ఎఐటియుసి తప్ప మరొకటి లేదని ఆయన తెలిపారు. యూనియన్ శ్రేణులంతా పార్టీలో మమేకమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటాలని పిలుపునిచ్చారు బిజెపి లాంటి మతోన్మాద పార్టీలు మతోన్మాదాన్ని ముందు పెట్టి అభ్యుదయ వాదులందరినీ లేకుండా చేస్తుందని బిజెపి అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. గోదావరిఖనిలో వంద కుటుంబాలకు సన్మానం చేసి కమ్యూనిస్టు కుటుంబాలుగా తీర్చిదిద్దిన స్థానిక నేతలను ఆయన అభినందించారు.
రాబోయే కాలంలో కమ్యూనిస్టు పార్టీని పారిశ్రామిక ప్రాంతంలో బలోపేతం చేయాలని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు ఎఐటియుసి మాత్రమే సాధించిందని మరిన్ని కార్మికుల హక్కుల సాధన నిరంతరం కృషి చేస్తుందని వారు తెలిపారు. అదేవిధంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం మాట్లాడుతూ సిపిఐ వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు దేశ వ్యాప్తంగానే కాకుండా 42 దేశాల నుంచి ప్రతినిథులు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఎగిరే జండా ఎర్ర జెండా మాత్రమేనని సుదీర్ఘ త్యాగాలు కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ మాట్లాడుతూ సింగరేణి లో వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగ రీత్యా గోదావరిఖనికి వచ్చి స్థిరపడ్డ కార్మిక కుటుంబాల ఐక్యత కోసం ఒకే వేదికపైకి తీసుకురావడం సంతోషకరంగా ఉందని, ఇంట్లో ఉన్న మహిళల ప్రోత్సాహంతోనే వివిధ రంగాల్లో పురుషులు రాణిస్తున్నారని, మగ వారితో పాటు ఆడవారు కూడా పార్టీ, యూనియన్ అభ్యున్నతికి కృషి చేయాలని ఆయన కోరారు. ఎన్నడు లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున కార్మిక కుటుంబాలకు చెందిన మహిళలు ఈ సమ్మేళనంలో పాల్గొనడాన్ని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.
సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సమ్మేళనంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాష్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు గౌతం గోవర్ధన్, గోసిక మోహన్, కె.కనకరాజు, కన్నం లక్ష్మినారాయణ, కందుకూరి రాజారత్నం, మోటపలుకుల రమేశ్, రంగు శ్రీను, మడికొండ ఓదెమ్మ, ఆసాల రమ, విజయలక్ష్మి, ప్రీతం, సూర్య, ఎం. ఎ.గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి కళాకారులు ఎజ్జ రాజయ్య, దప్పు రాజు, జూల మోహన్ తదితరులు విప్లవ గేయాలు ఆలపించారు.



# పెట్రోల్ బంకుల్లో కానరాని సౌకర్యాలు

## నిరుపయోగంగా గాలినింపే యంత్రాలు

- వినియోగదారులతో సిబ్బంది దురుసు ప్రవర్తన
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- జోగులాంబ గద్వాల జిల్లాలో 77 పెట్రోల్ బంకులు

**తనిఖీలేవి ?**
పెట్రోల్ బంకుల్లో సేవలపై సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదు. తనిఖీలు కూడా చేయడం లేదు. పెట్రోల్ బంకుల వద్ద వినియోగదారులు తమకు జరిగిన నష్టంపై ఆందోళన చేసినప్పుడు మాత్రమే హడావుడి చేస్తున్న అధికారులు ఆ తర్వాత ఆటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికారులు తనిఖీ చేసి లేకుంటే జరిమానా విధించవచ్చు. లేదా బంకులను మూసివేయవచ్చు. కానీ ఇప్పటి వరకు ఇలా జరిగిన దాఖలా ఒక్కటి కూడా లేదు. ప్రతీ లీటరుపై వ్యాట్ రూపంలో చెల్లిస్తున్న రుసుముతో బంకుల్లో వినియోగదారులకు కల్పించాల్సిన సౌకర్యాల గురించి చాలా మందికి తెలియదు. బంకుల వద్ద వినియోగదారులకు కొన్ని సౌకర్యాలు కచ్చితంగా కల్పించాల్సి ఉంటుంది. ఆ సౌకర్యాల గురించి అడిగే హక్కు వినియోగదారులకు ఉంది.



**రాజోలి, నవంబర్ 23 (జనంసాక్షి) :** పెట్రోల్ బంకుల్లో వినియోగదారులకు చట్టబద్ధంగా అందించాల్సిన సేవలను నిర్వాహకులు గాలికి వదిలేస్తున్నారు. నిబంధనల ప్రకారం కల్పించాల్సిన మౌలిక సదుపాయాలకు తిలోదకాలు ఇస్తున్నారు. పెట్రోల్ బంకుల్లో ఇంధనాన్ని విక్రయించడమే కాదు. వినియోగదారులకు వాటిల్లో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసింది. కానీ అవి ఎక్కడా అమలు కావడం లేదు. తనిఖీ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఆదివారం "జనంసాక్షి" ఆధ్వర్యంలో పరిశీలన చేయగా చాలా బంకుల్లో ఎలాంటి నిబంధనలు పాటించడం లేదు.

**వాహనదారుల సొమ్ముతోనే..**
పెట్రోల్ బంకుల్లో కనీస సౌకర్యాలను కల్పించడానికి వాటి నిర్వాహకులు సొంత డబ్బులు ఖర్చు పెడుతున్నది ఏమీ లేదు. అది వినియోగదారుల నుంచి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నదే. లీటరు పెట్రోల్ లేదా డీజిల్‌కు వినియోగదారుడు పెట్రోల్ బంకుల వారికి 4నుంచి 6 పైసలు మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణ కోసం చెల్లిస్తున్నాడు. టాయిలెట్ నిర్వహణ వ్యయం కింద అన్ని పెట్రోల్ బంకులు వినియోగదారురుల నుంచి ఈ విధంగా వసూలు చేస్తుంటారు. సగటున ఒక పెట్రోల్ బంకులో రోజుకు 10వేల లీటర్ల చమురు అమ్మితే టాయిలెట్స్ నిర్వహణ వ్యయం కింద ఆ బంకుకు వచ్చే ఆదాయం రోజుకు రూ. 600 అంటే నెలకు రూ.18వేలు అన్నమాట. ఈ డబ్బుతో టాయిలెట్, మంచినీరు ఇతర సౌకర్యాలను అందించాల్సిన బాధ్యత పెట్రోల్ బంకులదే. చాలా మంది ప్రయాణంలో ఉన్నవారు టాయిలెట్ అత్యవసరం అయినప్పుడు పబ్లిక్ టాయిలెట్స్ కోసమో, నిర్మానుష్య ప్రదేశాల కోసమో వెతుకుతారు. కానీ పెట్రోల్ బంకుకు వెళ్లరు. అత్యవసర సమయాల్లో దర్జాగా బంక్‌ల్లోని టాయిలెట్లకు వెళ్లవచ్చు. అది వినియోగదారుల హక్కు.

**టైర్లలో గాలి**
పెట్రోల్‌బంకుల్లో వినియోగదారుల వాహనాల టైర్లకు గాలిని ఉచితంగా నింపాలి. ప్రతీబంకులో గాలి నింపే యంత్రం విధిగా ఉండాలి. వాహనదారులు టైర్లలో గాలి నింపమని కోరితే కొన్ని బంకుల్లో నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారు. యంత్రం పని చేయడం లేదని, సిబ్బంది లేరని తప్పించుకుంటున్నారు. నగర శివారు ప్రాంతాల్లోని బంకుల్లోకి లారీలు, ట్రక్కుల వంటి భారీ వాహనాలు వస్తుంటాయి. వాటికి సైతం గాలి నింపేందుకు నిర్వాహకులు తిరస్కరిస్తున్నారు. చాలాచోట్ల యంత్రాలు కనిపించకుండా ఏర్పాటు చేసి వాడకుండా వదిలేస్తున్నారు. కొన్ని బంకుల్లో టైర్లకు గాలి నింపేందుకు సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారు. ద్విచక్రవాహనానికి రూ.5, కార్లు, ఇతర భారీ వాహనాలకు రూ.10 అడిగి మరీ తీసుకుంటున్నారు. గాలి యంత్రాలను బంకు నిర్వాహకులు సొంత ఖర్చుతో ఏర్పాటు చేసినవి కావు. చమురు సంస్థలే ఏర్పాటు చేస్తాయి. అలాగే ట్యూబ్‌లెస్ టైర్లలో నైట్రోజన్ నింపాలి. ఈ సౌకర్యం కొన్ని బంకుల్లో కల్పించడం లేదు.

**ఫిర్యాదుల పెట్టె ఏదీ?**
ప్రతీ బంకులో ఫిర్యాదు పెట్టే లేదా రిజిస్టర్ అందుబాటులో ఉంచాలి. ఇందులో వినియోగదారులు తమ ఫిర్యాదులను నమోదు చేయవచ్చు. పలు పెట్రోల్ బంకుల్లో కల్తీపెట్రోల్ అమ్ముతున్నారన్న ఫిర్యాదులు తరుచూ వినపడుతున్నాయి. వాహనదారుడికి అనుమానం కలిగినా, లేదా నిజంగానే కల్తీ పెట్రోల్ పోసినా, తక్కువ పోసినా, ఫిల్లింగ్ మిషన్లు సాంకేతిక లోపం వల్ల సరిగా పని చేయకపోయినా ఫిర్యాదు నమోదు చేయడానికి ఈ ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలి. అలాంటి దాఖలాలేవి కనిపించడం లేదు.

**సిబ్బంది దురుసుతనం**
పెట్రోల్ బంకుల్లో పని చేసే కొందరు సిబ్బంది వినియోగదారుల పట్ల తరుచూ దరుసుగా ప్రవరిస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. బంకుల్లో పెట్రోల్, లేదా డీజిల్ పోయించుకునే క్రమంలో సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ఇంధనం తక్కువ పోయడం పరిపాటిగా మారింది. ఇదేమిటని ప్రశ్నించిన వాహనదారుల పట్ల దురుసుగా ప్రవరిస్తున్నారు. అంతగా అయితే మరో లీటరు పోయించుకుని చూడు అని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని వినియోగదారులు వాపోతున్నారు.

**ఫిర్యాదు చేయడం ఎలా?**
బంకుల్లో సదుపాయాలు ఏ ఒక్కటి లేకపోయినా, సిబ్బంది దురుసుగా ప్రవర్తించినా వినియోగదారులు నేరుగా ఫిర్యాదు చేయొచ్చు. చిరునామా, ఇతర సమాచారం ఇస్తే..సంబంధితధికారులు సంస్థ వారిపై చర్యలు తీసుకుంటుంది.
ఇండియన్ ఆయిల్: 1800 2333 555
భారత్ పెట్రోలియం : 1800 22 4344
నయారా : 1800 1200 330
రిలయన్స్ : 1800 891 9023

### కరీంనగర్ స్వశక్తి మహిళాభవన్ లో మహిళలకు

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల - సుడా చైర్మన్ కోమటిరెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 23 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాల వారు ఘనంగా పండుగలను జరుపుకోవాలని పండగ కానుకలను అందించిన మొట్టమొదటి వ్యక్తి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అని గంగుల అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కరీంనగర్ లోని స్వశక్తి మహిళాభవన్ సమావేశ మందిరంలో ఆదివారం రోజు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఇందిర మహిళ శక్తి పథకం కింద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అందరూ పండుగలకు కొత్త బట్టలు కొనుక్కొని వేడుకలు జరుపుకోలేరని భావించి అలాంటి వారి కోసం కొత్త బట్టలను పంపిణీ చేయడం ఆనాడు కెసిఆర్ ప్రారంభించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ పండగ వచ్చిన ప్రజలు కొత్త బట్టలు కట్టుకొని సుఖసంతోషాలతో పండగలు జరుపుకోవాలని భావించి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగించడం సంతోషదాయకం అన్నారు. తోబుట్టువుకు సారె పెట్టిన విధంగా భావిస్తున్నామని చాలా సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, కొత్తపెల్లి మండల మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ గౌడ్, గ్రామీణ అభివృద్ధి శాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తిరుపతి, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి జె. రవికుమార్, బిఆర్ఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విద్యా సర్టిఫికెట్లు గ్యాంగ్ అరెస్ట్

**రాజేంద్రనగర్, నవంబర్23(జనంసాక్షి) :** నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో నకిలీ విద్యా సర్టిఫికెట్లు తయారు చేసి విక్రయిస్తున్న గ్యాంగ్‌ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నార్సింగ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి ప్రకారం ఈ నెల 22న విశ్వసనీయ సమాచారంపై నార్సింగి చింత చెట్టు ప్రాంతంలో పహారా ఏర్పాటు చేసిన పోలీసులు ఐదుగురు వ్యక్తులను పట్టుకున్నారు. ప్రధాన తయారీదారుడు మీర్జా అక్తర్ అలీ బైగ్ అస్లాం , డిమాండ్ సేకరణ మధ్యవర్తి మహ్మద్ అజాజ్ అహ్మద్, కొనుగోలుదారులు వడ్డేపల్లి వెంకట్ సాయి, విస్తాలా రోహిత్ కుమార్, సత్తూరి ప్రవీణ్ – నకిలీ బి.టెక్ సర్టిఫికేట్ కొనుగోలు చేసి పట్టుబడిన వారి వద్ద నుండి ఎస్ఆర్ఎం యూనివర్శిటీ, బెంగుళూరు సిటీ యూనివర్శిటీ పేర్లతో ఉన్న నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు, మెమోలు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు, బోనాఫైడ్‌లు ఇతర నకిలీ రికార్డులు అలాగే మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు సర్టిఫికెట్ల తయారీ, ముద్రణ, విక్రయం వంటి కార్యకలాపాల్లో పాల్గొన్నట్లు ఒప్పుకున్నారు. పోలీసులు పంచనామా జరిపి స్వాధీనం చేసిన నకిలీ రికార్డులను సీజ్ చేశారు. అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయ రిమాండ్‌కు తరలించారు.

# తలకొండపల్లిలో సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

- బీసీలకు ఒక స్థానం తగ్గడంపై మండిపడుతున్న నేతలు
- మొత్తం 32 గ్రామాలకు రిజర్వేషన్ జాబితా విడుదల
- ఎస్టీలకు 10, జనరల్‌కు 12, ఎస్సీలకు 6, బీసీలకు 4
- గత ఎన్నికలతో పోలిస్తే బీసీలకు ఒక్క స్థానం తగ్గింపు
- "జనాభా ప్రాతిపదికన అన్యాయం జరిగింది" అంటూ ఆందోళన



**తలకొండపల్లి, నవంబర్ 23 జనంసాక్షి:** తెలంగాణలో రాబోయే గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం సర్పంచ్ పదవుల రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదివారం ఖరారు చేసింది. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని 32 గ్రామ పంచాయితీలకు కేటాయించిన రిజర్వేషన్లు అధికారికంగా ప్రకటించగానే రాజకీయ కలకలం మొదలైంది. ముఖ్యంగా బీసీలకు గత ఎన్నికల్లో 5 స్థానాలు కేటాయించగా ఈసారి కేవలం 4 స్థానాలకే పరిమితం కావడంతో బీసీ సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
మండలంలో జనరల్ విభాగంలో 12 స్థానాలు (6 మహిళలు, 6 ఓపెన్), ఎస్టీలకు 10 స్థానాలు (5 మహిళలు, 5 ఓపెన్), ఎస్సీలకు 6 స్థానాలు (3 మహిళలు, 3 ఓపెన్), బీసీలకు 4 స్థానాలు (2 మహిళలు, 2 ఓపెన్) కేటాయించారు. జనరల్ మహిళలకు బల్మలపల్లి తాండ, చీపునుంతల, దేవునిపడకల్, ఖానాపూర్, పడకల్, వెంకటాపూర్ గ్రామాలు దక్కగా, లింగరావుపల్లి, మాదాయపల్లి, తలకొండపల్లి, వీరన్నపల్లి, వెంకట్రావుపేట, వెంకటాపూర్ తాండలు జనరల్ ఓపెన్‌గా ఖరారయ్యాయి. బీసీ మహిళలకు చౌదర్‌పల్లి, రాంపూర్ గ్రామాలు కేటాయిస్తే చుక్కాపూర్, జూలపల్లి బీసీ ఓపెన్‌గా నిర్ణయించారు. ఎస్టీ మహిళలకు చెన్నారం, గడ్డమీది తాండ, హర్యానాయక్ తాండ, కోరింతకుంట తాండ, తుమ్మలకుంట తాండ దక్కగా, గౌరీపల్లి, పడమటి తాండ, పాతకోట తాండ, పూల్‌సింగ్ తాండ, పెద్దూరు తాండ ఎస్టీ ఓపెన్‌గా ప్రకటించారు.
బీసీలకు ఒక్క స్థానం తగ్గడం పట్ల మండలంలోని బీసీ సంక్షేమ సంఘాలు, రాజకీయ నాయకులు మండిపడుతున్నారు. "2011 జనాభా గణాంకాల ప్రకారం రిజర్వేషన్లు కేటాయిస్తామని ప్రభుత్వం చెప్పింది. మా జనాభా ప్రాతిపదికన ఈ తగ్గింపు ఎలా వచ్చిందో అర్థం కావడం లేదు" అని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బీరం శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు వినతిపత్రాలు సమర్పించి రిజర్వేషన్ల సవరణ కోరనున్నట్టు పలువురు బీసీ నాయకులు తెలిపారు. ఈ రిజర్వేషన్లతో మండలంలో ఎన్నికల సంగ్రామం మరింత ఉధృతమవుతుందన్న చర్చ జోరుగా సాగుతోంది.

# నిద్రమత్తుల్లో రెవెన్యూ అధికారులు

- ఆర్డీఓ పర్యవేక్షణ లోపం
- ప్రభుత్వ భూమిని కాపాడడంలో తహసీల్దార్ విధులలో నిర్లక్ష్యం



**మేడ్చల్, జనంసాక్షి:**
మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం గ్రామ పరిధిలో గల సర్వేనెంబర్ 374, 375లో గల నక్షబాట రోడ్డును కబ్జా చేస్తున్నట్లు రాజబొల్లారం గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు మేడ్చల్-మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్‌కు ఆదివారం ఆయన నివాసంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ గ్రామ నక్ష రోడ్డును కబ్జా చేయడం సమంజసం కాదని అందులోనూ రెవెన్యూ అధికారులకు గత నెల 19న ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం విడ్డూరమని అన్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురైన రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోతే భవిష్యత్ తరాలకు ప్రభుత్వ భూములే అందుబాటులో ఉండవని తద్వారా వివిధ రకాల అభివృద్ధి పనుల నిమిత్తం భూమి కావాలన్నా భూ సేకరణలో తీవ్ర సమస్య ఏర్పడుతుందన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు విధులలో నిర్లక్ష్యం వహించిన రెవెన్యూ అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రభుత్వ భూమిని కాపాడడంలో నిర్లక్ష్యం**
సాధారణంగా ప్రభుత్వ భూముల పరిరక్షణలో ప్రభుత్వ రికార్డుల ఆధారంగా సర్వేయర్ భూములను సర్వే చేసి ప్రభుత్వ హద్దులు నిర్ణయించాల్సిన బాధ్యత సర్వేయర్ పైన ఉంటుంది. అయినప్పటికీ సర్వేయర్ వినోద్ కుమార్ కావాలనే సర్వే పనులలో నిర్లక్ష్యం వహించడంతో భూకబ్జాదారులకు మద్దతు పలికినట్లుగా ఉందని గ్రామస్తులు ఆరోపించారు. ఇంత జరుగుతున్న చర్యలు తీసుకోవాల్సిన మండల తహసీల్దార్, ఆర్డీఓలు సైతం చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని గ్రామస్తులు రెవెన్యూ అధికారులను ప్రశ్నిస్తున్నారు.

**ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ఆదేశాలు**
రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం రోడ్ల కబ్జాతో అటు ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా భూమిని ఆక్రమిస్తే సహించేది లేదని ఇటీవల ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలు పాటించాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏ మేరకు సమంజసమని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఇట్టి విషయంలో తగు విచారణ చేపట్టి ప్రభుత్వ స్థలాలను కాపాడడమే కాకుండా విధులలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేస్తున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- హుస్నాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ లో మహిళలకు ప్రత్యేక యూనిట్లు పెట్టుకోవటానికి అవకాశాలు కల్పిస్తాం
- గౌరవెల్లి ప్రాజెక్ట్ పై సుప్రీం కోర్టు కేసు తొలగింది ..హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తాం
- శిల్పారామం లాగ హుస్నాబాద్ అమరవీరుల స్థూపం వద్ద 10 ఎకరాల్లో మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్
- గ్రామగ్రామాన పండగలా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ




హుస్నాబాద్ (జనంసాక్షి) : ప్రజా పాలన ప్రభుత్వం కోటి మంది మహిళలకి అందిస్తున్న సారే లు గ్రామగ్రామాన పండగ వాతావరణంలో పంపిణీ జరుగుతుంది. హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కోహెడ, చిగురు మామిడి, సైదాపూర్, ఎల్కతుర్తి భీమదేవరపల్లి,అక్కన్నపేట, హుస్నాబాద్ మండల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాల్లో ఆడపడుచులకు బొట్టు పెట్టీ ప్రభుత్వం అందిస్తున్న సారే ను సోదరుడి లాగ అందించారు. గతంలో ఇచ్చిన చీరల కన్నా ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరలు చాలా బాగున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉక్కు మహిళా ఇందిరా గాంధీ జయంతి నుండి మహిళలకు మహిళా సంఘాల చేత 18 సంవత్సరాల పైబడిన ప్రతి మహిళకు ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టీ సారే (చీర) అందిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గౌరవెల్లి ప్రాజెక్ట్ కు సుప్రీం కోర్టు లో ఉన్న కేసు అడ్డంకులు తొలగాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాలువల భూసేకరణకు రైతులు మద్దతు తెలపాలని త్వరలోని కాలువల తవ్వకాలు ప్రారంభించి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ అమరవీరుల స్థూపం వద్ద శిల్పారామం మాదిరి 10 ఎకరాల్లో మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేసి అన్ని రకాల వస్తువులు అమ్ముకోవచ్చన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందనీ .10 సంవత్సరాలుగా గత ప్రభుత్వం లో ఒక్క కొత్త రేషన్ కార్డు రాలేదనీ, దొడ్డు బియ్యం తినే పరిస్థితి లేదనీ విమర్శించారు.ప్రజా పాలన ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ,500 కి గ్యాస్ అందిస్తున్నామని ,తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడికి వెళ్లాలన్న ఆర్టిసిల్ మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళలకు మహిళా క్యాంటీన్ లు సోలార్ పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, అగ్రికల్చర్ , సేరికల్చర్ ,హార్టికల్చర్ లలో ఉపాధి అవకాశాలు కల్పిస్తుందనీ మంత్రి పేర్కొన్నారు. హుస్నాబాద్ లోని ఏడు మండలాలు ఏడు మెడికల్ కాలేజీల ద్వారా దత్తత ఇచ్చి మెడికల్ క్యాంపులు పెడుతున్నామన్నారు. ఎంఎన్జి బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ద్వారా కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేస్తామని ,కరీంనగర్ లయన్స్ క్లబ్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు. హుస్నాబాద్ ను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మార్చమని ప్రతి గ్రామగ్రామాన స్టీల్ బ్యాంక్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మహిళలు తమ పిల్లలకు విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం చేసిన ఇంటింట సర్వే లో ఉన్నత చదువులు చదివిన కుటుంబాలు మాత్రమే ఉన్నత స్థాయిలో ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో మొదటి దశలో మంజూరు అయిన 3500 ఇందిరమ్మ ఇళ్లు వేగంగా పూర్తవుతున్నాయని త్వరలో మరో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని హామీ ఇచ్చారు.అన్ని మండలాల్లో మండల సమైక్య లకు , గ్రామ సమైక్య లకు స్థలాలు సేకరించి భవనాల కోసం నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రతి మహిళకు ఒక సోదరుడు లాగ మీ అందరికీ అండగా ఉంటామనీ భవిష్యత్ లో మహిళలు ఆర్థికంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిద్దిపేట ,కరీంనగర్, హనుమకొండ కలెక్టర్లు హైమవతి , పమేలా సత్పతి, స్నేహ శబరిష్, అడిషనల్ కలెక్టర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు,ఇతర ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

# చలికాలంలో రహదారి భద్రత పాటించాలి

- 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీసు శాఖ సూచనలు



హైదరాబాద్, నవంబర్ 23 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ రాష్ట్రంలో రహదారి భద్రతను పెంపొందించే లక్ష్యంతో 'అరైవ్ అలైవ్' పేరుతో ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిన విషయం విధితమే. ఈ కార్యక్రమంద్వారా, ముఖ్యంగా చలికాలంలో పొగమంచు కారణంగా సంభవించే ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన కీలక సూచనలను పోలీస్ శాఖ పత్రిక ప్రకటన ద్వారా విడుదల చేసింది. చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రోడ్డు, ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు, జంతువులు, ట్రాఫిక్ సిగ్నల్స్ సరిగ్గా కనిపించవు. ముందున్న వాహనం లేదా ఆగి ఉన్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టమవుతుంది. ఈ నేపథ్యంలో, డ్రైవర్లు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను సమర్థవంతంగా నివారించవచ్చని తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ సూచించింది.

**చలి కాలంలో డ్రైవర్లు తీసుకోవలసిన కీలక జాగ్రత్తలు**

ముందుగానే ప్రయాణం మొదలుపెట్టండి. పొగమంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి గమ్యస్థానానికి చేరుకోవాల్సిన సమయాన్ని దృష్టిలో ఉంచుకొని, నిర్ణీత సమయం కంటే కొద్దిగా ముందుగానే బయలుదేరండి. తొందరపాటును నివారించడం ద్వారా డ్రైవింగ్ పై ఏకాగ్రత పెరుగుతుంది. అతివేగం, ఓవర్ టేకింగ్‌కు దూరంగా ఉండండి. ముందున్న వాహనాలు, రోడ్డు స్పష్టంగా కనిపించనందున అతివేగం, ఓవర్ టేకింగ్ అత్యంత ప్రమాదకరం. వేగంగా వెళ్లడం వలన వాహనం నియంత్రణ (కంట్రోల్) తప్పే ప్రమాదం ఉంది. ఓవర్ టేకింగ్ చేసేటప్పుడు ఎదురుగా ఉన్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనా వేయడం కష్టం. లో-బీమ్ లైట్లనే వాడండి. పొగమంచులో హై-బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్ఛిన్నమై, ఎదురుగా చూడటం మరింత కష్టమవుతుంది. కాబట్టి, తప్పనిసరిగా లో-బీమ్ హెడ్‌లైట్లను మాత్రమే వాడండి. ఫాగ్ లైట్లు ఉన్న యెడల, వాటిని కూడా ఉపయోగించాలి. ఇది మీ వాహనం ఎంత దూరంలో ఉందో ఇతరులకు స్పష్టంగా తెలుపుతుంది. సురక్షిత దూరాన్ని పాటించండి. ముందు ఉన్న వాహనానికి, మీ వాహనానికి మధ్య తగినంత సురక్షిత దూరాన్ని ఉంచండి. దీనివలన ముందు వాహనం సడన్ బ్రేక్ వేసినా, అంచనా తప్పినా దాన్ని ఢీకొట్టకుండా నివారించవచ్చు. నిర్దేశించిన లేన్లలోనే నడపండి. ఇష్టం వచ్చినట్లు లేన్ క్రమశిక్షణ లేకుండా నడపడం వలన ముందున్న వాహనాలను గుర్తించడం కష్టమవుతుంది. నిర్దేశించబడిన లేన్లలో మాత్రమే వాహనాన్ని నడపండి. కిటికీ అద్దాలను కొద్దిగా దించండి. వాహనాన్ని నడిపేటప్పుడు కిటికీ అద్దాలను కొద్దిగా దించడం వలన (పాక్షికంగా తెరవడం), పొగమంచు ఒకేదగ్గర కేంద్రీకృతం కాకుండా విచ్ఛిన్నమవుతుంది. దాని వలన డ్రైవర్ దృష్టి మెరుగు పడుతుంది. ఎక్కువ పొగమంచు ఉంటే వాహనం ఆపండి. కొన్నిసార్లు పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ముందు ఉన్న వాహనాలు, రోడ్డు సరిగ్గా కనిపించకపోతే, గమ్యస్థానానికి వెళ్లాలనే తొందరలో తప్పులు చేయకుండా, సురక్షిత ప్రదేశంలో కాసేపు వాహనాన్ని ఆపివేసి, మళ్లీ ప్రయాణం కొనసాగించండి. అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి. పొగమంచు అద్దాలను కవర్ చేయడం వలన డ్రైవర్ దృష్టి తగ్గుతుంది. మీ వాహనం యొక్క ముందు, వెనుక కిటికీ అద్దాలను శుభ్రంగా ఉంచుకోండి. అవసరాన్ని బట్టి వైపర్లను, డీఫ్రాస్టర్లను వాడుతూ అద్దాలను స్పష్టంగా ఉండేలా చూసుకోండి. బ్రేకులను నెమ్మదిగా, జాగ్రత్తగా అప్లై చేయండి. సడన్ బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉంది. నిర్దిష్టమైన వేగంతో వాహనాలను నడపడం ద్వారా స్కిడ్ కాకుండా నివారించవచ్చు. తెలంగాణ పోలీసు శాఖ చేసిన ఈ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పక పాటించి, తమ ప్రయాణాన్ని సురక్షితంగా, విజయవంతంగా ముగించాలని విజ్ఞప్తి చేస్తోంది.

# బీసీల గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్



హైదరాబాద్ (జనంసాక్షి) : కామారెడ్డి బీసీ డిక్లరేషన్ విడుదల చేసి ఎన్నికల్లో గెలిచి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని మరిచిపోయి బీసీల గొంతు కోసిందని తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీ శంకర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తానని ఇప్పటిదాకా కాంగ్రెస్ చెప్పింది బూటకమని బీసీ సమాజమంతా ఆలోచనలో మునిగిపోయారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 46 ను వెనక్కు తీసుకోవాలని నిరసన తెలియజేస్తూ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం నల్లగొండ జిల్లా చౌటుప్పల్ లో బీసీ కార్యాలయంలో జీవో 46 ప్రతులను జూలూరు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు కోట్లకు పైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చి పాత పద్ధతిలోనే రిజర్వేషన్లను ఇవ్వటం బీసీలను మల్ల ఒక్కసారి ఘోరంగా మోసగించినట్లేనని తెలిపారు. వచ్చే మార్చిలోగా పంచాయతీ ఎన్నికలు జరగకపోతే మూడు వేల కోట్ల రూపాయలు కేంద్రం నుంచి రావని ఎన్నికలు జరపడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. 3000 కోట్ల కోసం 2 కోట్లకు పైబడి ఉన్న బీసీల ఆకాంక్షలను పక్కన పడేయటం దారుణమైన అన్యాయమని ధ్వజమెత్తారు. ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా 42% రిజర్వేషన్ల అమలు కోసం జీవో 9 ని విడుదల చేసి తిరిగి ఆ ప్రభుత్వమే ఆ జీవోను పక్కనపడేసి తిరిగి జీవో 46 ను విడుదల చేయటం బీసీల ఆశలను వమ్ము చేయటం అని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ బిక్షగా ఇచ్చే సర్పంచ్ సీట్లను బీసీ సమాజం ఒప్పుకోదన్నారు. బీసీలకు తమకు న్యాయబద్ధంగా రావాల్సిన హక్కులను బీసీలు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. బీసీలు ఇక మోసపోవడానికి సిద్ధంగా లేరన్న విషయాన్ని పాలకులు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. రెండు కోట్ల మంది బీసీలను మోసగించిన ఈ దగా కోరు తనంపై సామాజిక బాధ్యతగా కవులు రచయితలు కళాకారులు తమ కళాలను గలాలను వినిపించాలని జూలూరు కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సామాజిక బాధ్యతగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలన్నారు.

# జీపీవోలు ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలి

- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి
- జీపీవోల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ' ఏర్పాటు




హైదరాబాద్ (జనంసాక్షి) : గ్రామ పాలన అధికారులు ప్రజా ప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి సూచించారు. గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తేనే క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వం భావిస్తుందన్నారు. గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ (జీపీవోఓఏటీజీ) ఆవిర్భావ సభలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ వి. లచ్చిరెడ్డి అన్నారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లచ్చిరెడ్డి మాట్లాడుతూ జీపీవోల సమస్యలను పరిష్కరించే బాధ్యత గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తీసుకుంటుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న పరిస్థితి నుంచి ప్రభుత్వ సహకారంతో రెవెన్యూ వ్యవస్థను గ్రామగ్రామాన పునర్నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు మేలు జరగాలంటే సంఘం నాయకుడి పాత్ర అత్యంత కీలకం అన్నారు. నాయకులకు పోరాట పటిమ ఉండాలన్నారు. గతంలో రెవెన్యూ వ్యవస్థ చెల్లాచెదురవ్వడాని అనేక కారణాలు ఉండవచ్చు, కానీ ఇకముందు రెవెన్యూ వ్యవస్థను కాపాడుకునేందుకు మనందరం సంఘటితం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యం అవుతుందన్నారు. మనందరం ఏకమై మన సమస్యలు పరిష్కరించుకుంటూనే ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలకు మంచి సేవ చేస్తారని నేను భావిస్తున్నానని, కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు పదోన్నతులు వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాడు రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వ్యక్తులే నేడు మళ్ళీ మన మధ్య తిరుగుతున్నారన్నారు. పదోన్నతుల విషయంలో కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జీపీవో లు ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దని సూచించారు. దేశ భవిష్యత్తుకు యువత ఎంత కీలకమో, రెవెన్యూ వ్యవస్థకు జీపీవోలు అంతే కీలకమన్నారు. పోరాడి సాధించుకున్న ఉద్యోగంను ఒక యజ్ఞంగా భావించి ప్రజలకు నాణ్యమైన సేవలను సత్వరం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీఓఏటీజీ సలహాదారులు, ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ కో-చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, పాక రమేష్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి వి.బిక్షం, టీజీఆర్ఎస్ఏ రాష్ట్రం కోశాధికారి మల్లేష్ సమక్షంలో లచ్చిరెడ్డి జీపీఓఏటీజీ రాష్ట్ర కమిటీ ని ప్రకటించారు.

# డిజిటల్ అరెస్ట్ వలలో ప్రస్తుత సమాజం

- తస్మాత్ జాగ్రత్త అంటున్న సైబరాబాద్ పోలీసులు



శేరిలింగంపల్లి, నవంబర్ 21 (జనంసాక్షి) : ఈమధ్య శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సైబర్ నేరగాళ్లు పెట్టేయిపోతున్నారు. దొడ్డిదారిలో వివిధ వ్యక్తుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి ఫోన్ కాల్ ద్వారా లేని కేసులను అంటగడుతూ డిజిటల్ అరెస్టు పేరుతో భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా లక్షలు, కోట్ల రూపాయలను కొల్లగొడుతున్నారు. డిజిటల్ టెక్నాలజీ అభివృద్ధి చెందిన తర్వాత ప్రపంచం మన చేతిలోకి మారిపోయిన ఆనందం ఎక్కువ రోజులు కాకుండానే తప్పుడు మార్గాన్ని ఎంచుకుంటున్న కొంతమంది నేరస్తులు మన జీవితాలను డిజిటల్ అరెస్టు పేరుతో బుగ్గి చేస్తుండడం ఒకింత బయోపాతాన్ని సృష్టిస్తుందనలో ఎలాంటి సందేహం లేదు. సాంకేతిక పరిజ్ఞానంతో రోబోటిక్ వ్యవస్థను అభివృద్ధి చేసుకొని అత్యాధునిక విజ్ఞానంతో ఎంత శరవేగంగా దూసుకుపోతుందో అంతే స్థాయిలో మానవాళి మునుపెన్నడూ చూడని కొత్త సవాళ్లను చూస్తోంది.


ఆన్‌లైన్ బెట్టింగ్, డీప్‌ఫేక్ వీడియోలు, రొమాన్స్ స్కామ్‌లు, పిల్లలపై పెను ప్రభావం చూపిస్తూ నేర సంస్కృతి వైపు పయనించేలా చేస్తుండడం తీవ్ర ఆందోళనలను కలిగించే అంశం. గేమ్‌లు, వీడియోలు ఇలా ఇవన్నీ కుటుంబాలపై ప్రభావం చూపుతున్నాయి. మరీ ముఖ్యంగా యువత, చిన్నారులను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం పుణ్యమా అని కొత్త పుంతలు తొక్కుతున్న నేర వ్యవస్థ ప్రస్తుతం కనిపించని నేరగాళ్లు ఇప్పుడు స్క్రీన్‌ల వెనుక నుంచే మన జీవితాల్లోకి చొరబడి మోసాలు, నయవంచన, అలజడి సృష్టిస్తున్నారనేది కాదనలేని నిజం. ఇప్పటికే విద్యార్థులు, అమాయక ప్రజలు ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల లక్షలాది రూపాయలను కోల్పోయి చాలామంది అప్పుల్లోకి కూరుకుపోతున్నారు.మొబైల్ ఫోన్ల వాడకాన్ని వ్యసనంగా మార్చుకొని రాత్రిళ్లు ఫోన్లకు అతుక్కుపోయి నిద్రను కోల్పోవడం, తద్వారా ఆరోగ్యం దెబ్బతినడం, కంటిచూపు, చదువులో ఏకాగ్రత లోపించడం పని లో ఉత్పాదకత తగ్గడం నేటి రోజుల్లో సర్వసాధారణంగా మారడం భయాన్ని రేకెత్తిస్తుందని సీనియర్ సిటిజన్స్ చెబుతున్నారు. ఆన్లైన్ బెట్టింగులు, డిజిటల్ అరెస్టుల ద్వారా ఎంతోమంది ప్రతినిత్యం నష్టపోతుండగా మరోవైపు డీప్‌ఫేక్ వీడియోలు మనుషుల వ్యక్తిగత గౌరవాన్ని, జీవించే హక్కును ధ్వంసంచేసే స్థాయికి చేరుకోవడం సమాజపరంగా తీవ్ర కలకలాన్ని సృష్టిస్తోంది. ఒక ఫోటో, లేదా ఒక వీడియో ఉపయోగించి నకిలీ వీడియోలు తయారు చేసి బ్లాక్‌మెయిల్ చేసే ఘటనలు రోజూ అంతకంతకు పెరుగుతున్నాయని, ఇది ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని మహిళా వర్గాలు సతమొత్తుకుంటున్నారు. ముఖ్యంగా మహిళలు, యువత ఈ సమస్యతో తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, ఇది భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలని ప్రభావితం చేసే స్థాయికి సైబర్ నేర వ్యవస్థ చేరుకుందని పలువురు వాపోతున్నారు.

**ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవాలి సైబరాబాద్ పోలీసులు**

ప్రస్తుతం కొన్ని వేల జీవితాలతో చెలగాటమాడుతున్న సైబర్ నేర ప్రపంచాన్ని సునిశితంగా గమనిస్తూ డిజిటల్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహనను, సామాజిక స్పృహను పెంచుకోవాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ పోలీస్ అధికారులు సూచిస్తున్నారు. యువతలో కనిపిస్తున్న కొత్త ఆన్‌లైన్ వ్యసనాలు వారి ఆరోగ్యాన్ని, భవిష్యత్తుకూ ప్రశ్నార్థకం చేస్తున్నాయని, సోషల్ మీడియాలో స్టంట్లు, రీల్స్ కోసం రిస్క్ తీసుకోవడం వారి ప్రాణాలకే ముప్పు తెస్తోందని వారు తెలిపారు. డెలివరీ సర్వీసెస్ సేవలను వాడి అక్రమ వస్తువులు పంపించే నేరాలు ఇటీవల భారీగా వెలుగు చూస్తున్నాయని, ఇంటివద్దకే వచ్చే ప్యాకేజీలను నేరగాళ్లు కొత్త మార్గంగా ఉపయోగిస్తున్నారన్న కటిక చేదు నిజాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులు చెబుతున్నారు. సెక్స్టార్షన్ కేసులు వేగంగా పెరుగుతున్నాయని, ఫోటోలు తీసి బెదిరించడం వల్ల చాలామంది భయంతో బయటకు చెప్పుకోలేక తీవ్ర ఒత్తిడికి గురవుతుండడం మానసిక రుగ్మతలకు దారి తీసే అవకాశం ఉందని ఎన్నో నివేదికల ద్వారా ఇది నిరూపణ జరిగిందని పోలీసు అధికారులు వెల్లడిస్తురు. పెట్టుబడి మోసాలు, నకిలీ లింకులు, నమ్మదగినట్లుగా కనిపించే గ్రూపులు ఇవన్నీ ఆర్థికంగా, మానసికంగా ప్రజలను అంతిమ దశలో కొంగ తీస్తూ ఆత్మహత్యలకు ప్రేరేపిస్తున్నాయని పోలీసులు వివరిస్తున్నారు. అలాగే లోన్ యాప్‌లు, మైక్రో ఫైనాన్స్ జోలికి వెళ్లకపోవడం ఉత్తమమని, యువత అత్యవసర అవసరాల పేరుతో తీసుకున్న మొత్తాలకు వడ్డీ మీద వడ్డీ, చక్రవడ్డీ వేసి యువత నడ్డి విరుస్తున్నారని, ఇది ధన మాఫియాను తలపిస్తుందని పోలీసులు అన్నారు. తల్లిదండ్రులు, పిల్లల మొబైల్ వినియోగాన్ని పర్యవేక్షిస్తూ ఖచ్చితమైన సమయ, పరిమితులు విధించాలని, తెలియని వ్యక్తులతో సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచిస్తున్నారు. ఫోటోలు, వీడియోలు పబ్లిక్ ప్లాట్‌ఫారాలలో ఉంచకుండా జాగ్రత్తపడాలని, ఉద్యోగ ప్రయత్నాలు, పెట్టుబడులు ధృవీకరించిన వనరుల ద్వారా మాత్రమే చేయాల్సిందిగా కోరుతున్నారు. తెలిసిన వారు ఆన్లైన్ లో డబ్బులు అడిగినప్పుడు డబ్బులు పంపించే ముందు వారితో స్పష్టంగా మాట్లాడి అంతా సరిగ్గా ఉందని ధ్రువి ధ్రువీకరించుకున్న తర్వాత మాత్రమే డబ్బులను పంపాలని అధికారులు కోరుతున్నారు.

# అటు పులి.. ఇటూ చిరుత పులి!

- జిల్లాలో 20 నుంచి 25 వరకు చిరుతలు?
- పశువులపై దాడి చేస్తూ పలువురి కంట పడుతున్న చిరుతలు





ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి): ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా అడవుల్లో అటూ పులి ఇటూ చిరుత పులులు వరుసగా కనిపిస్తూ పోతున్నాయి. పులులు ఒకటి రెండూ ఉంటే చిరుతలు మాత్రం పెద్ద సంఖ్యలో ఉండడం గమనార్హం. వాటితో పాటు ఇతర వన్యప్రాణుల తాకిడి కూడ పెరుగుతూ వస్తుంది. పులి, చిరుత పులుల కదలికలను గుర్తించేందుకు జిల్లా అటవీ శాఖ అధికారులు అడవుల్లో విధుల్లో నిమగ్నం అవుతున్నారు. జిల్లాలో శీతాకాలం నేపథ్యంలో అడవుల్లో ప్రస్తుతం చిరుత పులులు సంచరిస్తున్నాయి. అడవుల్లో అటవీ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పుటేజీలకు వాటి ఫోటోలు చిక్కుతున్నాయి. గతంలో ఎప్పుడో ఒకసారి కనిపించే ఈ చిరుతలు ఇప్పుడు తరచూ కనిపిస్తుండడం విశేషం. జిల్లాలో అడవికి సమీపంలో ఉన్న గ్రామ శివారు ప్రాంతాల్లో పలువురి కంట పడుతున్నాయి. దీంతో శివారు ప్రాంతాల్లో నివసించే ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. ఈచిరుతలు పశువులపై దాడి చేస్తూ కొద్ది రోజులు అదే ప్రాంతంలో సంచరిస్తూ ఆ కళేబరాలను తిన్న తరువాత తిరిగి వేరే ప్రాంతానికి వెళ్లి పోతున్నాయి. ముఖ్యంగా ఈ చిరుతలు జిల్లాలో బోథ్, తలమడుగు, తాంసి, భీంపూర్, గాధిగూడ, బేల, ఇచ్చోడ, నేరడిగొండ, మండలాల శివారు అడవుల్లో ఎక్కువగా సంచరిస్తున్నాయి. వ్యవసాయ చేలలో కొంత మంది రైతులకు వాటి పాద ముద్రలు కనిపిస్తుండటంతో తొ పొలం పనులకు వెళ్లేందుకు రైతులు భయపడి పోతున్నారు. సహజంగా ప్రతీ సంవత్సరం శీతాకాలంలో జిల్లాలో అడవులు పచ్చదనంతో నిండిపోయి ఉండడం వల్ల పక్కనే ఉన్న మహారాష్ట్ర లోని యావత్మాల్ జిల్లా తిప్పేశ్వర్ పులుల సంరక్షణ కేంద్రం నుంచి జిల్లాకు పులులు, చిరుతలు మన జిల్లా సరిహద్దున ఉన్న పెన్ గంగ నదిని దాటి జిల్లా అడవుల్లో సంచరిస్తూ పోతుంటాయి. కానీ ఈ సంవత్సరం చిరుతల సంఖ్య క్రమంగా పెరిగి పోతూ వస్తుంది. జిల్లాలో ప్రస్తుతం 25వరకు చిరుతలు సంచరిస్తూన్నట్లు సమాచారం. పులులు మాత్రం బోథ్, తలమడుగు బేల, గొల్ల ఘడ్ తాంసి, భీంపూర్, గాది గూడ వంటి అటవీ ప్రాంతాల్లో అప్పుడప్పుడు సంచరిస్తూ వెళ్తున్నాయి. వీటితో పాటు జిల్లాలో వన్య ప్రాణుల సంఖ్య కూడా పెరిగినట్లు అటవీ శాఖ అధికారులు చెప్తున్నారు.

**తోడును వెతుక్కోవడం కోసం వస్తుంటాయి : గులాబ్ సింగ్, ఎఫ్ఆర్ఓ, ఆదిలాబాద్**



సాధారణంగా పులులు, చిరుత పులులు ప్రతీ సంవత్సరం శీతాకాలంలో తమ తోడును వెతుక్కుంటూ మన జిల్లా వైపు వస్తుంటాయి. నవంబర్ మాసం నుంచి డిసెంబర్, జనవరి మాసం వరకు కొన్ని కీలో మీటర్ల మేర అడవుల్లో కాలి నడకన సుదీర్ఘంగా సంచరిస్తుంటాయి. ఇలా పులులు, చిరుతలు అక్కడక్కడ అడవుల్లో కనిపిస్తుంటాయి.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370